ಸುಜ್ಞಾನ ಚಂದ್ರಿಕೆ

೨೯೭ ಪುಟ

೩೯೮೦

ఈగ్రంథమందువచ్చు కీర్తనలు, తత్వములు వివరముగ తెలియుటకొరకు విషయసూచిక.

—* ప్రథమభాగము *—

విషయసూచిక	పుటసంఖ్య
ముఖ్యమైనకొనువంటివి	౧
౧ మనవిమనవిని నాయక	౪
౨ యక్షరామదాసునిబోధ	౫
౩ వినుడిమానవులార	
౪ వచనము	౬
౫ వినుడినుడిసద్భక్త	౭
౬ భక్తుడనురక్షించు	౮
౭ రిపుక జాప్రభుక	౯
౮ రామకరుణజూడవే	౧౦
౯ వీరరాఘవస్వామి	౧౧
౧౦ నారాయణమంత్రము	౧౧
౧౧ సీతాపతిరాఘవ	౧౨
౧౨ విన్నపమాలించుమా	౧౩
౧౩ అబ్బబ్బా సేతావ	౧౩
౧౪ కాపాడుమనివేడెద	౧౪
౧౫ కొమరగిరినివాస	౧౪
౧౬ శ్రీరామనామమందోరి	౧౫
౧౭ వేగ । రాదేవిరాఘవా	౧౬
౧౮ యేమేయామాయా	౧౬
౧౯ రక్షజగత్ప్రపంచ	౧౭
౨౦ శ్రీనాథరామారాధా	౧౮
౨౧ చెప్పుటకేతరముగాదు	౧౯
౨౨ శ్రీరామునిదాసమాతో	౧౯
౨౩ కవిపాదద్వయరాముడు	౨౦
౨౪ ధరవెలసిన సలారా	౨౧
౨౫ సంసారమనుసాగరమీదుంగుమ	౨౨
౨౬ బాలగోపాలాసేరార	౨౨

విషయసూచిక	పుటసంఖ్య.
౨౭ రొన్నిమాయలుసేసినాడన్నా	౨౩
౨౮ ఉల్లిమగ్గశివజుంపగొల్లభామా	౨౪
౨౯ శ్రీపురసుందరిబాలత్రిపుర	౨౫
౩౦ శ్రీకరముగనభ్యక్త జనప్రియ	౨౬
౩౧ మనసమనసరామచంద్రు ...	౨౭
౩౨ ఓయమ్మలారా కేలండి	౨౮
౩౩ వెంకటేశ్వరవేదవేదాంత	౨౮
౩౪ ఈశ్వరాజగదీశ్వరపరమేశ్వర	౨౯
౩౫ రంగనాయకసమయమునదా	౨౯
౩౬ జయజయమంగళం నిత్యశుభ మంగళం ...	౩౦
౩౭ మంగళంజయమంగళం । ..	౩౧
౩౮ శ్రీమహారాజనరేంద్రపుర ...	౩౧
—* ద్వితీయభాగము *—	
౩౯ యొంటిమర్మమైయున్నది ...	౩౮
౪౦ రామారామరామ రామా	౩౮
౪౧ దేవానన్నుబ్రోవవేమిరా	౩౯
౪౨ యొక్కడికిపోయిలేదినగాని	౪౦
౪౩ నారాయణనారాయణ	౪౧
౪౪ యెంతవేడినానింతపర్తుళు	౪౨
౪౫ ఎంతసేపులనున్నావు । ఎంతే	౪౧
౪౬ పరిగదన దన । దశముఖ	౪౨
౪౭ ఇందురారగోవిందనా	౪౩
౪౮ రామ । హరిరామశ్రీతా	౪౩
౪౯ పాలించరా భక్తపాల	౪౪
౫౦ రారారామచంద్రమమ్మున	౪౪
౫౧ పరమపురుషవేగరా	౪౫

	విషయసూచిక	పుటసంఖ్య
౫౨	హరినారాయణ నారా	౪౬
౫౩	యిందు రావయ్యా శ్రీలక్ష్మీ	౪౬
౫౪	దేవుడా బ్రహ్మదేవుడా	౪౮
౫౫	యెందుబోయెదవిందు రావయ్య	౪౮
౫౬	గరుడగామన పరంధామ	౫౦
౫౭	దేవదేవరా వేదవ్యప్రభా	౫౦
౫౮	సమయము రా రాఘవేంద్రా	౫౧
౫౯	దశరథ రాఘవ పశుపతి	౫౧
౬౦	వంత మేలర శ్రీకాంతా	౫౨
౬౧	నారాయణనీనామము నిరత	౫౩
౬౨	కోరితిరమ్మి శ్రీరామ	౫౩
౬౩	ఆనందముగా వినరయ్యా	౫౪
౬౪	చక్కని వాడవయ్యా। శ్రీరా	౫౪
౬౫	వాదాశ్రీ రామా నాపైదయలే	౫౫
౬౬	రామా నన్ను బ్రోవరా	౫౫
౬౭	రామచంద్ర దేవ	౫౬
౬౮	ధరణిలో నరజన్మమెత్తినం	౫౬
౬౯	హరణియ్యరేయన్నలార	౫౭
	—* తృతీయభాగము *—	
౭౦	స్థిరముగాదు యీ మానవజన్మ	౫౭
౭౧	ఈనరజన్మంబెత్తినందుకు	౫౭
౭౨	యెందూ లేనందేహము	౫౯
౭౩	తెలిసితే పరిపూర్ణభావము	౫౯
౭౪	కనుగొంటి రూ	౬౦
౭౫	కాంతిశి ముగానిది	౬౦
౭౬	గనుగోనీ ము । ప్రియులార	౬౧
౭౭	హరిహరీ రిహారియను మా	౬౨
౭౮	రామరఘులసోమ నామొర	౬౨
౭౯	వ్యవసాయము జేసెవారము	౬౩
౮౦	జీవమా మేలుకొనవే	౬౩
౮౧	అనుమానమెందు కేమనన	౬౪
౮౨	చూడచక్కని చిన్నది	౬౫
౮౩	ఆహాహా యీ వనితనడత	౬౫
౮౪	మానుమర్త్యము దెలుసుకొం	౬౬
౮౫	వనితరో యిటువంటిగురు	౬౬
౮౬	వినరమూఢ । వేదాంతవేద్యా	౬౭
౮౭	రామనామయంత్రం । ఖ్యాది	౬౭
౮౮	నీవెరుగవటరా। బ్రహ్మ	౬౮
౯౮	దీనిభావము దెలియవలెనన్న	౬౯
౯౦	మాయతమపున నమ్మనేల	౭౦
౯౧	మాయాపురంబానయున్నది	౭౧
౯౨	దీనిభావము దెలియరా	౭౨
౯౩	యెందుకీ ఇహపాందు	౭౨
౯౪	చెదరిపోకనిలుము। మనస	౭౩
౯౫	ఓంఓంఓంఓంఓంయను	౭౩
౯౬	సోహంసోహంసోహం	౭౪
౯౭	నారాయణ నారాయణ	౭౪
౯౮	నమశ్శివాయయనుచు	౭౫
౯౯	దీనిభావము దెలియవలెనయ్యా	౭౬
౧౦౦	ఆనందమానందము	౭౬
౧౦౧	మున్ని శాస్త్రములైతెనము	౭౭
౧౦౨	దీనిభావము దెలిసురా	౭౭
౧౦౩	యీ ఘూరికి దారిదేగా	౭౮
౧౦౪	యిలను భక్తుల సేవ జేసితె	౭౯
౧౦౫	కురుకుపరుటకు సాధ్యమా	౭౯
౧౦౬	హరిహరీ యీ ధరను గుణవతి	౮౦
౧౦౭	రామనామము శ్రీరత్నములు	౮౧
౧౦౮	దీనరేమం టేభయము	౮౧
౧౦౯	ఆత్మరామాయణము	౮౨
౧౧౦	శ్రీఆంజనేయదండకము	౮౭
౧౧౧	కోహో పరమాత్మ	౯౦
౧౧౨	పాగలిదుగ మంగళహారతిదు	౯౧
౧౧౩	గద్య	౯౧

శ్రీసద్గురుచరణారవిందాభ్యాన్నమః.

గురువర్యులు
మంగిన వెంకటాచార్యులు.

శిష్యవర్యుడు
యడ్ల రామదాసు.

గీ॥ చతుర్వేదములపలశ్రుతి । మతినినుతియించి । హితవుమీరగమో
తుసతినిగూడి శ్రమలుసలుపువాడు । అతనెపో అవనిందు । ధరనుయడ్ల
రామదాసపేవ.॥

గురుశిష్యుల సంవాదము॥ ముఖ్యమైనటువంటి । మూలమేదో
తెలిసి । మోక్షముసగుమి । వేంకటార్యా । చక్కగా గురుసేవ సలు
పుచుండుమునీకు । సంప్రాప్తమవు రామదాస॥ ౧॥ గురుసేవచే గ
లుగు పరసుఖంబైనట్టి । ఫలముయేమిటి వేంకటార్యా । గురుకృపనుఅ
జ్ఞాన । తిమిరముబిదొలగును । స్థిరతరంబుగ రామదాస॥ ౨॥ అజ్ఞానము

ంచి నేనటుపైని యేమగుదు । కిటుకు దెల్పుము వేంకటార్యా । ప్రజ్ఞానమే
బ్రహ్మమనుచు వేదశ్రుతులు । బలుకుచుండెను రామదాస॥ ౩॥ మోక్షంబు
నొందుటకు । దీక్ష యెటువలెనో కటాక్షించుమా వేంకటార్యా । సాక్షి
గా తత్వమసి । సాధించమని సామవేదమిట్లనె రామదాస॥ ౪॥ పాపపుణ్య
ములు నెడబాసి తేయటుపైని । ఫలితమేమిటి వేంకటార్యా । తప్పకానయ
మాత్మ । బ్రహ్మాస్మియనుచు మ్రోగు । నథర్వణశ్రుతి రామదాస॥ ౫॥ దే
హాగేహములపై । మోహముడిగిన వెనుక । సోహమెద్దియు వేంకటార్యా ।
అహం బ్రహ్మాస్మియనుచును । యజుర్వేదంబు దనరుచున్నది రామదాస॥
౬॥ ఇలనుయీనాల్గుధర్మములు దెలసిన । గల్గుఫలమేమిటి వేంకటార్యా
మూలమూలేనిగుర్తెరిగె శరీరంబు । యేమిలేదూ రామదాస॥ ౭॥ అచల
పరిపూర్ణబ్రహ్మమునొందుటకు । క్రమము విశదపర్చుము వేంకటార్యా ।
పంచదశాక్షరిని పరికించు । ద్వాదశాక్షరభావమది రామదాస । ౮॥ అవని
మంతిన వేంకటాచార్యవర్య । జగమంతనీవే వేంకటార్యా । భావనము నీవి
ట్లుసేవించు । నీవునేనొకటియాగద రామదాస॥ ౯॥ యొడ్లవంశమునం
దునుద్భవించిన । నందుకేవుడుమిముగలతునాచార్య । జడివాకుము నేటి
కిది । కడజన్మమనిమనసు । దృఢముజేయుము రామదాస॥

వ॥ ఇవ్విధంబున సద్గురుకటాక్షంబుచే సాంఖ్యతారకా మనస్క
రాజయోగాది భావంబులయందున్ను, పంచముద్రలున్ను, ఏకాక్షరి,
ద్వితియక్షరి, చతురక్షరి, పంచాక్షరి, షడక్షరి, అష్టాక్షరి, ద్వా
దశాక్షరి, పంచదశాక్షరి, షోడశాక్షరి, మొదలు గాగల మంత్రం
బులున్ను, ఏతద్మంత్రంబులయొక్క ప్రభావంబులున్ను, గురుప్రభా
వముచే గ్రహించి కించిదరుకగలిగి అమందానంద కందళిత హృద
యారవిందుండనై ఏతద్గ్రంథంబు భజనపూర్వకంబుగా రచియించినా
డను అదెట్లనిన:—

శ్రీగురు పరబ్రహ్మణేనమోనమః

ఓంసద్గురుశ్రీ రామచంద్ర పరబ్రహ్మణేనమోనమః

సాంఖ్యతారకామనస్క రాజయోగంబనెడు సుజ్ఞానచంద్రిక.

ప్రథమ భాగము.

గీ॥ శ్రీగురుండగు శ్రీరామచంద్రపతిని। జయగురుండనుచు। నేవేళ ప్రముక్తిమతిని। మాగురుండిచ్చు। మద్వైతబోధకృతిని బాగుప్రచురింప జేతుపరమాత్మజతని॥

గీ॥ వందనమునీకువరగురా। చార్యమూర్తి। వందనమునీకుఅక్షరాకా రసూత్రి। వందనముసాంఖ్యతారక మనస్కక్షేత్రి। వందనమునీకు శ్రీస దానందమూర్తి॥

కం॥ శ్రీమంతునిగుణరహితుని। యామంతిన వేంకటార్యసద్గురువులనే। నామనమునందుగొలిచెద। కామితమోక్షార్థ పదవిగలుగుటకొరకై॥

కం॥ ధరలోపలవివరింపగ। గురుదేవపరమాత్ముడనుచుకోవిదులనగన్। వరవేంకటరత్నార్యుని। పగతత్వముకొరకు। శరణుశరణనివలతున్॥

క॥ ఆచార్యులకృపజూచియు। నీచపుగుణములనుద్రుంచి నేర్పరిదల్పెన్। వాసిగయీక్షితిలోపల। భాసురముగయడ్లరామ। దాసునిప్రోచెన్॥

గజాననప్రార్థన.

నాదియగునట్టి। విఘ్నపతిని। చోద్యమలరగ హృదయ। క
వేద్యునచ్చటపూజింతువిమలమతిని। రాజ్యమునరాజ
యోగ। రాజ్యంబునందు॥

—*నాదనామక్రియ- అటతాళము*—

౧॥ మనవిమనవివినాయక। నామనవి చేకొనువాయగ। ఘనముగా నను బోధించుటకు। ఘనఘనుడవీవువినాయక॥మన॥ సరవితో నాధారచక్రము । నందునాదిగణాధిప । కరుణతో నీదరికి జేర్చి । వరములొసగు వినాయక॥మన॥ ప్రాకటంబుగ లోకములకీ । వాదిమూర్తి వినాయక । శోకతోడుత నాదుకోర్కెలు దీర్చవే శుభదాయక॥మన॥ అఖిలవిద్యలగురువని నునే । నాశ్రయించితివాయక । సుఖముగా నాజిహ్వ పీఠంబునవశించు వినాయక॥మన॥ కన్నతండ్రీనిన్ను మదిలోసన్నుతింతు వినాయక । విన్నపంబాలించ యికనీకన్న యెవ్వరులేరుగ॥మన॥ మోదమలరగమూషకము పై నాదుకొన్న వినాయక । నీదుపాదములాశ్రితుండను । బోధజేయు గణాధిప॥మన॥ వాసిగా శ్రీయడ్లరామాదాసపోష వినాయక । దోసిలొగ్గితికావ్యసఫలము । జేసుటకును వినాయక॥మనవి॥

సరస్వతీ ప్రార్థన.

కం॥ మ్రొక్కెదపద్మజురాణికి । మ్రొక్కెదవాగీశ్వరికిని । ముదముదలర్పన్ । మ్రొక్కెదమక్కువతోడుత । గ్రక్కునమత్కావ్యసిద్ధి గలుగుటకొరకై॥

—సావేరిరాగము- ఆదితాళం—

౨॥ యడ్లరామదాసునిబ్రోవుము । యతివేగబ్రహ్మరాణీ । వాణీపల్లవపాణీపద్మజురాణీ । కవులకుప్రాణీ ఓకీర్వాణీ । యనిమేవేళను దలచెద॥యడ్ల॥ అనుదినమున నీమృదుపదయుగళము । పెనగుచుమరువక మనమునదలచెద॥యడ్ల॥ యిందువదన గోవిందునికోడల పొందుగనాతలవాకిలి । యందింపొందగవేగవె చిందులుద్రొక్కుచు॥యడ్ల॥ అంచితముగ నీహస్తయుగంబున । మెంచివీణమీటించి పాడచనుదెంచి । సభికులను రంజిలజేయుచు॥యడ్ల॥ సంతతమున శ్రీమంతిన వేంకటసద్గురురాయునిచెంత జేరి। మేపంతమలర నినుప్రార్థన జేసెద॥యడ్లరామదాసుని॥

౩॥ ద్విపద॥ వినుడిమానవులార విశదంబుగాను । స్రష్టసంతతియిట్లు సృష్టిలోవెలసె । సృష్టిలోవివరింప । శ్రేష్ఠులెవరనిన । వినరయ్యాదెలిపెద వివరంబుగాను । పంచముడు శ్రేష్ఠుండు । పరికించిచూడ । వారలకధికులై యొప్పు రజకులను । అంతకంటెశూద్రులధికంబు వినుడి । వ

ర్ణించిచూడ గావైశ్యులధికంబు। వారలకునధికులై యొప్పుక్షత్రియులు। వా
రలకు శ్రేష్ఠులైదనరు నగ్రజులు। తార్కికులెక్కుడీ తరచిచూడంగ। శా
స్త్రపండితులు మహాశ్రేష్ఠులై జెల్లు। వారికంటె వేదవేద్యులేఘనత। వా
రలకు శ్రేష్ఠులై యొప్పు భాష్యకులు। వారికినధికులై యొప్పు బుధకవులు।
కవులకుశ్రేష్ఠులై దనరుకర్మఠులు। వారికంటె బ్రహ్మచర్యులే ఘనత।
వారికంటెను గృహస్థులధికమైయొప్పె। వారికినధికులు వానప్రస్థులును।
వారలకు సన్యాసులధికులైయుండె। వారలకునధికులై వర్ధకులుజెలగె।
వారికంటె బ్రహ్మవేత్తలేగొప్ప। అంతకుముముక్షులధికమైబరగె। వా
రికి సదానందయోగులధికంబు। వారలకు శ్రేష్ఠులై విశ్వజ్ఞులమర। వా
రలకుగొప్పలై యొప్పు మౌనులును। వారికన్నవధూతలై తె మరిమంచి।
అంతకంటెను పరమహంసలేమేలు। వీరలకుశ్రేష్ఠులైయొప్పు పతివ్రతలు।
తానుతాననిడి యాతత్వంబుమేలు। ఇట్టివారికినేను జోహారుజేసి। వ
సుధలోపలయడ్లవంశంబునందు। మహాలక్ష్మి గర్భవాసమునుద్భవించి।
గట్టిగాసద్గురు కటాక్షఫలితమున। రామదాసుడు దెల్పు రమ్యమగుకధ
లు. అక్షరాభ్యాసంబు శిక్షనేరెరుగ। యతిగణప్రాసలు మెచ్చటనైన।
తప్పులుండినమీరు వొప్పుగాదిద్ది। మతిమంతులైనన్ను మన్నించరయ్యా।
పదముగుప్తముసేయ తగనేరదనుచు। గేలిచేయుటమీరు మేలుగాదయ్యా।
చెప్పెడిపదములు చెవులారవినుడీ। ఒవరుగాసభ్యులకు వందనంబిదుగో॥

గీ॥ యివ్విధంబున భక్తుండ ఇంపుమీర। పాదపద్మములకునుమ్రొక్కి
పలుకుచుంటి। ఇందిరారమణ గోవింద। యిపుడునాదు కోర్కెలన్ని
యు। చేకూర్చికొదువదీర్చు॥

౮॥ వ॥ అని ఇట్లు ఇష్టదేవతా ప్రార్థనంబును। సుజనపుర
స్కారణంబును గావించి। కృతకృత్యుండనై। పరమభాగవతచరితము।
రచియింపంగోరి। వక్కాణించు సమయంబున। మహనీయగుణ గరి
ష్ఠులగు। మంతెనవెంకటాచార్య। సద్గురుమూర్తివారి సన్నిధిజేరి। ప్ర

దక్షిణశిరసాష్టాంగ । దండప్రణామంబు లాచరించి । సాంఖ్యతారక
మనస్కయోగంబులను । గురుకరిముఖంబున । నభ్యసించినవారలు ।
కైవల్యంబున బొందిరని । శాస్త్రంబులం వినంబడియె । నవియెటువలె
నభ్యసించవలెనో । నాకునుం దెల్పి నన్ను ధన్యుంజేయ వలయు నని । య
నేకవిధంబుల ప్రార్థించిన । నమ్మహాత్ములు పరమదయాళులై । తార
కమంత్ర ప్రభావంబుదెల్పి । రంతనేనానంద పరవశుండనై । భవత్పా
దారవింద మరందబిందు । పానానందమగ్నుండనై । సమర్పించుటకు నె
ద్దియుండోచక । ఆచార్యులం గాంచి తత్పదధ్యానంబు । జేయుట యెటు
లనిన॥

—*నాదనామక్రియరాగం- ఆదితాళం*—

౧॥ తోహర॥ వినుడివినుడి సద్భక్త వరులు । మద్గురునిమహిమవి
వరముగను । యీధరలో శ్రీహరిదాసుల కెల్లను । మధురంబైన క్రీసరి
తను॥విను॥ సేవకుడాయెటురిమ్మని సద్గురుపరుడు సదాశరిజెప్పెను ।
నిష్ఠిమగుపక హృదయమందు । స్మరియించుకొమని బోధించెను॥విను॥
ఇష్టముతో సద్గురురాయులు । అష్టాక్షరిచెవులో జెప్పెను । పట్టువిడచినా
కుచితులు నరహరి । గట్టుదెలియలేరనియెను॥విను॥ నిరతము క్రీసద్గురు
మృదుపదములు । విడువనిమహాత్ములనెల్లను । పరిపరివిధముల ప్రార్థన
జేసుట । గురువరులవు డెరిగించెను॥విను॥ చూపులోన లోచూపు జూడమ
ని । సూక్ష్మముగా దృఢపరచెను । పాపలనడుమను వ్యాపించినయా ।
రూపము తాజూపించెను॥విను॥ సాంఖ్యతారక మనస్కయోగ । సాధన
పూర్వకమెరిగించెను । పొంకమలర పరవంకజూపి । నాశంకదీర్చి రక్షిం
చెను॥విను॥ అండపిండ బ్రహ్మాండపురంబున । అక్షరరూపము జూపెను ।
కుండలాగ్రమున మంతిన వెంకట । గురువై తానటయించెను॥విను॥ శ్రీకరము
గ శ్రీకాకినాడపుర దాపుజేరినవాడను । ప్రాకటముగ యెడ్లరామదాసుత
లవాకిటక విప్రకటించెను॥ వినుడివినుడిసద్భక్తవరులు మద్గురునిమహిమ॥

గీ॥ వేయుమారులనిన్ను బాయకుండ । మదినిపఠనజేయుచుంటి భక్తి తోను । మాయనుఖండించి । మమ్మురక్షించుటే । న్యాయము యిదినీకు నీరజాక్ష॥

— ※మోహనరాగం- అటతాళము ※—

ప॥ భక్తుడనురక్షించుమంటిని । భారమునీదేసుమీ । నాభారమూ నీదేసుమీ । ముక్తిజేర్చేశక్తి నీదనిమ్రొక్కితిని శ్రీరామచంద్రా॥భక్తు॥ ౧॥ అందముగధరయందు సనకస । నందనాదిమునీంద్రులెల్లను । వందన ములిడబ్రోచితివా । గోవిందనాపై కరుణరాదా॥భక్తు॥ ౨॥ వాసిగాప్ర స్తోమునకు । నీదాసుడని బిరుదేయలేద । జేసినాదుష్కర్మములు నసి యింపజేయుము రామచంద్ర॥భక్తు॥ 3॥ వన్నెమీరుచునున్న తమపద । సన్నిధీమాకెన్నటొసగెదో । పన్నగాధిపశయననాపై । పంతమేలనుదం తివరద॥భక్తు॥ ౪॥ యన్నమూన్యదుపైన రూపము । కన్నులకు జూపించ వైతివి । వన్నెమీరగ ద్రుపదపుత్రికి । వలువలొసగినజలజనయన॥భక్తు॥ ౫॥ యెన్నివిధములుచేతనిను । బ్రతిమాలినా దయరాకయున్నది । మిన్న కుండుట మేరగాదా । పన్నగరక్షక నన్నుతాంగుమ॥భక్తు॥ ౬॥ అందమై నాకాకినాడ । మందిరములో వెలసినా । గోవిందనీ పాదారవిందము । లందజేసియు పొందుపరచవె॥భక్తు॥ ౭॥ వాసిగామంతిన వేంకట । దేశకు ని ఉపదేశబలిమిని । మోసపోకను నిన్నునేనాక । దీక్షచే సాధించెదను సుమి॥భక్తు॥ ౮॥ చదువుకోలేనందువలనపస్వరములు । నాజిహ్వనొచ్చు ను । పదములోభములనక యల్ల । రామదాసుని బ్రోవుమాధవ॥భక్తు॥

కం॥ అక్షయుడవనుచునినునే । నిశ్చయముగదలతుమోక్ష । మిచ్చుట కొఱకుక । పక్షాపక్షములేయక । యీక్షితిలోనన్నుబ్రోవు । యినకు లతిలకా॥

—* నాదనామక్రియరాగం- అటతాళము *—

ప॥ రక్షకాజగద్రక్షకా । కృపజూడుదయతో । రక్షకాజగద్రక్షకా॥ రక్షకానాయెడలయిటువలె । పక్షపాతముశాయదగున । పక్షివాహనలక్ష్మీనాయక । కక్షయేలను బిక్షకునిపై॥రక్ష॥ ౧॥ కోపమా నేముందుజేసినపాపమా । కోపమా నేముందుజేసినపాపమా । నాప్రాపు నీవని । తేపతేపకువేడినను । నీరూపమెప్పుడుజూపవైతివి॥రక్ష॥ ౨॥ పంతమానను బ్రోచుటకు బలవంతమా । పంతమానను బ్రోచుటకు బలవంతమా । యీదంతికోలనులో । చింతనొందుచునుండగావిని । అంతలోజను డెంచిబ్రోచిన॥రక్ష॥ ౩॥ అలనా । నాయెడనులేదాపాలనా । అలనా నాయెడనులేదాపాలనా । ప్రహ్లాదనారద । మునులబ్రోచినవాడవీవని। పలువరించితి । నలువతండ్రీ॥రక్ష॥ ౪॥ గంటినీ । నాదొరవునీవనుకొంటిని । గంటినీ నాదొరవునీవనుకొంటిని । యీమంటపై నీజంటగోర విభీషణుని । యొకబంటుజేసిన వార్తవింటి॥రక్ష॥ ౫॥ జూచితి । తమపాదములు స్తుతిజేసితి । జూచితి తమపాదములు। స్తుతిజేసితిని । యలకుచేలునకు । గాసిదీర్చియు సిరులొసంగిన । వాసుదేవుడవనుచు నమ్మితి॥రక్ష॥ ౬॥ శ్రీధరా। నాపైనిసత్కృపలేదురా। శ్రీధరానాపైనిసత్కృపలేదురా। యాపత్యోద్ధారక। పాదయుగళముమోపిరాతినికి నాతిజేసిన । ఖ్యాతివింటిని॥రక్ష॥ ౭॥ వాహనా। రక్షించుజగన్మోహనా। వాహనారక్షించుజగన్మోహనా । అహామందుడొప్పతి । బహువిధంబులవేడ వలువలు । దేహమంటగలుగజేసిన॥రక్ష॥ ౮॥ వాసిగా । మంతీనవేంకటదేశకా । వాసిగామంతీన వేంకట దేశకుడ । సత్కృపసునినుగని । దోసిలొగ్గిన యజ్ఞరామా । దాసునేలుము శేషశయన॥రక్షకా॥

గీ॥ స్వామిసీతాపతి శ్రీరామయనుచు । పరమభక్తులు మొరలిడగన రుగలేదె । శరణుజొచ్చితినీవాడ కరుణజూచి । పరమునందుజేర తెరవుజూపు॥

—* యదుకులకాంభోధి రాగము- చాపుతాళము *—

ప॥ రామకరుణబూడవేమిర । సీతాపతిశ్రీ । రామకరుణజూడ
వేమిర । రామకరుణజూడవు । నిన్నేమనిప్రతిమాలుకుందు। యమునిబా
ధకోర్వలేక । క్రమముగానె వేడుచుంటి॥రామ॥ ౧॥ శరణుశరణుయని
నవారిని । శ్రీరామచంద్ర వెరువకండియనుచుబల్కెదవ్ । శరణుశరణు
యనినవారిని । వెరువకండియనుచుబల్కి । వరములియ్యడానికిక । బిరు
దుబూనియున్నతండ్రి॥రామ॥ ౨॥ పాపమానావల్లదోషమ । శ్రీరామ
చంద్ర ఆపదలెడబాపవేమిర । పాపమనావల్లదోషమ । ఆపదలెడబాప
వేమి। కోపమనామీదనీకు రేవుమాపనంగనేల॥రామ॥ ౩॥దశరథూనిగర్భ
మందునా । శ్రీరామచంద్ర వసుధలోనుజననమైతివి । దశరథూనిగర్భ
మందు। వసుధలోజనియించగనినె । ఆశనొందియుంటినన్ను మోసము
శాయంగరాదు॥రామ॥ ౪॥ వారకంటబూడబోకుర । శ్రీరామచంద్ర
సారెసారెకూనునిన్నురా । వారకంటజూడబోకు । సారెసారెకూనుని
న్ను । దారిజూపమనుచుయడిగి। నోరునొచ్చి యూరకుంటి॥రామ॥ ౫॥
మల్లెమొగ్గవంటినీదుర । శ్రీరామనీ యుల్లంబుకరుగదేమిసేతురా । మల్లె
మొగ్గవంటినీయుల్లంబు । కరుగదేమిసేతు । చల్లచల్లగానురార । జాల
ములిక నేలనీకు॥రామ॥ ౬॥ స్వామికరుణబూడవేమిర । శ్రీరామచంద్ర ।
కామితంబులొసగవేమిర । స్వామికరుణజూడవు । నాకామితంబులొస
గవు । నీసేవకుడను యక్షరామ । దాసునిదయనేలకేమి॥రామకరుణ
జూడవేమిర॥

కం॥ హరినారాయణయనుచును । మరువకనీనామస్మరణ । మదిగో
రితి । నీమృదువైన మోముజూపవు । పరమాత్మక రామచంద్ర । పా
పవినాశ॥

—*శ్రీరాగము- అటతాళము *—

౯॥ కీర్తన॥ వీర రాఘవస్వామి మరిమరియువేడిన । మోముజూపవదేమి । మృదువైనముద్దుల । మోముజూపుముస్వామి ॥ బాలుడను కృపజూడుము । తాలునీమాతల పాలుశాయక బ్రోవుమా । జలజలోచన । నీపదాంబుజ । సన్నిధికిప్రార్థించుచుంటిని । సలలితముగనన్నుబ్రోవవు । సవ్యమాశ్రీరామచంద్ర॥వీర॥ ౧॥ శంఖుచక్రాధారక । శరణంటినీ । వరమివ్వరాపరమాత్మక । పొంకమలరగధరణిమేలిన । దొరవునీవని । గురువుదెల్పెను । యింకదీనునిబ్రోవనీదయ । రాదుగా శ్రీరామచంద్ర॥వీర॥ ౨॥ దశరథునివరపుత్రక । వసుధీశనను దయజూడుమా । కరుణాకర । విశదముగద్రౌపతికివలువలు । వేలకొలదిగనొసగిన । దశరూపపశుపతివినుతనను । యీవసుధలో కాపాడరాద॥వీర॥ ౩॥ కామజనకస్వభూషణా । వేమారునినునేదలతు పాండవపోషణా । సమ్మతిగననుబ్రోవయిహలో । సరసజాప్తకులుండవీవె । యిమ్మహినినినునమ్మియుంటిని । రమ్మనవనునీసొమ్మయనుకొని॥వీర॥ ౪॥ ఆదిలక్ష్మినాయక । యీధరణిలోనన్నాదరించర శ్రీధరా । వేదవేద్యుడసాధుజనులను పాదుకొనిరక్షించినావని । మోదమలరగ వెంకటార్యులు । బోధపరచిరిరాధలోల॥వీర॥ ౫॥ దోషములుయెడబాపుమా । కేశవనీదాసుడను దరిజేర్చుమా । వాసిగా శ్రీయద్దరామా । దాసునేలినదొరవునీవని । ఆశతోనెర నమ్మితిని । జగధీశనను కృపజూచిబ్రోవుమ॥వీర॥

గీ॥ వారికిటివినాశుధరయందు దండిదొరవు । మరువలేనయ్య నీమహామంత్రమెపుడు । ధరణిలోపలనీభక్తవరులగూడి । స్థిరముగా మదిని నుతియింతుకరువుదీర॥

—* సాదనామక్రియరాగము- ఆదితాళము

౧౦॥ కీర్తన॥ నారాయణమంత్రము నాజిహ్వకు । నాదైమైనరు

చిదోరికెగదా । కూరిమితోశ్రీరామ తారకము । కోరికలరప్రాప్తామె
గదా॥నారా॥ ౧॥ మంచిమంచిమామిడిఫలచీనా । పంచదారలకుమించె
గదా । మెంచిచూడశ్రీరామామృతమిది । మంచిరుచియుప్రాప్తించెగ
దా॥నారా॥ ౨॥ అండపిండబ్రహ్మాండమంతయును । నిండినమధురంబిది
యుగదా । దండిగరామునిదలచెడివారిలో । తాండవమాడుచునుండెగ
దా॥నారా॥ ౩॥ కొండపాదుగునేజేసినపాపము । నిండిచెలాయించుం
డెగదా । దండప్రభువుదరిజేరినందువల । నిండినపాపముచెరుడెగదా॥
నారా॥ ౪॥ దేవరహస్యములుదొరికెగదా । యీజీవముదేవునిచేరుగ
దా । భువిలోమంతినవేంకటార్యగురు । వర్యులమదిలోమరువగదా॥నా
రా॥ ౫॥ కోరిభజించేవారినిబ్రోచే । తారకతీతంబిదియుగదా । ధా
రుణియెడ్లరామదాసుడుదెల్పెను । దశరథాత్మజునిరసమాగదా॥నారా॥

గీ॥ రారనన్నుబ్రోవరామ రఘుకులసోమ । మారజనకయింతమరు
పదేల । కోరిబలచిననీదుమోముజూపవదేల । నేరమేమినాందినీరజాక్ష॥

—* నాదనామక్రియరాగము. ఆదితాళము *—

౧౦॥ యేరావీరరాఘవా, నన్నుబ్రోవరశ్రీమాధవా । దేవ॥యే
రా॥ ౧॥ రారగారూడవాహనూడా నీవాడాను । నేరము । లెన్నమేర।
గాదురా । దామోదార॥యేరా॥ ౨॥ రాతినాతీగజేసి । ఖ్యాతినొందీ
నసీతాపతీ నిన్నువాక్రుకీతినే వేడితి॥యేరా॥ ౩॥ కరియుయమ । కరియును।
నరుడుగబోరగ । కరినిన్నువేడ మకరినినరికినహరి॥ యేరా॥౪॥ పొంకము
తోమంతీన । వేంకటార్యులునాదు శంకాదీర్చిరామనీ । వంకజూపించి
వందూకు॥ యేర॥ ౫॥ ధరలో శ్రీయెడ్ల రామ దాసుని బ్రోవకున్న ।
మర్యాద నీకు వామన మాధవ గోవిందాకృష్ణ॥ యేరా వీరారాఘవ॥

కం॥ యెన్నివిధంబులవేడిన । పిన్నపమాలించవేమి పన్నగశయనా ।
పిన్నను కన్నులజూడవు । కన్నడశాయంగవలదు కరిభయహరణా॥

—※ యదుకులకాంభోజి రాగము- అటతాళము ※—

౧౨॥ కీర్తన॥ విన్నపమాలించుమా । పన్నగశయనవేగ॥ నావి
న్న॥ ౧॥ చిల్లరదైవాములా చేరినేకొల్వాజాల । వల్లభ శివురావేల నేని
ల్వగజాలాగోపాల॥ విన్న॥ ౨॥ తప్పులూ నేజేసితీ । యిప్పుడే మోసా
పోతి । ఒప్పుగా శ్రీయఃపతీ । చెప్పితి నీవునాగతి॥ నావిన్న॥ ౩॥ దోషము
లెన్నాకుర । శేషశయనరార । మోసము శాయాకుర । ఆశతో వేడీ
నార॥ నావిన్న॥ ౪॥ నయముతో ప్రహ్లాదుని । దయజూచి బ్రోచితివని।
అయ్యాలు కల్పావిని నేనయ్యాన వేడీతిని॥ నావిన్న॥ ౫॥ వాసిగ యద్లరామ
దాసునిబ్రోవనుమా । కేశవ వేగారమ్మా । నేనాశించియుంటీసుమ్మా॥
నావిన్న॥

కం॥ తొడప్పైవేసెను కురుపని । జడియగ పనిలేదు మనస తడబడనే
లా । పుడమిశునమదినుడివిన । ఘడియలావడిబాధలున్నకడకుంద్రోచున్॥

—※ జంఝూటిరాగము- ఏకతాళము ※—

౧౩॥ కీర్తన॥ అబ్బబ్బానేతాళ । జాలర శ్రీరామ । తబ్బిబ్బచె
ట్టె నాకుడితొడప్పై కురుపు । వెరవుమంట॥ అబ్బ॥ ౧॥ ఎన్నైనా అవు
షధములు। వేసినప్పటికైన । పన్నాగశయన నీకేతి । పట్టీవేయకుంటె
బోదు॥ అబ్బ॥ ౨॥ ఒప్పుగా శ్రీయఃపాతి । అప్పనీవె దిక్కని । తప్పా
కగాక్చైద నాముప్పదప్పించర శ్రీరామ॥ అబ్బ॥ ౩॥ ఎప్పుడో నేజేసీన
తప్పులాచె నీమనసు । నొప్పిచే యిటు రాకున్న మాయప్ప నన్నెవరు
బ్రోచేరు॥ అబ్బ॥ ౪॥ ఎన్నావిధములానిన్ను । సన్నుతించీన గాని । క
న్నాడజేసినాదు విన్నపంబాలించ వేర॥ అబ్బ॥ ౫॥ గట్టిగానీదాసుడను ।
యిట్టికష్టములోనన్ను । బెట్టినసద్గురు నీసాక్షి కొట్టి నిను చేబట్టుకుందు॥
అబ్బ॥ ౬॥ వాసిగాభక్తవరుల। బ్రోచీనవాడవాని । ఆశించీనయద్లరామ
దాసూని । మొరయోచించావు॥ అబ్బబ్బా॥

కం॥ ఆపదలెడఁబాపెదవని । నీపాదము శరణుజొచ్చినినునమ్మితిన౯॥
కాపాడవు గోపాలక । నాపాలిటి దైవరాయ నవనీతచోరా॥

—* మోహనరాగము. అటతాళము *—

౧౪॥ కీర్తన॥ కాపాడమనివేడెద । శ్రీకొమరగిరిలో । గోపాల స్వామినన్ను । నీపాదయుగళము నెరనమ్మియున్నాడ । ఆపదలెడబాపు నాపాలిదైవమ॥ కాపా॥ ౧॥ నిరుపేదకులవెల్ల మరకబ్రోచెదనాని । కరమూనదాన కంకణముగట్టినకృష్ణ॥ కాపా॥ ౨॥ అలనాడు పాంచాలి హాకృష్ణాయనివేడ । వలువలొసగినరీతి యిలలోనన్నవేగ॥ కాపా। ౩॥ పతిశాపమునఒకతి పాషాణమైయుండ । సతిగజేసినసీత పతినీవునాగతి గాంచి॥ కాపా॥ ౪॥ పేదవిప్రునిజూచిఆదరించియుచాల । మోహాము తోవాని పాదమొత్తగలేద॥ కాపా॥ ౫॥ వెలయుశ్రీమంతీన వేంకటార్యులకృపను । పలుమారునీనామ స్మరణజేయగలేద॥ కాపా॥ ౬॥ వాసిమీరగయడ్ల రామదాసునికృప । బాసెదవనినేనుతి జేసిపాడితిచాల॥ కాపాడమనివేడెద॥

కం॥ మురహరినామొరవినియు । బిరబిరవరుదెంచినన్ను । సరగున బ్రోవు । తెరవైయ్యాదిధరయందున । స్థిరతరముగనన్నుగావ కర్తవునీవె॥

—* సావేరిరాగము- ఆదితాళం *—

౧౫॥ కొమరగిరినివాసా । ననుకృపజూడు చిద్విలాస । సమయమిదే నాకభయమొసంగను । కామజనకనగుమోమిటుబాపుమి॥ కొమ॥ ౧॥ యెంతవేడుకుందూ యికనిన్నెపుడు గలసుకుందు । పంతమటరయా దంతివరద నాచింతదీర్చి నీచెంతనుజేర్చుమి॥ కొమ॥ ౨॥ నీమృదుపదములను మనమునునిల్పినేస్మరింతు । రామరామయనివేమరు వేడిన । దామోదర నానేరమేమిశ్రీ॥ కొమ॥ ౩॥ విమలాత్ముడవంచూ త్రికాలము

నెంచి నినుభజింతు । కమలనేత్ర నిను కోరినుతించిన నామొరవినవిది న్యాయమటరకో॥ కొమ॥ ౪॥ ఆదుకొనవదేలా యడ్లరామదాసుపాల । వేదవేద్యయిమ్మేదిసిపై నన్నెవరుచేరదీసెదరు పరాత్పర॥ కొమర॥

కం॥ రామానను బ్రోవుమనుచును । వేమానవుడైనగాని సామాన్యముగ । ఆరామునిసచ్చరితము వేమారునుతింపుచున్న పామరమణచున్॥

— ❋ మోహనరాగం - అటతాళము ❋ —

౧౬॥ కీర్తన॥ శ్రీరామనామం । కోరిభజించు ఆరామనామం । రామనామము రామనామము రామతారకమేమిజెప్పుదు । ప్రేమతో శ్రీరామనామము । ప్రచురమైనదిలోక్యమందున॥ శ్రీరా॥ ౧॥ ఘోరమైనటువంటిరాక్షస క్రూరులనుఖండించిభక్తుల । చేరిసిరమునకరముజేర్చి । వెరువకని బోధించుచుండెను॥ శ్రీరా॥ ౨॥ రామమహిమలు తెలియనేరని రాక్షసుల రణమందుగూల్చెను । ప్రేమతో హరిదాసులనుగని క్షేమమునియాశీర్వదించెను॥ శ్రీరా॥ ౩॥ నారదాప్రహ్లాదమునులకు । నయముతో శ్రీరామనామము । కోరికలునెరవేర్చిమహాత్ముల చేరియున్నదిచూడుమనస॥ శ్రీరా॥ ౪॥ కరియుమకరియుకొలనులోపల । పరుదుగసటుబోరుచును । శ్రీహరిహరిఅనికరిరాజువేడగ। ఆదరించటుమకరినేసిన॥ శ్రీరా॥ ౫॥ శరణుజేసినపరమభక్తుల వెరువకని ఆదరణజేసియు । వరములిచ్చాదనుచుకరమున బిరుదుబూనెను చూడుమనస॥ శ్రీరా॥ ౬॥ నిష్ఠతో శ్రీరామనామము పట్టువిడువకజేయువారల । కట్టికర్మములున్నబయలకు కొట్టివేసునువినవెమనస॥ శ్రీరా॥ ౭॥ స్థిరముగ శ్రీరామనామము మరువకుము ఇదిపరమరహస్యము । ధరణిలో శ్రీయడ్లరామదాసునేలిన మోక్షమంత్రం॥ శ్రీరామనామం॥

కం॥ రారారాఘవబ్రోవను । కారాదురనీదుమనసు । కఠినముగాగ । నీరజలోచననినునే । కోరికతోవేడుచుంటి కోమలచరిత॥

—✻ యదుకుల కాంభోజి రాగము- ఆదితాళము

౧౭॥ కీర్తన॥ వేగరారా । వీరారాఘవ । నన్నుబ్రోవ । సాగ రాముని దయ । జాలాలేనూర రామ॥ వేగ॥ ౧॥ కామజనక నాపై । ప్రేమ లేదా యేమయ్యో । భూమిలోపల నన్ను బ్రోచేవారెవరు॥ వే ౨॥ పంకజాప్తకులేంద్ర । బింకము గాయతగదు । అంకమునందు జేర్చి । శంక దీర్చి బ్రోవుము॥ వేగ॥ ౩॥ రంగుమీరగ నిన్ను । నింగివారలు పొగడ । మంగళకారనేయుప్పొంగి । వేడినందుకు॥ వేగ॥ ౪॥ పొంకముతో మంత్రి న । వేంకటార్యులు నాదు । పంకజనాభ నీదు । వంకజూపిరి నిజము॥ వేగ॥ ౫॥ వాసిమీరగ యడ్ల । రామదాసు నీబూచి । బ్రోచేదవని నేను తి । జేసి పాడినందుకు॥ వేగరారా॥

కం॥ రామా రామా యనుచును । నేమరు నే వేడుచున్న స్వామికి నాపై । ప్రేమయు లేదా యేమయ్యో । యేమహాత్ముని నెటులదలతు నమ్మా సీతమ్మా॥

మోహనా రాగము- అటతాళము

౧౮॥ కీర్తన॥ యేమేయీమాయ । రాములవారిదయ రాకపోయె। రాతినాతిగ జేసిన శ్రీరాములని । ప్రకటించె భువిలో । స్తోత్రవందితుడైన శ్రీహరి । చరణములు నెరనమ్మియుంటిని॥ యేమే॥ ౧॥ మనముద్భవ మైద్రౌపది । యవమాన మొచ్చునటంచు వేడగ । ఘనముగ కనకాంబరములను వినయమలరగనిచ్చి లేద॥ యేమే॥ ౨॥ ధీరముగ ప్రహ్లాదభక్తుని జేరదీసిన వార్త నేవిని । కూరిమితో శ్రీరామచంద్రుని । కోరివేడిన దారిజూపదు॥ యేమే॥ ౩॥ వాసిగ ధరయందు భక్తుల । గాచి రక్షించెడి ప్రభుడగు । ధీరుడవు నాపై సత్కృప । లేశమైనను లేకపోయెను॥ యేమే॥ ౪॥ సారములేనట్టి దుఃఖవిచారములు పైబెట్టె శ్రీహరి । ఘోరకుండెను ముందు జేసిన । నేరమేమొగాని తెలియదు॥ యేమే॥ ౫॥ వాటముగ శ్రీయడ్ల రామదాసు

మాటలు తేటపడ చెవినాటవామెను నరహరికి । మెఁగమాటమెంతయు లేకపాయెను॥ యేమేయీమాయ॥

క౦॥ రమ్మాన్మనామనవిని జేకొమ్మా । ఓయమ్మనిన్ను కోరిభజింతుఁ। సమ్మతిగజగన్మోహిని । యిమ్మహిలోనిన్నుగొలతు । వేడుకలలరఁ॥

—※ బేహాగ్ రాగము- ఆదితాళము ※—

౧౯॥ కీర్తన॥ రమ్మిజగన్మోహిని । ఓయమ్మనీవేవేగ । రమ్మి జగన్మోహిని॥ ౧॥ యిమ్మహిలోపాలనమ్మినభక్తులకు । సొమ్ములిచ్చినముద్దుగుమ్మా బంగరుబొమ్మా॥ రమ్మి॥ ౨॥ భూచక్రమేలినయోచక్రధరవేగ । కాచిరక్షించినన్నాదరించాను॥ రమ్మి॥ ౩॥ శరణన్నవారిని వెరువాకమాసిబల్కి । వరముఁచ్చియువాని । కఁగువుదీర్చగలేద॥ రమ్మి॥ ౪॥ ధరణిలోనీవేనతెరవానమ్మినే । మరిమరివేడితినరమారశాయాకు॥ రమ్మి॥ ౫॥ ధరలోశ్రీసద్గురు । మంత్రినవేంకటార్యులు । స్థిరముగనిన్ను పర । వరమడగమనిదెల్పె॥ రమ్మి॥ ౬॥ వాసిగధరలో నీదాసుడైనయడ్ల । రామాదాసునుబ్రోవ । రమణీనీవేవేగ॥ రమ్మి॥

క౦॥ ఘనముగ శ్రీరామచంద్రుని । మనమునబూజింపుచుండి । మన్ననతో । సజ్జనులందరుగొనియాడగ । వినయముతోబ్రోచునట్టిఘనుడీతండే॥

—※ హిందుస్తానికాఫీ- ఆదితాళము ※—

౨౦॥ కీర్తన॥ శ్రీరామారామా। రామారమారామ। శీతారామా॥ సంకటమునను రామరామయని కోరిభజించగదే । దారిద్రములను దూరముచేసె నీరజాక్షుగనవే॥ శ్రీరా॥ ౧॥ దశరధరాముని వసుధలో నేడక వ్యసనమొందబోకే । పసివాడను ననుబ్రోవుమటంచును విశదపరచగవే॥ శ్రీరా॥ ౨॥ మదమాత్సరదుర్గుణములు మాన్పే మంత్రముగనుగొనవే । మంత్రము లోపల మర్మముతెలసితె మనకు

యేమిభయమే॥ శ్రీరా॥ ౩॥ సూటిగాను పరబ్రహ్మస్వరూపము నేట గగనుగానవే। బూటకములు యికనేటికి జగరు సూటి దెలియగదవే॥ శ్రీరా॥ ౪॥ పెద్దలుదెల్పిన హద్దునుమీరక బుద్ధిగల్గియుండవే। ముద్దుగమంత్రిన వెంకటార్యగురు వద్దజేరగదవే॥ శ్రీరా॥ ౫॥ పొంకమలర యాపంకజనాభుని ఇంకమరువవలదే। జంకకు యద్దలరామదాసుకు జాడదారికనేమా॥ శ్రీరా॥

కం॥ ఇప్పుడునాతో బట్టికి। తప్పకకుడిహస్తమందు। గొప్పదికురుపై। నొప్పింపగనీతో నే। జెప్పితిశ్రీయఃపతిమను। యిప్పుడు బ్రోవన్॥

—* నాదనామక్రియ రాగము- ఆది తాళము *—

౫౧॥ కీర్తన॥ చెప్పటకైనతరముగాదు నాకెల్లబొమెర వినురామా। ఇప్పుడుకుడిహస్తములోపల నొకగొప్పకురుపు శ్రీరామా॥ ౧ చెప్ప॥ మందువేసినకురుపు చిదుకదేమందును శ్రీరఘురామా। యిందుకునినునే పొందుగవేడితి సందుదెల్పు శ్రీరామా॥ ౨॥ చెప్ప॥ వైద్యులెవరువాసాధ్యముగారు వచ్చిచూడు శ్రీరామా। రాజ్యములో నీవు సాధ్యమునాకని నిజముగనమ్మితి రామా॥ ౩॥ చెప్ప॥ మంచివాడవనియెంచినిన్ను మదినుంచుకుంటి శ్రీరామా। వంచనజేయుటమంచిగాదు తప్పించుకొనకు శ్రీరామా॥ ౪॥ చెప్ప॥ చాలుచాలునీస్నేహము నాకిక నేలనోయి శ్రీరామా। జాలివేసినీవేలరావు ఇది మేలుగాదు శ్రీరామా॥ ౫॥ చెప్ప॥ తాళలేదు యీవేళబాధ నివుతప్పించుము శ్రీరామా। మళ్ళిపోవుటకుమందువేసి మముకళ్లజూడు శ్రీరామా॥ ౬॥ చెప్ప॥ యద్దలరామదాసుని ప్రార్థనకేమడ్డుజేయకుమిరామా। వేడిమంటలు కూడిన బాధాలేదుయనుము శ్రీరామా॥ ౭॥ చెప్పట॥

కం॥ క్రూరులుబెట్టినబాధకు। ధారుణిలోయోర్వలేక। దేవతులెల్లన్ క్షీరాబ్ధివరిని మొరలిడ। కూరిమితోలక్ష్మిగాంచి। కోరికలొసగెన్॥

—* మోహనరాగము- అట తాళము *—

౨౨॥ కీర్తన॥ శ్రీరామ అవతార మెత్తేను । వైకుంఠ వాసుడు। రామా అవతార మెత్తేను॥ రామయవతార మెత్తెను కామ జనకుడు తా మనసుంబున। పామరత్వముజేయువారిని భూమిలోబరిమార్చుటకు॥ శ్రీరా॥ ౧॥ మౌనివెంబడి వినయముగ వెడలెన్ । ఘనమైన తాటకి దునిమి ముని యాగము నుతాగాచెన్ । దనరుగా మిథిలాపురంబున ఘనులచేనుతియింపబడుచును । వినయముగ హరివిల్లువిరచి జానకిని పెండ్లాడుటకు॥ శ్రీరా॥ ౨॥ సురలుమునులును జయముజయమనగ। మురహరుడుతా సాకేతపురమున కరుగుచుండగను । గురువుచాపము విరచితివి నీగర్వమణచెదననుచువచ్చిన। పరశురాముని బలపరాక్రమము తరుగుటకు మదినూహజేసెను॥ రామా॥ ౩॥ తండ్రియాజ్ఞకు తప్పకుండగను । సోదరులిరువురు పుడమెండుగా జానకిసహోదరులనుచు । ఎండ వానల దడియుచును ఒక కొండపైనివసించియుండియు । దండిగా ఖరదూషణాదుల గుండెలన్నియు చెండవేయను॥ రామా॥ ౪॥ క్రూరరాక్షసియైన శూర్పణను। శ్రీరాముతమ్ముడు కర్ణములు నాసికనుగోయగను । పరుగుపరుగున బోయి రాకసి మొరలుబెట్టుచునుండగావిని। త్వరగసారంగమును బంపగశరముచేధరగూల్చుటకు॥ శ్రీరామ॥ ౫॥ రాముకొరకై లక్ష్మణుడు వెడలెన్। సమయంబుయిదియని రావణుడు యాసీత చెరదెచ్చెన్ । తమ్ముడన్నయు సీతగానక కృమ్మరుచు వనమంత వెదకియు । సమ్మతిగ యాపక్షిరాజుకు మోక్షమొసగుటకొరకుతా॥ శ్రీరామ॥ ౬॥ బెదరినసుగ్రీవునిటుబిలచెన్ । వదనుకుముయనుచును మోదమలరగ యుద్ధమునకనిపెన్ । సోదరులు యిద్దరు పోరుకొని యాగాధలోబడి బోరుచుండగ । పాదపంబున చాటునుండీ యింద్రతనయుని యందుగూల్చెను॥ రామా॥ ౭॥ వాయుపుత్రుడువనమునకు జనిమెన్। శ్రీయాంజనేయుడు చాయకనుజానకికిపాదగాంచెన్ । పోయిరాముకు న్యాయమంతయు వేయివిధములదెల్పియును తాసాయులై వారధిని కట్టగ మాయకులమదమణచుటకు॥ శ్రీరా॥ ౮॥ యిం

ద్రజిత్తుని లక్ష్మణుడు జంపెన్ । అందునా కుంభకర్ణుడాదిగ ముందుగా
గూలెన్ । పొందుగ రావణునితమ్ముడు యందుమర్మములెల్ల జెల్పె । సం
ద్రుడై రావణునినే ఇహమందు గూల్చెదననుచు తా॥ శ్రీరా॥ ౯॥ ధరణి
లో శ్రీరాముడై పుట్టెన్ । పరిపరివిధంబుల కృత్యములననరయంగ బరిమా
ర్చెన్ । శరణుజొచ్చిన పరమభక్తునిస్థిరముగా నిల్లమనుచును । నరులు
సురలందరును బొగడగ లంకపట్టముగట్టుటకు॥ శ్రీరామ॥ ౧౦॥ సీతల
క్ష్మణరామచంద్రులను । ఈతీరుగనుపదునాలుగేండ్లను భూతలంబునను।
దాతవ్రాసిన వ్రాతసరియని ఖ్యాతిగా యాముగ్గురును । సాకేతపట్నము
జేరి సీతతో ఈక్షితిని పాలించుటకు॥ శ్రీరామ॥ ౧౧॥ ధరనుకాకీనాడపు
రమునను । నిరతమును మంతిన వేంకటార్యుల కరుణమరుపకను। శరణు
శరణనియక్ష రామదాసుహృదయమునందు మురహరి । చరణములు సేర
నమ్మినందుకు తెరవుజూపెదననుచు తా॥ శ్రీరామ అవతార॥

కం॥ అష్టదిక్పాలకులాదిగ । ఇష్టముతో రామునకును సృష్టియునేలన్ ।
పట్టముగట్టిరి యప్పుడు । గట్టిగ రాక్షసులగుండె లట్టిట్టవగన్ ॥

—* బిలహరిరాగము- అట తాళము *—

౨౩॥ కీర్తన॥ కడువేడ్కతో రాముడు। పట్టాభిషిక్తుండయ్యెనిపు
ముదీడు । పతిసీతను తానతొడపైనిడుకొని మురుగడలలక్ష్మణశత్రు
ఘ్నులు వింజామరలీడ । నవమఛత్రము పడగవలె భరతుడునుబట్టగ క
డుముదంబున। నడుగులొత్తుచు వాయుపుత్రుడు కడను నిల్వగ ప్రకమి
వాడయుడు॥ కడు॥ ౧॥ చక్కని శ్రీరాముని । ధరణీశులు పెక్కండ్రు
నుతిశాయగ । పెక్కువిధంబుల మక్కువతోడ । పెంపెక్కగంధ
ర్వులు నిక్కిగానముశాయ। చక్కనగు రంభాదిగణికలు నికరముగ నా
ట్యక్కిరుగ । తొంతక్కణుతఝణతక్కయని సభ నొక్కరీతిని నిక్కి
యాడగ॥ కడు॥ ౨॥ మంగళహారతులు। పుణ్యాంగనలుపొంగుచు నివ్వా
గాను । శృంగారముగను యాసీతరాముల దివ్య బంగారుపాదములు భ

కన్నాబిసేవింప । సింగినుండిసురల్పయోధి తరంగములవలె పొంగుచును । వేరంగుమీరగ పుష్పవర్షమొసంగ పురజన సంఘమున గని॥ కడు॥ ౩॥ భూరిసింహాసనాసీనుడై । భూసురులాకు భూరి దానములాదిగ । కోరిన దానములు కొదువలేకసిడ । భేరీధ్వనులు దిశలుపిక్కటిల్లగనంత । సారెసారెకు జయముజయమని స్వర్గముననజయనాదములగగ । శూరుడగు సుగ్రీవుడంగజుదార్యకపిజనులెల్ల గొలువగ॥ కడు॥ ౪॥ సరసపీఠిమీదను । సైన్యముతోడ బరగ శ్రీరఘురామునీ। స్మరణజేయుచునుండ గురువసిష్ఠాది। పరమసత్పురుషులు వరుసస్తోత్రముసేయ। కరుణవెలయగ జయముజయమని కరములను తమసరస నిడుకొని । కరుణ నేలుమటంచు భూసురవరులు మునలాశీర్వదింపగ॥ కడు॥ ౫॥ పంకజాప్త కులేంద్రుడై శ్రీరాముడ పంకజాక్షినిగూడి। పొంకామూలరిభూషాలంకారుడై। నిశ్శంకతో మంచిన వెంకటదాసూని। అంకమున తాజేర్చుకొని యిరువంక జనములుబొగడ। నేనిక నిన్నిబ్రోతునని నిరుదంకమున తాగట్టెనంతట॥ కడు వేడ్కతో రాముడు॥

కం॥ యున్నది మార్గంబొక్కటి । తిన్నగగనుగొనవె మనస యెన్నటికైనన్ । పన్నగశయనునికన్నల । యున్నదియున్నట్లుగనుము। మన్ననతోడన్॥

—※ యదుకులకాంభోజి రాగము- అట తాళము ※—

౨౪॥ కీర్తన॥ ధరణిలోదుర్మార్గనరులాతోనివుగూడి దారిదప్పిన పోవకే మనస॥ నీరజనేత్రుని కోరిభజించితె। ఘోరాకర్మముద్ర్యంచునేమనస॥ ధర॥ ౧॥ వింతకాంతలజూచీ। విభ్రాంతము నొందీ । సంతోషించబోకే ఓమనస । యింతూలతో చెలిమీ విడచి శ్రీకాంతుని। చెంతజేరుండవె ఓమనస॥ ధర॥ ౨॥ బుద్ధిజెప్పినవారీ। హద్దు దప్పకనిలచీ । యొద్దికతోనుండవే మనస । ముద్దుగజెప్పిన పెద్దలవాక్యము। రద్దుసేయగరాదే ఓమనస॥ ధర॥ ౩॥ పరకాంతలజూచీ పల్కికలించితె । నరకము నొందె

దవే మనస । కరుకుమాటలుమాని ధరలో శ్రీమురహరిని। మరువక స్మరియించవే మనస॥ ధర॥ ౪॥ ధరలోమించిన వేంకటార్య సద్గురువరు। చరణాము నెరనమ్మవే మనస । అరమారలేక శ్రీధరుని జేరనేర్పు। గురువరు నెరుగించు ఓమనస॥ ధర॥ ౫॥ వాసిమీరగ యడ్లరామదాసుని బ్రోచె। కేశవయ్యని బాడవె మనస। ఆశతో వడితె దోషములన్ని। కడద్రోసి రక్షించునే ఓమనస॥ ధరణిలో॥

కం॥ పామరులెరుగరు మేదిని । దామోదరు మహిమలెన్న తథ్యము సుమ్మీ। కామితఫలములనిచ్చును। వేమరు మదిగొల్చునట్టి యోగులకెల్లన్॥

—✽ మోహన రాగము- ఆది తాళము ✽—

౨౫॥ కీర్తన॥ క్రూరమనుజులేమెరుంగును । శ్రీరామ మహిమ। పరమభక్తవరులెరుంగును॥ క్రూరమనుజులేమెరుంగు । సారసదళ నేత్రి మహిమ । ధీరుడైన హరిని నారదాది మునులెరుంగుగాని॥ క్రూర॥ ౧॥ తండ్రితో వైరమువహించి । దండిగ శ్రీపతిని దలచు। చుండినట్టి బాలుడు ప్రహ్లాదుడే యెరుంగుగాని॥ క్రూర॥ ౨॥ మకరితో బోరాడలేక మండలాధీశాని చేత। దండిగ రక్షింపబడిన దంతిరాజెరుంగుగాని॥ క్రూర॥ ౩॥ మూఢుడై రావణుడు ధరను। మోసపోవుననుచు। శ్రీనివాసుగూడినట్టి యావిభీషణుండెరుంగుగాని॥ క్రూర॥ ౪॥ ధరణిలో శ్రీయడ్లరామదాసు నేలినట్టి హరిని । స్థిరముగ మంటిన వెంకటార్య గురులెరుంగుగాని॥ క్రూరమను॥

కం॥ గోపాలుడు నాప్రాపై। యేప్రొద్దున బాగదుచుంటె। కాపాడుటకై । పాపములు రూపుమాపియు । యేపున శ్రీయడ్ల రామదాసుని బ్రోవన్॥

-✽ మోహన రాగము. అట తాళము

౨౬॥ కీర్తన॥ బాలాగోపాలవేణార। భక్తపాలనను బ్రోవవేర।

నీల దేహవిశాలసద్గుణశీల మునిజనపాలత్రిభువన। లోలనన్నిక నేలరవదియే
లరచలమేలరహరి॥ బాలా॥ ౧॥ నందనందనసమూనిబృంద।వందితాపాదా
రవింద । ఇందిరేశ ముకుందసజ్జనవందితామరబృంద చందన । మందజని
తానంద భజ గోవింద వరముచుకుంద వరద॥ బాలా॥ ౨॥ మారజానక
సూకుమార । మేరునాగసామాధీర। ఘోరదైత్యవిదూర జగదాధార
శాంతాకార రణజయ। శూరవీరయపారపారవార ననుకృప గారవింప
ర॥ బాలా॥ ౩॥ యింతపంతమేలనాపై । చింతలు దీర్చవేర నాపాపై।
పంతమబలవంతమా సామంతమ నేకాంతమ । కాసింతపనికై యింత
జేసితి వెంతవాడవు యింతలాడెర॥ బాలా॥ ౪॥ పంకజనాభయీదే
ర। బింకమూజేసీతేమేర । యింకమంచినవేంకటార్యుని శంకలేకను బ్రో
చెదవుయని । పొంకమలరగవిని మనంబున పంకజాప్త కులేంద్ర వేడతి॥
బాలా గోపాల॥

కం॥ నెరజాణుడు నీతనయుడు । బిరబిరమావాడజొచ్చి మాబాలిక
లకు। మారునికేళికిరమ్మని । కోరికలీడేర్చుమనుచు పోరుచునుండెన్॥

—✻ శ్రీరాగము- అటతాళము ✻—

౨౭॥ కృష్ణలీల॥ యెన్నిమాయలు నేర్చినాడమ్మా। యశోదనీకొడుకన్ని
టికి నెరజాణుడోయమ్మా॥ యెన్నిమాయలు నేర్చినాడె। చిన్నితనయుడునిన్న
రేయున। కన్నెపడుచునుచూచి రమ్మనికన్నుసైగలు జేసినాడట॥ యెన్ని॥
౧॥ వట్టిమాటలుగావువినవమ్మా। ఈవాడలోపల ఇట్టివానినిజూడలేదమ్మా।
ఉట్టిమీదనుచట్టిలోన పట్టిపాలిడి అట్టెబోవగ । చట్టితూటడగొట్టికృష్ణు
డు పొట్టనిండాబట్టినాడట॥ యెన్ని॥ ౨॥ బాలుడని ముద్దాడితివోయమ్మా।
నీసుతుని ముద్దుబాలుడనుటకు వీలులేదమ్మా । ఆలిమగడుసరుండియుండగ
యీలగొట్టియులేపివానిని । వేలివుంగరమిచ్చికాముకేళికేమో పిలచినా
డట॥ యెన్ని॥ ౩॥ యేడబూచినసుందువోయమ్మా । నీసుతుడు మామావా
డవాడల దిరుగునోయమ్మా। చేడెలందరుగూడిజాలక్రీడలాడుచు నుండువ

రల । జాడగని తాతోడిబాలురగూడి చీరెలు దొంగిలించెను॥ మెన్ని॥ ౪ ఎంతఎంతలు పలుకునోయమ్మ। నీచిన్నితనయుడుయెంత జెప్పినవినడుగదవమ్మ । యింతులెల్లనుగూడి పూలబంతులాడుచునుండగని । మీబంతులిలువాలెంతయనిచన్బంతులనుచేబట్టినాడట॥ యెన్ని॥ ౫॥ చింతకాయగరాదువినవమ్మ। నీచిన్నికృష్ణుడు ఇంతవాడని చెప్పరాదమ్మ। మంతనంబునపెరటిలోనొక ఇంతిస్నానములాడగని। చన్బంతులనుచేపట్టి దానినికాంతుకేళికిబిలచినాడట॥ మెన్ని॥ ౬॥ చేడెరో ఈవార్తఁవినవమ్మ। నీసుతుడు జేసినకోడెతనములు దెలుపరాదమ్మ । నేడుమావంటింటిలో మాతోడికోడలుపెరుగుదరువగ । జాడగని తా వెనుకబడి ముగపోడుములు జరిగించినాడట॥ మెన్ని॥ ౭॥ భాసమానవిలాసుడోయమ్మ । నీసుతుడు శ్రీనివాసుడని మదిదోచునోయమ్మ । వాసిగ శ్రీకాకినాడనివాసుడై మంతీన వెంకటదాసుపాలిట జేరి సత్కృపజూచి కోర్కెలొసంగుచుండెను॥ మెన్నిమాయలు॥

కం॥ చీరెలురైకలుదెస్తిని । కూరిమితోబుచ్చుకొనవె నీరజనేత్రీ । చీరెలురైకలుదెచ్చితె । పోరామరుజనకవార। కాంతలుకడకు॥

—※ నాదనామక్రియ రాగము- ఆది తాళము ※—

—※ శ్రీకృష్ణ గోపిక సంవాదము- కోలాటపు కీర్తన ※—

అ॥ ఉల్లిమల్లిచీరయిందగొల్లభామా । కల్లగాదుకోర్కెదీర్పు పల్లవాధరీ॥ ఉల్లిమల్లిచీరదెస్తె కృష్ణమూర్తి । భోగమిల్ల వెంబడెల్లవోయిచిన్నిమాధవా॥ ౧॥ భూమిలోను నిన్నుమించి గొల్లభామ। భోగకాంతలెక్కడుండెరే పల్లవాధరీ॥ పగలమాటలాడబోకు కృష్ణమూర్తి। నీకువరసగాదు మర్యాదర చిన్నిమాధవ॥ నిగువుచనులజూడ నాదు గొల్లభామ । మనసు నిలువదాయె యేమిసేతు పల్లవాధరీ॥ ౩॥ కాసమాటలాడబోకు కృష్ణమూర్తి । వేశ్యకాంతనానకుంటివోయిచిన్నిమాధవ॥

ల్లవాధరీ॥ ౫॥ అట్టెఃనాటలాడుచుండు కృష్ణమూర్తి । రోట గట్టి వేతు నింకజూడు చిన్నిమాధవ॥ ౬॥ రోటగట్టపాటియటవె గొల్లభామా। చిన్ననాటిస్నేహముంచగదవెపల్లవాధరీ॥ ౭॥ చిన్ననాటిస్నేహముంచెకృష్ణమూర్తిః । నీవునన్నుగోరతగునటోయి చిన్నిమాధవ॥ ౮॥ అడ్డుజెప్ప బోకుసుమ్మిగొల్లభామ । నీకుబిడ్డనిచ్చెదానురావె పల్లవాధరీ॥ ౯॥ దొడ్డవాడవాడువోయికృష్ణమూర్తిః । నాగడ్డమట్టుకోక పోర చిన్ని మాధవ॥ ౧౦॥ కొట్టవచ్చెదావదేమె గొల్లభామ । ముద్దుబెట్టితేను లోభమటవె పల్లవాధరీ॥ ౧౧॥ ముట్టుకుంటెకొట్టరాన కృష్ణమూర్తిః । వద్దు తిట్లబడక మళ్ళిపోర చిన్నిమాధవ॥ ౧౨॥ రాయివంటి నీదుమనసు గొల్లభామ। కరుగదా యెనింకనేమిసేతు పల్లవాధరీ॥ ౧౩॥ రట్టుజేసెదావదేర కృష్ణమూర్తిః । యెడ్లరామదాసుపోష రుక్మిణీమనోహర॥

కం॥ అపరాధినినెపమెన్నక । కృపజూచియునన్నుబ్రోవు కోరికలలరః । తాపసమునిజన పాప్రై । యేప్రొద్దునుబ్రోచు త్రిపురసుందరిగొలుతుః॥

—✻ మోహన రాగము- ఏకతాళము ✻—

౨౯॥ కీర్తన॥ త్రిపురసుందరీ । బాల త్రిపురసుందరీ । అపరాధిని అపరాధిని నెపమెన్నక కృపజూడవె॥ త్రిపుర॥ ౧॥ లోకపావనీ ముల్లోకమోహిని । లోకమాతవనుచునిన్ను లోకులెల్లగొలుతురే॥ బాలత్రిపుర॥ ౨॥ నిన్నునమ్మితీ చాలసన్నుతించితి । కన్నతల్లివనుచునిన్ను మన్ననచేబిలచితితల్లి॥ త్రిపుర॥ ౩॥ పంతమేల నేనెంతవాడనే । చింతలణచిబ్రోవవే శివకాంతపరమశాంత నిధివి॥ త్రిపుర॥ ౪॥ జారిజూపవే తల్లి దయనుజూడవె । కోరిమంతిన వెంకటదాసూని కోర్కెదీర్చి బ్రోవవె॥ బాల త్రిపురసుందరి॥

కం॥ విశదంబుగ దశరూపుల । వసుధలో జనియించినట్టి వార్తలు వినినే । పసిబాలురుబాడుటకై । రసయుక్తంబైనపాట జేసితివినుడీ॥

—* దశావతార గిరేల్

౩౦ శ్రీకరముగ సద్భక్త జనవ్రజ సేవిత పదకమల హృదయవశీకరవరకమలా। త్రిభువనలోకగ్రామశోవిమల, శోభాకరదివ్యగుణాకర పూర్ణసుధాకరసమసకల, చంద్రదివాకరతుయుగళ॥ శ్రీకర॥ ౧॥ ఆదివిరించిముఖోద్భవవేదములపహరించిమించి। పయోనిధిలోదనుజుడు పొంచి। యడంగను నీమబలము బెంచి, యీ మేదినిపై యల సోమకాసురుని మీనమవై ద్రుంచి, జలజభవాదుల దయనెంచి॥ శ్రీకర॥ ౨॥ సురవరులసురులుచోద్యముగను మందరగిరి కవ్వముగన్। విషోరగమరయ రజ్జువుగాగన్। సుధాంబుధినిరవుగ కుంభముగన్। ఇద్దరనమృతముకైదరువగ గిరికిందరుదుగ గమఠముగన్। ధీరవైపరమానందముగన్॥ శ్రీకర॥ ౩॥ పసుపడి సురపురిపతిముఖసురదిక్పతులనడల్ గొట్టి। ఋషీశ్వరులను బాధలుబెట్టి, త్రిలోకములనుపుడిసిటబట్టి। యీఘనభువికనకాక్షునికునికిటవై బట్టి వధింపవెమునివైరముబట్టి॥ శ్రీకర॥ ౪॥ నిరతము శ్రీహరిహరియని దలచెడు నిజపుత్రునిగాంచి, సురద్భికరవైరముబెట్టి। సభాసదులలరగ గమకించి, వేసరకదలంచిన హిరణ్యకశిపుని నరహరివై ద్రుంచి, ప్రసిద్ధిని బొందవెశ్రమించి॥ శ్రీకర॥ ౫॥ మనమున ననయము వినయవిహీనతిధన గర్వముచేతన్, ధరాతలమున వెలిగెడుధాతన్। పదత్రయమును మును చేజేతన్, యాచనజాసనుడగు బలినిగోరి వామనరూపముచేతన్। రసాతలమున ద్రొక్కవెరోతన్॥ శ్రీకర॥ ౬॥ క్షితితలమున బుధసుతజమదగ్నికహితనజానుబట్టివధింపవె చతురంతసరికట్టి మనంబున నతికోపముబుట్టి। భూపతులన్నిరువదియొక్కమారు వేభర్గుడవై గొట్టి చరింపవె హితమతిచలపట్టి॥ శ్రీకర॥ ౭॥ సతతముసురముని వన్నుత శ్రీపదవరసిజయుగళుడవై। త్రిలోకశ్రితసంపూర్ణుడవై। నిశాచరతతి ఘనపవనుడవై। భూసుత చెరబట్టినదశవదనుని దగజూడవె రాముడవై। యశోరాజిత ధర్మాత్ముడవై॥ శ్రీకర॥ ౮॥ పికవాణులు గోపికలోపికతోదకమాడగజూచి। పటంబుల నొకచోటనుదాచి। భళియననికగానుమనిగాచి, పూనికతో భ్రాంత

కు గంసుని కృష్ణుడవై లేచి। వధించవ సకలాత్ముల బ్రోచీ॥ శ్రీకర॥ ౯॥ మీరిన శుభములుగోరికతో నీమేదినిపై గాంచి। పతివ్రతలారయ శిరిమించి।సుఖింపరెతీరని ప్రభగాంచి । యీధారుణిపై బుద్ధావతారమున ధర్మను నెదనెంచి। వెలుంగవె ధూరియశముగ్గాంచీ॥ శ్రీకర॥ ౧౦॥ కలియుగాంతమున కలిజనులకు డాల్కత్తి చేతబూసి। వధింపవె చలమున దయమీగి। సుధీజనచలమున కృపబూని । భూతలమునగావవె కలికిమూర్తివై తలంపగమితిలేని । సుకీర్తిని వెలయగ పవిబూని॥ శ్రీకర॥ ౧౧॥ పాలుపుగ మదినుప్పొంగుదు నిలగొప్పుల వెంకటస్వామి। సదామదిగొలువగ ఖగగామి । స్వరూపంబుల్ సన్నగరామి। తాడెలుపండన మంత్రిన వేంకట కవి తేటపడగబూని। రచించెను సలలితంబుగ నమామి॥ శ్రీకరముగ॥

కం॥ తప్పక శ్రీరామయనుచు । నెప్పుడుస్మరియించువాని నెయ్యెడనైనన్। మెప్పుగ బ్రోచెదననిశ్రీ। యఃపతిబిరుదంకమందు నొప్పుగదాల్చెన్॥

—※ నాదనామక్రియ రాగము- ఏకతాళము ※—

౩౧॥ కీర్తన॥ మనసమనస రామచంద్రునిమదినిదలచవె । నీమందకుటిల దుర్గుణములుమానవదేమె॥ మన॥ ౧॥ స్వయముగ శ్రీరాములకూ శరణుజేయవె । నీయరమరదీర్చేటిప్రభువు నాశ్రయించవే॥ మన॥ ౨॥ ధరణిలో శ్రీరామునకంటె దైవమెవ్వరే। మరువక శ్రీరామయనుచుస్మరణజేయవే॥ మన॥ ౩॥ పంతమ బలవంతమ శ్రీకాంతువలచవే । నీచింతలన్నిమాన్పెటి శ్రీహరిని దలచవే॥ మన॥ ౪॥ ధరణిలో మంత్రిన వేంకటార్యగురువులా। చరణములకు స్మరణజేసి పరమునొందవే॥ మన॥ ౫॥ ధరణిలొ శ్రీకాకినాడపురమునందున । స్థిరముగాను యడ్ల రామదాసు చెప్పెను॥ మనసమనస॥

కం॥ పామరులై చెడిపోకను । రామాయని దలచుకొనుడి రమ్యాము తోడన్ । కామక్రోధము లోభము । కామనమోహాదులెల్ల ధరణిలొ ద్రుంచున్॥

౧॥ సారెసారెకు నీదియుకోరిభజించుచుంటి ఘోరకర్మముద్రుంచి దారిజూపును॥ శ్రీరంగమా॥ ౨॥ ఆశపాశములాచె గాసినొందగనేల వాసుదేవునిస్మరణ వదలాక॥ శ్రీరంగమా॥ ౩॥ దేహగేహాదులపై మోహాము గోసివేసి సాహాసంబు రామస్మరణగోరీయు॥ శ్రీరంగమా॥ ౪॥ సభలోద్రుపదపుత్రికభయమొసగినట్టి ఇభరాజవరదూని విడువక॥ శ్రీరంగమా॥ ౫॥ వన్నెమీరగభక్తవరులాను బ్రోచినట్టి పన్నగశయనుని సన్నిధిగోరి॥ శ్రీరంగమా॥ ౬॥ పొంకాముతో మంత్రీన వెంకటాఖ్యుల పాదపంకజములయందు భావమునుంచి॥ శ్రీరంగమా॥ ౭॥ వాసిగయెడ్లరామదాసూనిబ్రోచినట్టి కేశవయానిమాది యోచనజేసి॥ శ్రీరంగమాయనమః॥

కం॥ బృందావనమున బ్రిప్తో । నందాంబుధిలోన వాలలాడెడు వారిన్ । మందరగిరిధరుడా । నందంబున భక్తవరులనందరిబ్రోచున్॥

—॥ ఆనందభైరవి రాగము- జుల్వతాళము ॥—

౩౬॥ తులసి మంగళహారతి॥ జయమంగళం నిత్యశుభమంగళం। జయాజయమంగళం మాహాత్మ్యమంగళం ॥ పతివ్రతని ఇహామందు ప్రకటించగబుధులు। శ్రితజనులుగొలుచుచున్నతి వెనకను। హితవుగ భక్తులకు గతిజూపినటువంటి యతివ శ్రీలక్ష్మి తులశమ్మకిపుడు॥ జయ॥ ౧॥ మునులంత శ్రీతులశి వనమాలికలు త్రిప్ప ఘనులు జేసిన తులశి వనమునకును। వనరుగవల్లైన కర్పూరహారతులు। ఘనమైన శ్రీరామ తులశమ్మకు॥ జయ॥ ౨॥ భూజనులునుతియింప పూజనీయురాలగుచు। తేజరిల్లగ తులశిభామకిపుడు। రాజదశరథమహారాజులును బూజింప। రమణితో శ్రీకృష్ణ తులశికిపుడు॥ జయ॥ ౩॥ వెన్నులును ఆకులును వేళ్ళుగల దళములును। తిన్నవగు శ్రీతులశిగొమ్మలకును । వన్నెమీరగతులశివనపుత్రికైనట్టి కన్నె శ్రీ ఆండాళ్లకాంతమ్మకు॥ జయ॥ ౪॥ వేకారు పుదయమున గోమయముగానిపోయి। ప్రేమతో తులశి ముందరనలికియు। రమణులుగనుగ్గులేసినస్త్రీలపాపములు। తూలగొట్టినతులశిమహాలక్ష్మికి॥ జ

య॥ ౫॥ ప్రదక్షిణముజేసి తులశికోటకు మ్రొక్కి। వనరుగ నచట ఒక జ్యోతినిలిపె। పరమభక్తులకుధనధాన్యసంపదలొసగి।విలసిల్లుచున్న శ్రీతులశమ్మకు॥ జయ॥ ౬॥ ధరను మంతిన వెంకటాచార్యకృపయుడ్లు। రామదాసుని కంఠమాలకిపుడు। నారాయణామృతము ననుభవించినభక్తు।వరుల జపనక్షత్రమాలకిపుడు॥ జయమంగళం నిత్యశుభమంగళం॥

కం॥ జయమంగళహారతియని । నయముతో శ్రీరామచంద్రునకునర్పింపన్ । భయములుబాపియు మనలను । దయజూచుటకేమికొదువ ధారుణియందున్॥

—* హిందుస్తానికాఫి రాగము- ఏకతాళము *—

౩౭॥ మంగళహారతి॥ మంగళంజయమంగళం శుభ మంగళమిదుగో । సారంగహరణయుగ్రనారసింహ్వామంగళం॥ మంగ॥ ౧॥ వాసిగశ్రీదశరథాత్మజ వంశమంగళం । హరిదాసులబ్రోచేట శ్రీనివాస మంగళం॥ మంగ॥ ౨॥ సురులమునులబ్రోచిన కరివరదమంగళం । హేపరమపురుష సుజనభుజగశయన మంగళం' మంగ॥ ౩॥ రామ దైవరాయ సీతారమణమంగళం । హేకామజనక అందచెకర్యూర మంగళం॥ మంగ॥ ౪॥ నారదప్రహ్లాదుని పరిపాలమంగళం । మమ్మేలినమంతీన వెంకటార్యమంగళం॥ మంగ॥ భవనములనివాసభువనరక్ష మంగళం । వాసిగయడ్లరామదాసపోష మంగళం॥ మంగళం॥

గీ॥ సత్యంబుకంటెను స్వామియింకెవ్వరు । నిత్యమును సత్యమునిలుపవలయు । ప్రత్యగాత్ముడైన ప్రభువుతానగుటకు । ధాత్రిని సారంగధరుడుసాక్షి॥

—* గిలకలపద్యము

౩౮॥ శ్రీమహారాజనరేంద్రపురవరము। అకలంకముగ శోభనా

నరేంద్రునకు । ముద్దులపత్నియగు ముదితరత్నాంగి । ఒకనాటివేళ తన
వరునితోగూడను । మతిచంచలించి తానతిచింతనొంది । పుత్రులు లేనట్టి
భోగంబులేల । సుఖమేల బ్రతుకేల జీవనంబేల । యనుచును దంపతు
లు యాసదాశివుని । మనమున దలపోసి మ్రొక్కి వేడగను । శివుని స
త్కృపచేత సిద్ధించె కోర్కె । రమణులానందింప రత్నాంగిదేవి । నెల
దప్పికాంత ఒకనేటితోనుండె । కలకంఠిచిక్కినే గర్భంబుచేత । గులు
కు కుచములుచాల గొప్పలైయొప్పె । తెలిదమ్మివలెమోము తెల్లనై బా
రె । పణతికిచెక్కిళ్లుపలచనై దోచె । కాంతకన్నులుతెల్లకలువలై యొ
ప్పె । వనితకుట్టూర్పులధికంబులాయె । సొమ్ములు బరువాయె సోభ
నాంగికిని । తోయజాక్షికినిండె తొమ్మిదినెలలు । చెలికత్తెలందరును బి
లువంగగదసి । పొలతికి నవమాస పొద్దులు గడచె । గాబోలటంచును
కాంతలనుకొనిరి । చెప్పదురత్నాంగిసిగ్గుచేమనకు । నొప్పులు గాబోలు
నలిగున్నదనుచు । జలజాక్షినావేళజలకమాడించి । తరుణులందరు వేగ
తడివత్త్రపుడు । పరమాన్నములుదెచ్చి పడతికందివ్వ । కసిగాట్లు గా
జేసెకష్టంబుచేత । బాధతాళగలేక వేదననొంద । కలకంఠులకుగొప్ప
గండమీకడువు । వాడు ఈశ్వరుడుగావలెనని వేడి । కటకటాయనిమం
త్రకాంతలావేళ । మంత్రించి ఉదకంబు మగువకందివ్వ । మంగళతరమై
నమంచిముహూర్తమున । చక్కనిపుత్రుండు సారంగధరుడు । పన్నామీ
రినయట్టివంశోద్భవుండు । పుట్టెశ్రీరత్నాంగి కన్యాసతికతడు । కొన్ని
దినములుగడచి కౌమరప్రాయమున । చెలికాండ్లతోగూడి చెలువొందు
చుండ । జననిజనకులునంత సంతోషమునను । వానిసౌందర్యంబువర్ణించి
చూచి । మంత్రినప్పుడుబిలచిమరియునిట్లనియె । బాలునిరూపమొక పట
ముపై వ్రాసి । ఈచక్కదనమునకు ఇంపుదగినట్టి । శ్రీరత్నమును దెచ్చు
కొరకు యత్నించి । పటమువిప్రులకిచ్చి పంపె నంతటను । చిత్రాంగు
డాపటముజూచి వేడుకతో । తనపుత్రి పటము బ్రాహ్మణులకపుడొసగి ।
నరేంద్రమహారాజుపురికనిపిరపుడు । ఆనరేంద్రుడుజూచియాశ్చర్యమొం
ది । తానుపెండ్లాడుటకు దలచెనంతటను । రమణముగచంద్రతారాబలం

శైన । రాజలగ్నమునందు తేజరిల్లగను । మంగళప్రదమైన మంచిలగ్న
మున । కత్తిబంపగ పెండ్లిగా జేసిరపుడు । అతివకుఘనమైన అరణంబు
లొసగి । చిత్రాంగిదేవితో చెలువొందగాను । రాజనరేంద్రపురికరుదెం
చిరపుడు । వజ్రవైడూర్యమాణిక్యస్థాపితము । చెక్కినమహలుపై చిత్రాం
గినునిచి । ఇరువురు భార్యలును ఇష్టమలరగను । అష్టైశ్వర్యము
లు ఇష్టభోగములు । యీరీతి భూచక్ర మేలుచుండగను । వేటమార్గం
బునకు వెడలెనొకదినము । ఒకనాటివేళ తనసుకుమారుడైన । నీరజనేత్రుం
డు సారంగధరుడు । చెలికాండ్రతో గూడి చెలగియావేళ । హంస పా
వురము తనహస్తమునబట్టి । పరగనాపావురము పైకిబోవిడచి । చప్ప
ట్లుకొట్టెను సారంగధరుడు । బెదరియా పావురము గగనమున కెగసి ।
పినతల్లి చిత్రాంగిమేడపైవ్రాలె । హంసనడకలునడిచె నాపావురంబు । అ
టుజూచి చిత్రాంగి యతిమోదమునను । పణతి చిత్రాంగి యాపావుర
ముబట్టె । ఆహాహా ఇదియేమిఆశ్చర్యమనుచు । యేరాజుపెంచెనో ఇ
ట్టిపావురము । రాడాయెవనుగూడుటకు నేటికైన । అనుచు చిత్రాంగి
తనమేడపైనుండె । అంతటచెలికాండ్రకావార్తదెలియ । సారంగధరు
నితో యెరిగించిరపుడు । పినతల్లిమేడకును ప్రియముతో వచ్చి । చాలయుల
సటజెందె సారంగధరుడు । ఓతల్లిచిత్రాంగి మాకుపినతల్లి । పావుర
మునివ్వవే పణతిమాయమ్మ । బెదరిపడిచిత్రాంగి వడివడిగ లేచి । కఠిన
వాక్యములాడె కాంతచిత్రాంగి । ఇటువంటిసౌందర్య వనితలనుజూచి ।
కఠినాత్మ నీమనసుకరుగదాయెనుగ । గట్టిగనన్నునీ కౌగిటనుజేర్చి । రతు
లగ్రీడించుమి రాజదళనేత్ర । పునుగు జవ్వాదియత్తరువు పన్నీరు । సా
రంగధరునిపై చల్లబోయెనుగ । బెదరిపడిసారంగధరుడు భయమొంది ।
యిదియేమితల్లి నీకిట్టిదుర్బుద్ధి । వినవమ్మదెల్పెదనువిన్నపంబొకటి । పుత్రు
నిమోహించు మాతృలెందైన । గంటిమా వింటిమా కలలోను నైన
చెప్పెదనొకమాట చెవులారవినుమ । నరులమైపుట్టితిమి ధరణిలో పలుకు ।
సురలుసాటియు దెల్పనూటిగాదమ్మ । నాటివారికినున్న పాట్లువినవమ్మ ।
హల్యపాషాణమైనదిగానవమ్మ । చంద్రుడుకళదప్పె తారతోపొందివా

కల ప్రారబ్ధవశములుండెనమ్మ । నరకమునకెదురుగ నడవవలదమ్మ । కా
లునిబాధలకు నోర్వలేమమ్మ । నరములు శల్యములు నవతూట్లుబడిన । తో
లుబొమ్మని మదిని రోయవోయమ్మ । మలమూత్రములకొంప మోహిం
చకమ్మ । కలకంఠి తుచ్ఛభోగము గోరనేల । కూర్మితో మాతండ్రి గుణ
శాలుడమ్మ । అతనికిదగినట్టి సతివినీవమ్మ । కన్నకొడుకని బాలకరుణించవ
మ్మ । నాకు నీసత్యంబు నగుపరచవమ్మ । సాష్టాంగ మొనరించి సారంగ
ధరుడు । మగువనువిడనాడి మళ్లగాజూచి । గట్టిగ చిత్రాంగి దట్టిచేపట్టి ॥
వినుము సారంగ నే జెప్పు వాక్యములు । గురుసతిని గూడడా నీరజారాతి ॥
సుగ్రీవుభామినితో జేరిభోగించె । తనపుత్రితో పొందె దనరి యాబ్రహ్మ ॥
వారెల్ల మనవలె వావులెంచితిరి । నిలచినా సౌందర్యరూపమును జూడు ।
పలచన చెక్కిళ్ళ పల్వరస జూడు । ములకకుచములుజూడు లేతకురులజూ
డు । కలువరేకులవంటి కన్నులను జూడు । పిడికెడునడుము చక్కని తొడ
లు జూడు । తొలకరిమెరుపంటి దేహమును జూడు । చిలుకపలుకుల జూడు
చిరునవ్వు జూడు । నను కౌగలించుమీ నా ప్రాణనాథ । అనియిట్లు పల్కె
నాయతివ చిత్రాంగి । సారంగధరుడు మహాసత్యమిదువకను । కటకట
నితన రెండుకర్ణములు మూసి । పట్టువిడిపించుకుని పారిపోయెనుగ । అం
తట చిత్రాంగి యతిరోషమునను । పట్టుపీతాంబరము యుక్తి త్యజించె ।
మారుమాలలను నులకమంచంబుపైని । నిండమూల్గుచునుండె నెలత చి
త్రాంగి । నరేంద్రునకు జాబునంతలో బంప । జాబుజూడగ రేడు తబ్బిబ్బ
లాయె । యిదియేమి ప్రళయము ఇంతికీ వేళ । ప్రాప్తించెరాబోలు పరిత
దుఃఖంబ । అటుచాలచింతించి నానరేంద్రుండు । వేటలాడుచునున్న తో
టవారలకు । అందందు కోశలవిచ్చి నాన్న పాలుండు । వడిగల జక్కిపై నెక్కి
గ్రక్కునను । అరగడియలో పలను పురములో జొచ్చి । చిత్రాంగి మేడకు
నుశీఘ్రంబువచ్చి । చిన్నబోయిన మోము కన్నులను జూచి । ఓభామ ఓకో
మ్మ ఓ ముద్దుగుమ్మ । నిన్నెవ్వరేమనిరి యేమిలోభంబు । యీరీతి నున్నట్టి
కారణంబేమి । అనరేంద్రుసితో యిట్లనియె చిత్రాంగి । కామాంధుడై నీసుతు
డు కండ్లు గానక నన్ను చెరబట్టెనో నా ప్రాణనాథ ! అప్పుడు నరేంద్రు

డతితామసమున । పదిమందిబంట్లను పనిబూనిబిలచి । సారంగధరుని వే
చంపిరమ్మనెను । బాలుగతో గూడెయాతుడుండగను । క్రొత్తొళ్ళతో సారంగ
ధరు । విరచికట్టి కారడవిలోపలను నేర్పుతోడించి । కాళ్ళుచేతులు ఖ్యం
చిసారంగధరుని । చాటునసిలచుండి చూచుచుండిరిగ । అంతట యాకా
శవాణి తాబల్కె ॥ ఆపల్కులనువిని హరహరాయనుచు । నరేంద్ర మ
హారాజు కెరిగించినవుడు - శిపశివయనుచును చింతపడెనవుడు · చిత్రాం
గితప్పనుచు శిక్షించిరవుడు । పాతరవేసిరి పణతినావేళ । సారంగవార్త
విని జనులు దిగులొంద । కమదుఃఖమానునొందె కాంతరత్నాంగి । కా
రడవిలోపలను సారంగధరుని । ఒకసిద్ధుడదిజూచి దగ్గరకువచ్చి । హర
హరాయిదిమేమి యాశ్చర్యమనుచు । కాళ్ళుచేతులు గలపె నామునీం
ద్రుండు । యెప్పటిరూపముచు యేర్పాటుజేసి । తప్పక యతివేష ధారు
లైరపుడు । మెప్పుగా రత్నాంగిమేడకరుదెంచి । పద్రసోపాన్నములు వ
దుపాయముగను । నడ్డించెరత్నాంగి వనుసతోడుతను । సారంగధరుని
పై ప్రేమమీరగను । తల్లిదండ్రులభ్రాంతి దనివిదీర్చుకుని । చనుదెంచె
సారంగధరుడు మునివెంట । సారంగధరునిపై యానందమలర । పద్య
ములు జేసితిని సజ్జనులుబాగద । పదిమందిబాలురీపద్యములు బాడ । వి
న్నవారికిగలుగునిహపరముసుఖము । గన్నవారికినెల్లగలుగుభాగ్యములు ।
బాలురకోర్కెదీర్పుటకూహజేసి । ఫలహారములుదెచ్చిబాలురకునిచ్చి ।
ఘనమైన కట్నంబుగురువులకునిచ్చి । పంపించగోరితిమి ప్రియభక్తులార ।
కరుణతో శ్రీకాకినాడపురమందు । వసుధలోపల యద్ల వంశంబునందు
మహాలక్ష్మిపుణ్యగర్భమునందుబుట్టి । రామదాసను కవి రంజిల్లెభువిలో
అవనిమంతన వెంకటాచార్యకృపను ॥ జయావిజైభవ దిగ్విజైభవ ॥

*

సంపూర్ణము.

బాలకృష్ణుడు.

యడ్ల రామదాసు.

—✻ శ్రీసద్గురు చరణారవిందాయనమః ✻—

సుజ్ఞానచంద్రిక ద్వితీయభాగము.

శ్రీయడ్ల రామదాసుగారి శిష్యవర్గము.

ఈమాయాప్రపంచంబున । కొందరజ్ఞానులు అనేక దుష్కృతంబులుచేసి । దుర్దశను నరక కూపంబులం బడుదురని । సజ్జనులవలన । నెరింగి వెరపుగలిగి । పెంచుపదుగురు శిష్యులామొక్క చక్కటించేరి । సెద్దియుండిరీవరకు । భక్తివైరాగ్య పరాయణులున్ను । శ్రీమద్వేదాంతప్రవర్తకులున్ను। ఆయిన శ్రీయడ్ల రామయాఖ్యుని । చరణసరసిజంబుల కొరగి॥ ౧॥ ధర్మార్థకామమోక్షంబులలో । మిగుల శ్రేష్ఠమెంది॥ ౨॥ మనుజాలకు సౌఖ్యానందమేది॥ ౩॥ దశవిధనాదములను । మావంటి మహాత్ముల । మెట్లు వినసేతుగాము॥ ౪॥ ఆత్మారాముని రాకపోకలేవి॥ ౫॥ పరమాత్మదేహధారి యేదుండు । చోటెయ్యది । అని ఇవ్విధంబున నడుగగా । యామహాత్ముండు మా

యందు । పరమదయాళులై । ఇట్లనిరి । మీప్రశ్నంబుల కుత్తరంబులు । నాకుందోచిన రీతింజెప్పెద । శ్రద్ధాశక్తులై వినుండు॥ ౧॥ ధర్మార్థకామమోక్షంబులలో। మోక్షమే శ్రేష్టంబు । ౨॥ మనుజులకు నాదబ్రహ్మానుసంధానమే సుఖానందంబు॥ ౩॥ దశవిధనాదములను రేచకమునులేపి। వినవచ్చును॥ ౪॥ ఆత్మారాముని రాకపోకలు । ప్రణవాక్షరద్వయమే॥ ౫॥ పరమాత్మచక్షుయుగమందు । ఆపోజ్యోతిస్వరూపుండై । యున్నవాడనిదెల్పి । రాజయోగమార్గమున । అష్టాక్షరీమంత్రం బుపదేశింపగా । ఆనందభరితాంతరంగులమై । ఏతద్భక్తిమార్గంబు విడువక । గురుకటాక్షంబున మేము చెప్పిన కీర్తనలలో । మూడేసికీర్తనలు ముద్రింపించి । ప్రకటించినారము.

ఇట్లు శ్రీయడ్ల రామదాసుగారి శిష్యవర్గము.

శ్రీయడ్ల రామగురుచరణారవిందాయనమః.

గురుప్రార్థన పంచరత్నములు.

కం॥ శ్రీమద్గుణయడ్లముకుల । ధాముండగు రామయాఖ్య । యామహాత్మునినే । నీమముతో దలతునిప్పుడు । కామితఫలమోక్షపదవి । గలుగుటకొరకై॥ ౧॥

కం॥ గురువేతల్లియు దండ్రియు । గురువే పరమాత్మడనియు। గుర్తెరింగి। ధరలో వరరామార్యుల । చరణములకు శిరము జేర్చి । శరణనియంటిన్॥ ౨॥

కం॥ ఆచార్యుల చరణములకు । వాసిగనాశిరముమొగ్గి । వరమిమ్మనుచున్ । దోసిలియిడి ప్రార్థించెద । భాసురముగ యడ్లరామ దేశికులకునే॥ ౩॥

సీ॥ ధరణిలోపలయడ్లవరరామ గురుమూర్తి చరణములకు । శరణుశరణుశరణు। దయలోనుమెంచిన తల్లిదండ్రులపాద పద్మములకు శరణుశరణుశరణు । అఖిలవిద్యలకెల్ల ఆదిగురుడైనట్టి । ఆదిగణపతికిపుడు శరణుశరణు । ఆదిశేషపురాణి యంబుజనేత్రికి । అమదివంబులకు శరణుశరణుశరణు । శరణు శ్రీరాజయోగులకు శరణుశరణు । శరణు సుగుణాధికారులకు శరణుశరణు। శరణు వేదాంతవేద్యులకు శరణుశరణు । శరణు శ్రీవరమునకు శరణుశరణు॥ ౪॥

కం॥ శ్రీమద్గురురామాయని । మోసర్గున యద్దరామస్వామిని మదిలో । నే సర్వ కాలమందున । భాసురముగదలచి రామభజనముసల్పెన్॥

—* శిష్యుడు, బూన అప్పలదాసు. *—

కం॥ గురుబోధామృతసారము । మరువక సద్భక్తి యెంచినట్టి । మహాత్ముల కెల్లన్ । స్థిరతరముగ గురువర్యులు । పరతెరవును జూపి మంచిపదవు లొసంగున్ ।

—* బిలహరి రాగం- ఆట *—

౩౯॥ కీర్తన॥ ఎంతో మరుగైయున్నదీ । సద్గురుబోధ । చింతలేమియులేదట । అంతరంతరనియించుటకు । దనియంతు దెలియదు కొంతమందికి । సంతతమునద్గురుని పాదము । చెంతజేరిన । అంతరాత్ములు॥ ఎంతో॥ ౧॥ చూడవేడుకైయున్నదీ । తత్వజ్ఞులు । జోడుబాయకయున్నదీ । వేడుకతో నీజాడదెలియక । మూఢులకు యిందరూఢిగానిది । చూడుమని మదిదీక్షజేసి వాడితే । మహావేదుకానది॥ యెంతో॥ ౨॥ సందిదండిగయున్నదీ । రాగముగొంటే । కుండలాగ్రమునున్నదీ । దండిగాదుర్విషయములు తా । చెండిఖండన । జేసిసద్గురు । అండజేరిన వారిచెంతను । నిండువెలుగై పండియున్నది॥ ఎంతో॥ ౩॥ చెప్పచోద్యమైయున్నదీ । సద్గురుబోధ । యొప్పగు మరుపానిదీ । అప్పుడిప్పుడనక మది । గుదప్పకని । యోగొప్పపదవిని । ఒప్పగాశ్వాసమందున । తప్పకను వీక్షించవలెను॥ యంతో॥ ౪॥ కాశీగాంచి భద్రరామా । సద్గురుహృదయ । దేశమందునయున్నాడే । ఆశతోనమ్మినవారికి । దోషములు యెడబాపెడును యని । వాసిమీరగబూన అప్పలదాసునకు । వారిదారిజూపుచు॥ యంతో మరుగైయున్నదీ॥

కం॥ రామారఘుకులసోమా యనుచును । ప్రేమతో నన్నరక్షించుమంటి నీమహిమ తోడన్ । దామోదరనను బ్రోచుట । నీమనసికకయుగదేమి । నీరజనాభా॥

—* యదుకుల కాంభోదిరాగం- అటతాళం *—

౪౦॥ కీర్తన॥ రామారామరామా । రామారఘుకులసోమా । రక్షించుమా లక్ష్మీశ । రామరామయనుచునిను । వేమారుబిలచిన పలుకవైతివి । కామితార్థములొసగినను । కరుణించుమా । కరిరాజవరద॥ రామ॥ ౧॥ యెంతోనినువేడినా । సుంతైన దయరాదు । పంతామునను బ్రోవనూ । చింతలన్నియుదీర్చుటకు । బలవంతుడవు నీవను

చు । నేనిచింతజేరదననుచునీపై । భ్రాంతిగల్గెనురామచంద్ర॥ రామా॥ ౨॥ అలనా డుపెండ్లిపటి । పాకృష్ణయును బిలువ । వలువలొసగినరీతిగా । యిలనునిను నెరనమ్మి యుంటిని । యిప్పుడు రాకున్నావదేలను । సలలితముగనన్నుబ్రోవను । నవునయమిదికో రామచంద్ర॥ రామా॥ ౩॥ అత్రయంబుధిలోను । మత్స్యావతారమై । దుష్ట్యసోమ కునిద్రుంచి । సత్యముగాకత్తుసేసి । తెచ్చివేదవబ్రహ్మకిచ్చిన । పక్షివాహన నీదు నామము । ఇకిలోన్మరియి చుచుంటి॥ రామా॥ ౪॥ అవనియందున యక్షరామస్వా మిగురునీ । ఆశ్రయించినందుకూ । నవనితంబైనట్టిమనగుణో । శ్రవణాగధమ్ములం దనూకు । భువనరక్షక నీదునామము । మనమునను స్మరియించమనిరి॥ రామా॥ ౫॥ ధ్యానయోగమున । అప్పాలదాసుని । నాచిరమే పరమి । దాసదాసులలోనునే నొక । దాసుడయ్యుండేటిరిని । మోహనమూ ... । జాలిబ్రోవవె రామచంద్ర॥ రామా రామ రామ॥

క॥ దేవాదివాదనుసుమి । గోవిందరమే యమునటి । భావజజనకా । నీనామావైపము । రావా నావెతలుదీర్ప । రమ్యముతోడన్॥

—* మోహనరాగం- ఆదితాళం *—

౪౧॥ కీర్తన॥ దేవానన్నుబ్రోవవేమిరా । యేమ్రోవగానకున్నానురా । దేవా నేనునీవాడగాళ్ళరాని । భావమందునీ । భజనచేయనచ్చిన॥ దేవా॥ ౧॥ సహానిన్నుగోల చితినిరా । నీవ్యాదాయాను కరుగదేమిరా । ముదాముతో నీమధురనామము । అ డేపియని । సదాభజించితి॥ దేవా॥ ౨॥ నీపాదమేనమ్మితినిరా । నా ఆపదలెడబా పవేమిర । కోపముచేవతి శాపమునను పెద్ద । పాషాణమైన పల్య । ఆపాదవీచ్చి న॥ దేవా॥ ౩॥ చాలానిన్నుబాగడవింటిరా । నీపాలాబడి బ్రతిమాలితిర । ఈలానన్ను యమకాలాకింకరూ ల। పాలుజేయనీకు । మేలానీలవర్ణా॥ దేవా॥ ౪॥ మరిమరీ వే డితినిరా । నాయొగ్గాలింపకున్నావుర । కరుణతో బూనప్పాలదాసుని । దరిజేర్చు శ్రీ హరినమ్మితిని॥ దేవానిను॥

—* శిష్యుండగు. చుట్టూరి నారాయణదాసు. *—

కం॥ యిన్నివిధంబులవేడిన । కన్నులతోజూడవేమి కనకాంబరనీ । సన్నిధిని జేర్చు । నన్నుతిజేసితినియిప్పుడు జానకీరమణా॥

—* నాదనామక్రియ రాగము- ఆది తాళము *—

౪౨॥ కీర్తన॥ యెన్నివిధములను । వేడినగానీ । దయరాదయ్యయోరామా । నాఘోరపాపములు । దారదోల । నీదేభారము । రఘురామా॥ యెన్ని॥ ౧॥ రామ రామునీనామము । బాగడను ఎంతవాడ శ్రీరామ । కామజనక నీకోమలిరూపము । కన్నులజూపుమిరామ॥ యెన్ని॥ ౨॥ చాలుచాలునాపైనికత । నీకేలనోయి శ్రీరామ। నీరజాక్షునీపాదపద్మములు । నానమ్మితి శ్రీరామ॥ యెన్ని॥ ౩॥ తల్లిదండ్రిగురుదైవమునీవని కొల్లగనమ్మితిరామా । నల్లనయ్యనగుమోముజూపినను । చల్లగనేలుమిరామా॥ యెన్ని॥ ౪॥ భూమిలో శ్రీయడ్లరామ । సద్గురుకృపగల్గెనురామా । తారకమంత్రప్రభావముచే । నిసుదలచమనెను శ్రీరామా॥ యెన్ని॥ ౫॥ [illegible]వగమడవని మరిమరి వేడితి । ఆరుడెంచుము శ్రీరామ। ధరలోచిట్టురి నారాయణ। దాసునిబ్రోవుము శ్రీరామా॥ యెన్ని॥

కం॥ నారాయణనేనమ్మితి । నేరములనుదారదోలు । నారదలోలా । కోరితివరమిచ్చెదవని । పారాయణ జేయుచుంటి । పరమాత్మహరీ॥

—* నాదనామక్రియ రాగము- ఆదితాళము *—

౪౩॥ కీర్తన॥ నారాయణనారాయణ యనుచును । కోరిభజించవె మనస । దారిద్ర్యములను । దూరముజేసె । నీరజాక్షుడే మనస॥ నారా॥ ౧॥ మర్మముదెలియక । మాయకులోబడి । కర్మనొందకే మనస । చర్మపుతిత్తిది । శాశ్వతమా । గురుధర్మమిదునకే మనస॥ నారా॥ ౨॥ మతభేదంబులుమాని । సద్గురుని । హితవుగనమ్మవె మనస । గతియేశ్రేయఃపతియనివతతము । మతిగలిగుండవె మనస॥ నారా॥ ౩॥ ధరలోయడ్లరామయాఖ్యగురు । చరణమునమ్మవె మనస । అరమరలేకను । కరుణజూచి । పరతెరవుజూపునే మనస॥ నారా॥ ౪॥ పెద్దలుదెల్పిన । సుద్దులువినుకొని । బుద్ధిగనుండవె మనస । ముద్దుగచిట్టురి నారాయణ । దాసుని । బోధనువిను మనస॥ నారా॥

కం॥ గతిజూపేదారవని । నామదిలోనతతమును । సీతాపతియనియుంటిని । సుతునివలెజూచియిప్పుడు । హితమతితో బ్రోవవయ్య । శ్రితజనపోషా॥

—* నాదనామక్రియ రాగము- ఆదితాళము *—

౪౪॥ కీర్తన॥ యంతవేడినా చింత దీర్చవు । కాంతజనక శ్రీరామ । కాం

తమూర్తినవని । భ్రాంతినొందితిని । పంతమేలగుణధామ॥ యంత॥ ౧॥ మందరగిరిధరసుందరవిగ్రహా । మదనజనక శ్రీరామా । పొందుగ మీపాదాబ్జములకు । నావందనముల్యారామా॥ యంత॥ ౨॥ వెనకజేసినటువంటినేరములు । యెంచకు శ్రీరఘురామా । కన్నసుతునివలెనన్ను బ్రోచి । నను కన్నులజూడవె రామ॥ యంత॥ ౩॥ చిక్కుబంధములాబడద్రోయకనను । చక్కగజూడవె రామ । దిక్కునీవెయని మ్రొక్కుచునుంటిని చక్కనయ్య శ్రీరామ॥ యంత॥ ౪॥ యిమ్మహిలోనను హింసలుసేయుట । సమ్మతేన శ్రీరామ । నెమ్మదిలోనీనామముదలచితి । రమ్మనిబిలువవె రామ॥ యంత॥ ౫॥ కరివరదుడనను కరుణజూడమని । శరణనివేడితి రామ । కరువుదీరగను వరములొసగి । నాశిరముననుంచవె రామ॥ యంత॥ ౬॥ దండిగా మయీభూమండలమున । నిండిన శ్రీరఘురామ । ఖండుగ నాహృత్కమలమందు । గూర్చుండగదే శ్రీరామ॥ యంత॥ ౭॥ దశరథనందన దశవిధవేషా । దశముఖమర్దన రామ । దోషములనుకడద్రోచినన్ను । నీదాసునిజేయవె రామా॥ యంత॥ ౮॥ ధరయందున శ్రీయల్లరామ గురువర్యుల కృపచే రామ । పరిపరివిధముల ప్రార్థనజేసితి మరువక బ్రోవవె రామ॥ యంత॥ ౯॥ వాసిగాను శ్రీకాశినాథపుర । వాసబ్రోవుమా రామా । భాసురముగ చిట్టూరి నారాయణ । దాసునేలు జయరామా॥ యంతవేడిన॥

—* శిష్యుడు చిత్తనాల కొండయ్యదాసు. *—

౪౪॥ పంతమటర శ్రీయఃపతి । యంతనిబ్రతిమాలుకుందు । యీమతియంమఱ । సంతతముగనిమనమ్మితి । చెంతకునను జేరదీసి । దయ్యనబ్రోవు॥

—* బిళహరిరాగం- ఆటతాళం *—

౪౫॥ కీర్తన॥ పంతామేలమనాపై । దంతీరక్షకధరలో । దాశరథి దయజూడర । పతితపావన నిన్నేబ్రతిమాలినా గతి జూపవేమి । సతతమును మదియందునమ్మితి వెతలుదీర్చవె హితముమీరగ॥ పంత॥ ౧॥ మాధవయని నిను నే ప్రార్థనజేసిన । హృదయాముకరుగాదేర । వేదవేద్యుడ నన్నువిడరిజేర్చి ఆదరించెదవు యని । పాదయుగళములకును మ్రొక్కితి ముదముతో శ్రీరాధలోలా॥ పంత॥ ౨॥ కేశవబ్రోవుమని । దోసిలొగ్గితి నన్ను మోసముగాయకురా । శాశ్వతంబనినిన్నువేడితి ।

గాచిదీర్చియు శ్రీనివాస । వాసిగాభవ పాశములు తెగగోసివేయవె శేషశయన॥ పంత॥ ౩॥ సారసాక్షునివనే । కోరియుంటిని । నామొరాలకించవదేమిరా । నీరజాక్షుడనిన్నునమ్మితిరి నేరములు రెంచకురనాపై । దారవునీవని నమ్మినందుకు తెరవుజూపుము ఉరగశయన॥ పంత॥ ౪॥ నాపాలిదైవమని । నీపాలబడియుంటి । గోపాదుగోపాలక । చపలచిత్తుని నాపములెన్నక కృపముగాకృపజూచివేగరా । అపరమితముగ వరములొసగి ఆపదలుకడతేర్చు శ్రీపతి॥ పంత॥ ౫॥ మండలాధీశ । నీఅండచేర్చియునన్ను । దండిగదయజూడరా । నిందుగా నాబందతనములు పొందుగాఖండించెదవుయని । దండిగాయీపుడమిలో శ్రీయడ్లరామాహ్వయుడుదల్చె॥ పంత॥ ౬॥ భక్తానీతమవు । విముక్తిజేసెదవాని । శక్తిలోలదివేడితి । భక్తితోవిత్తనాల కొండయ రక్తిగా మిమ్ముదలచుచుండెదను । ముక్తిజేరయుక్తిదెల్పి పాహిపరచపైభక్తపాలా॥ పంతములను॥

కం॥ దశరథనందనయిపుడీ । వసుధలాదరిజేర్చవేమి । దశముఖహరణా । దశవిధములనుతియించిన । దయరాదేమయ్యనీకు । దానవహారీ॥

—* జంఝూటిరాగం- అటతాళం *—

౪౬॥ కీర్తన॥ దశరథనందన । దశముఖమర్దన । పశుపతివినుతనను । వసుధలోబ్రోవవేర॥ దశ॥ ౧॥ పరిపరివిధముల । శరణనిఅంటినిను । అరమరలేకనీవు నామొరవినకున్నావెర॥ దశ॥ ౨॥ రాక్షససంహార । రక్షణకాయవెర । పక్షివాహననాదు । దీక్షయుదీర్చవెర॥ దశ॥ ౩॥ మదనగోపాలనీదు । హృదయముకరుగాదేమి । ననాలోలుడవని ప్రార్థనచేసితిని॥ దశ॥ ౪॥ కరిరాజపోషణ । దరిజూపవేమిర । కోరికలావగీనను । నీపదమునజేర్చవెర॥ దశ॥ ౫॥ తల్లివినీవెసా । తండ్రివినీవెయని । యుల్లములోననిన్ను చల్లగనమ్మితిని॥ దశ॥ ౬॥ ధరణిలోయడ్లరామ । శ్రీగురువులసన్నిధిచేరి । నీరజనాథునిన్ను । నేకోరితేవేడితి॥ దశ॥ ౭॥ శాంతముచేరాదీసి । చింతలుమాన్పవెర । నతతము విత్తనాల । కొండయదాసపాల॥ దశ॥

గీ॥ ఇనకులాధార । నీకెందుబోతివిపుడు । రెండుజూచిన ఇహమందు దిక్కెవరు లేరు । ఇందుకారణమయ్య నామొరయాలకించి । అందముగబ్రోవు అతిమధ్యాంతరహిత॥

—* శుద్ధసావేరి రాగం - ఆదితాళం *—

౪౮॥ కీర్తన॥ ఇందు రారగోవింద । నాహృన్మందిరంబునకు । పొందుగామీ పాదములకును । వందనంబంటినిగదర । సుందరాంగ । నందబాల॥ ఇందు॥ ౧॥ పన్నగముపైనున్నదిన్నికృష్ణ । నిన్ను నమ్మితిరా । ఎన్నోవిధముల నన్నుతించిన । విన్నపం బాలించవేమి । కన్నాతండ్రిననున్ బ్రోవ॥ ఇందు॥ ౨॥ నీరజాక్ష నాసేరకుంచకు । దారి జూపరా । కూరిమితో నేను । కోరివేడితి । శౌరీ రాయ । కూరగాదు । రారానన్నేలుకోర॥ ఇందు॥ ౩॥ యంతనేనుతియించినా । కాసింతదయరాదా । సంతతంబున నిన్ననమ్మితి । శాంతుజనక । నీదాసుని । చెంతజేర్చు పంతమేల॥ ఇందు॥ ౪॥ రేయేళను । వేసారితినినను । నీవెబ్రోతువనీ । దేవదేవ గావుమనుచును । భావమందున । నిన్నునిను । సేవజేయుచుంటిగదరా॥ ఇందు॥ ౫॥ రారనేశరణంటినీ శ్రీరామచంద్రహరీ । భారములకు । యాధారుశత్రుయుగ । ధరణిలో శ్రీయద్దరామ । గురువరులెరిగించినందూకు॥ ఇందు॥ ౬॥ భాసురంబుగ దాశరథ । నాగాశదీర్చ్వర । వాసిగానిత్తనాలకొండయ్య । దాసునిభవపాశమూలు । గోసివేయ శ్రీనివాస॥ ఇందురార॥

—* శిష్యుడు తిరువేంకటదాసు *—

౫౦॥ రారారఘువంశోత్తమ । రారా నాకోర్కెదీర్చి । రక్షించుటకును । చేరిమీసన్నిధానమునకు । నిరతముభజించుచుంటి । నీరజనాభా॥

—* హిందూస్తానీకాపీ రాగం - ఆదితాళం *—

౪౯॥ కీర్తన॥ రామహరిరామసీత । రామాబ్రోవర । పరంధామవేగ । నామొరాలకించవేమిర॥ రామ॥ ౧॥ శాంతజపోషణ । నమునీఅండశేర్వర । పుండరీకాక్షుండనాలో । నిండియుండర॥ రామ॥ ౨॥ పాతకుడను నాతోనీమాట । సంతాపమేలరా । చిదంతివరదవేగరా । నాచింతదీర్చర॥ రామ॥ ౩॥ మాధవగోవిందకృష్ణ । పాదమేలర । పాద్రూపనాదరాశనాదు । బాధదీర్చర॥ రామ॥ ౪॥ పరమపురుషవరదసన్మునీ । దరిశేర్చర । అరమరపేయాక నాదు । కోర్కెదీర్చర॥ రామ॥ ౫॥ ధరణిలో శ్రీయద్దరామయాభ్య । కరుణతో । మమునకమ్మరియించితి । శ్రీమాధవబ్రోవు॥ రామ॥ ౬॥ వాసిగనవభక్తజనుల । బ్రోచినదేవా । దోసిలొగ్గిన । తిరువేంకట । దాసునేలుమా॥ రామా॥

గీ॥ నీలవర్ణ నీదుపాలబడియుంటిని । నీళ్ళకుంచునన్నుపాలముంచు । పాలనశా యర । బాలగోపాలనేచాల నమ్మియుంటి రాధలోలా॥

—* శుద్ధకాంభోజి రాగం- ఆటతాళం *—

౪౯॥ కీర్తన॥ పాలించరాభక్తపాలా । యీజాలామేలను । శ్రీవేణుగోపాలా॥ పాలిం॥ ౧॥ శ్రీరామచంద్రుడవై । నీరజనయనా । సరసజాత్రకులేంద్ర । నను యేమీదేరా॥ పాలిం॥ ౨॥ కరినిగాచినరీతిగావరదేవ । కరుణించేదొరవానీ నెర నమ్మినారా॥ పాలిం॥ ౩॥ పేదామాచేలూని । పూవారఅటుకూలు । మోదాముతో గొన్న । మాధావ రారా॥ పాలిం॥ ౪॥ మందరధరనీదు । సుందరపదములు । పొం గముదినిల్పి । పూజించెదమరా॥ పాలిం॥ ౫॥ ఆశతోనిను వేడి । దోసిలొగ్గితిరా । మోసబుచ్చకు । జగన్మోహనాకార॥ పాలిం॥ ౬॥ రాతినాతిగజేసి । ఖ్యాతినొందిన సీతా । పతినీవేగతియౌని । మదినమ్మినారా॥ పాలిం॥ ౭॥ ధరణిలోపలభద్ర । వర రామాగురుమూర్తి । చెరగాములనునమ్మి । నెరగజేసితిరా॥ పాలిం॥ ౮॥ వర మూగజేరు వేంకటదాసపోషా । సురులబ్రోచిన । పరమపురుషవీరా॥ పాలించరా॥

కం॥ రారానామొరవిని । కరుణించర కరుణాలవాల । తారకనామా । రారాప రాకుసేయక । రారావరమిచ్చుటకును । రారారామా॥

—* మాయామాళవ గౌళరాగం- ఆదితాళం *—

౫౦॥ కీర్తన॥ రారాశ్రీరమణా । నన్నుకరుణించు । రిపుహరణా । హరిహరి॥ రారా॥ ౧॥ పరమపూరుషునన్ను । నిరనమ్మియున్నాను । అరమరసేయాబోకు । ఆదరించర శ్రీధర॥ రారా॥ ౨॥ పన్నగశయననాదు । విన్నపమాలకించి । కన్నడ సేయకు । పిన్నానుమన్నించరాను॥ రారా॥ ౩॥ నీరాజనయననాదు । భారము నీదేగా దా । నేరములెంచుట । మేరగాదురవారి॥ రారా॥ ౪॥ దశరథనందన । దశముఖభంజ హర । శశిధరనుత నీకు । శరణంటినీవేగా॥ రారా॥ ౫॥ అపద్బాంధవనాదు పాపము లామపాపి । కోపాము సేయాక । శ్రీపాతివన్నెలు॥ రారా॥ ౬॥ సంకటహరణనాదు । శంకలన్నియుతీర్చి । పొంకాముతోనానుని । అంకమందునజేర్చు॥ రారా॥ ౭॥ జా లాము సేయానీకు । మేలుగాదు రామ । నీపాలబడితినన్ను । మేలుశ్రీవేణుగోపాల॥

రారా॥ ౮॥ భాసురమాగయజ్ఞ రాజుదేశాకులాచే । దోషిలొగ్గతి । జగధీశా । నను బ్రోవ॥ రారా॥ ౯॥ ధరణిలో జీరు వేంకటదాసుని మోరవీని । విరవీరవరములొసంగుటాకు॥ రారా శ్రీరమణా॥

—* శిష్యుడు కంఠ అప్పలదాసు *—

కం॥ రారా రఘుకులచంద్రా । రారా క్షీరాబ్ధిశయన । రణజయహారా। కోరితినిను మది మరువక । సిరసుడను నన్ను బ్రోవు । నీరజనయనా॥

—* ముఖారిరాగము- అటతాళము *—

౫౧॥ కీర్తన॥ పరమపురుష వేగరార । నన్ను కరుణించ దయరాదా వీరా। సురసంరక్షణ నేరమేర । నన్నుదరి జేర్చకున్నావదేమి । శరణాయని నీమరుగు జొచ్చితి అరమరలు జూడకుమి వేగమె । వరములొసగవె కరుణ బుద్ధిగా దొరవు నీవని నమ్మి యుందును॥ పర॥ ౧॥ మునియాగమును గాచినావు । తాటకిని బట్టి దునిమాడినావు । వనపాలానము జేసినావు । నన్ను విడనాడి పోరకున్నావు । అనయముగ నీపాదపద్మము। వినయమలరగ సన్నుతింతును । ఘనముగ రక్షించకుంటె దీనజనరక్షకుడ వందును॥ పర॥ ౨॥ మత్స్యావతారమైనావు । కచ్ఛజేసి శారధి జొచ్చినావు । ముచ్చసోమాసిబట్టినావు । పొట్టచీరి వేదములు గొన్నావు । యీక్షణంబున నన్ను నీదయ జూచెదావని చాలనమ్మి యుంటినీ చుడని విడనాడితే నను గాచిబ్రోచేవారు దెవరు। పర॥ ౩॥ మందారధర నిబలిమినాను । భక్తబృందాళ్ళ పజూడుమన్నాను । యెందు నినుగానకాను । హృదయమందు వేనట వెంచినాను । వేదవేద్యుడ నీదు నామము మోదమొందుచు సర్వకాలము । పాడుకొని ధ్యానింతు నాపై వాదమేలను రాఘవలోలా॥ పర॥ ౪॥ నిన్నూ గానకనూ యున్నాను। భువిలో యెన్నిజన్మములెత్తినానో। కన్నతండ్రివి నీవైనావు। నన్ను మన్నించి దయనేలుమికను । పన్నగాధిపశయన యికనిను నమ్మితిని నాదైవమనుచును । కన్న డాసేయంగ తగదు విన్నపంబాలించు శ్రీహరి॥ పర॥ ౫॥ రాక్షసాంతక వేగరార । జగద్రక్షక । యికతాళలేరా । పక్షమువ్వరు లేరు రామ । నీవే పక్షమై రక్షించుమీ ప్రేమ । సూక్ష్మక్షేత్రమందిర నాకు నీవై దీక్షబూనెను మోసబుచ్చకు । యీక్షితిలో శ్రీయజ్ఞరామస్వామి సద్గురుమూర్తి సాక్షిగ॥ పర॥ ౬॥ దోషములనుకడద్రోచి నన్ను। బ్రోచేదవని దీక్షజేసి । దానవోపగనబిరుదు జూచి। భువిలో మానుగాండ్లను యెడబాసి। వాసిగా రేవ

ర్లపేట నివాసుడగు శ్రీకంటా అప్పలదాసు నేలెదవనుచు చాలాదోసిలొగ్గితి గాశినే
యకు॥ పరమపూరుష॥

కం॥ భజమానవ రామానుజ । భజమానన గురునిచరణరజమును నిరతం । భవభ
యదోషంహారణం । నిజముగ ఆనందపదవి నీలోతెలియన్॥

—* యదుకులకాంభోజి రాగము, ఆది తాళము *—

౫౨॥ కీర్తన॥ హరినారాయణ యనుచును । శ్రీహరి స్మరణ సేయవలెనే మ
నస । స్థిరమతితో సద్గురుని పదంబులు మరువక భజియించవె మనసా॥ హరి॥ ౧॥ దు
ర్గుణములయందు దూరాకుముసే । వాగమపదవి గనవే మనసా । కరములు వంకర
బోకముసూ । సద్గురువరులకు మొక్కవె మనస॥ హరి॥ ౨॥ కన్నులు మబ్బులు
బట్టకమునుపే । పన్నగశయనుని గనుమనస । ఎన్నతరముగానట్టి యముని దండనలో బ
డి చెడకేమనస॥ హరి॥ ౩॥ మందముచెవులకు గప్పకమునుపే । ఇందిరరమణుని కథ
వినుమనస । నిందలువిని చెడిపోకమునుపె । గోవిందాయని బల్కవె మనస॥ హరి॥ ౪॥
దంతపుపట్టులు దప్పకమునుపే । దంతివరదయని పిలుమనస । వింతలుగలపరకాంతలు
వలవడి గంతులువేయక ఓమనస॥ హరి॥ ౫॥ నోరు వణకి దంతములూడిన పెదవి
మిదలచగలవే మనస । సారమైన గురుమంత్రము ముందే సారెకు జపియించవె ము
నస॥ హరి॥ ౬॥ దాసిగ యడ్లరామయాఖ్య సద్గురుకృపగోరవె ఓమనస । వసుధలోకం
టా అప్పలదాసుని । మోసము సేయక ఓమనస॥ హరి॥

కం॥ ఇంద్రాది సురులెల్లను । పొందుగ రక్షించినట్టి చందముగా గో । విందుడ న
ను కృపజూడను । సందేహించేలరామ సద్గుణపోషా॥

—* నాదనామక్రియరాగం, ఆది తాళం *—

౫౩॥ కీర్తన॥ యింత రామయ్యా । శ్రీలక్ష్మీరమణా । యింత రామయ్యా ।
నారాయణదేవ । యింతురామయ్యా॥ హరియింతురమ్మి । నిను పొందుగ నమ్మితి సుందర
నాయక । సింధుశయన హరి మందరగిరిధర । మంకరదశ శ్రీరామచంద్రగోపాలా । వంద
నముగా మదిగోరి మొక్కితిని । ఎందుబోతివో దేవా । మొందెందు వెతకితినిరాజా । ఏ

దశుచేలుని వృాదర అటుకులు మోదముతోగని। ఆదరించి వాని బాధ మాన్పితివి దేవా। ఏదయ్యాదయా నామీద। ముందేమి జేసితినో గాథా అందుకె దయజూడవు నాథా। భూనాథా వాదా సాధులబ్రోవను రాథలోల వదపేవ జేసెదా॥ యింద॥ ౧॥ రామరామ శ్రీరామ। రంగగుణధామ। భూసురోద్ధామ। భక్తజనకామ। ఇనకులోద్ధామ। బ్రహ్మజనప్రియా। తారకానామా। దైత్యకులనామా। హతహతాస్థామా। వేదాంతవేద్య శ్రీరామా। భీమపరాక్రమ కామజనక మమ్మేలుమి సీతారామా। వాదిత్యవంశ శ్రీరామా। కమనీయగాత్ర రఘురామా। నమచిత్త సర్వగణ భామ। ఏమందును నాపూర్వఫలము మిమ్మేమనివేడిన నామొరవినవు శ్రీరమణహరీ॥ యిందు॥ ౨॥ అన్నన్నా నీకన్నదైవము ఎన్నలేముసుప్రసన్న మాధవ। కన్నతండ్రివని ఎన్నివిధంబుల నిన్ననమ్మితిని కన్నడశాయము। మున్నుకరిని సేలాగ్రన్న చందమున। కనుల జూడురామన్న అన్నిటికిని ఆధారుడ నీవని। సన్నుతించితిని పిన్నవాడనాకన్నపమి నవేమన్నా నిన్నెవుడు కందునోయన్నా సేనితరుల గొలుచుట సున్నా। నీనిజరూపు జూపగదవన్నా। మున్న అనేకులగాచినరీతిని నన్నుబ్రోవుర మన్నా వేగమే॥ యిందు॥ ౩॥ కటకటమును యామటిలదానవుని హటముపేయబల్ పటపటస్తంభంతటకున పగలగ చిటచిటమని మంటలు పొగలెగయుచు నిటలాక్షుడ నాల్దిశలు బెదరగ పటుతరముగ హిరణ్యకశపుని ఘటఘట రక్తంబులుగ్రోలిన హరి ఎటుజూచినలేదే త్రోవా। ఇటురావయ్యా ననుబ్రోవా। నీమటుమాయలకును ఎటువలెతాళుదు తటమట మేటికి తాటకిమర్దన ఇటునామొరవిని గావా। కెటుబోగలవయయో దేవా। నాటిదినామదికి పేవా। నాబోటిజనులబ్రోవావేసూటిగసద్గుణ యడ్లరామస్వామి నాటకథ రనీహటి దైవమించ్చోటనులేదు యని చాటజూచి నీచాటు జొచ్చితి॥ యిందు॥ ౪॥ దాసదాస తద్దాసదాసులకు దాసుడనంటిని మోసముచేయకు వాసుదేవనీ స్మరణకు విరతము గానిచెందె బహుదోషిలాగ్గితి వాసిగాను కేచలగాచుట పురవాసా। దశవిధవేషా గణగుణశేషా భవదోషహరణ శ్రీకంటా అప్పలదాస హృదయ నివాసా నారాయణలక్ష్మీవిలాసా బసవేంద్రమినుత సుప్రకాశా అసురసురలకందరి నేలినహరి వసుధలో నాదుర్దశలు బాపను॥ యిందు రావయ్యా॥

—* శిష్యుడు లోని అప్పలదాసు *—

కం॥ హరిహరియని ధరయందున। మురహరిమీస్మరణచేత గయదగదునక్రి। అరము రలేటికి జేసెవు। సరగున రక్షించరావె సద్గుణహాలా॥

—* నాదనామక్రియ రాగము, ఆట తాళము *—

౫౪॥ కీర్తన॥ దేవుడా బ్రహ్మదేవుడ। మహానుభావ। దేవుడ బ్రహ్మదేవుడ॥ దేవుడ నీదివ్యపావన పాదములు భావమునవిల్పి కేవలము నీసేవజేసితి సేవకునికీత్రో వజూపుమి। దేవు॥ ౧॥ బట్టితి నను బ్రోవమని దల పెట్టితి। బట్టితి ననుబ్రోవమనిదల పెట్టితి। యీసృష్టిలోనను రట్టుపేయక దిట్టముగ చేపట్టి బ్రోవుము గట్టిగా నను। దేవు॥ ౨॥ కోరితి రక్షించుమని చేసారితి। కోరితి రక్షించుమనిచేసారితి। నాఘోరకర్మముబాపదోలెదవనుచు నేనతిభక్తితో ప్రార్థించుచుంటిని। దేవు॥ ౩॥ కష్టమానను బ్రోవ నీకిది నష్టమా। కష్టమా ననుబ్రోవనీకిది నష్టమా యీసృష్టియేలిన కృష్ణదేవుడవనుచునమ్మితి యిష్టములు నెరవేర్పుదయతో॥ దేవు॥ ౪॥ వాదమా నేజేసినది యపరాధమా। వాదమా నేజేసినది యపరాధమా। యీబీదవిప్రుని మోదమలరగ ఆదరించితివేడనీదయ లేదునాపై॥ దేవు॥ ౫॥ వింటిని సద్గురునివలనిను గంటిని। వింటినిన సద్గురునివలనినుగంటిని। యీమంటిపై నీజంటగోరిన బోని అప్పలదాసు నిప్పుడు కంటజూడుమి॥ దేవుడ।

కం॥ మందరగిరిధరనినునే। పొందుగనెరనమ్మియుంటి సుందరనాథా। ముందుగ నినుభజియించెద। అందముగా నన్నుబ్రోవు ఇందిరరమణా॥

—* మోహన రాగం, ఆట తాళము *—

౫౫। కీర్తన॥ యెందుబోయెదవిందు రావయ్యా। శ్రీలక్ష్మీరమణా। పొందుగానన్నేలుకోవయ్యా। యెందుబోయెదవిందు రమ్మిక ఇందిరేశముకుందసజ్జన బృందములాదిగ వందనంబులు ముందుజేసెద పొందుపరుచుము॥ యెందు॥ ౧॥ బీదసాధులా ఆదరించిన యేదినీదయలేదుమాధవా। మోదమలరగ బీదవిప్రుని ఆదరించిన రాధలోలనాగాథదీర్చమ యేదలేదయ్యా। యీబీదవాని దరిద్రబాపను దారిలేదయ్యా। నీదారిదెలియక అఘమునై నేబాధపడితినయా। యేదారిజూపకదేమిసేరము దెల్పవేమయ్యా। సాధుబోధవినోద యిదియొక గాథగాదు నన్నాదరించవు। మోదములరగ నీనుపాదము లాదుకొంటిని బోధపర్చుమి॥ యెందు॥ ౨॥ అంచితముగ ప్రపంచమంత। సృజించినావనీ యెంచినామదిమంచుకొని భజియించెదను చనుదెంచిపరవంచితములాసగుమి। కొంచపరచుట మంచిగాదయ్యా। ప్రపంచమున నను పెంచకను తప్పించుకో

నకయ్య । పంచేంద్రియంబులు వంచకను చంచలుడనైతినయా । ఆపంచపాండవ సతి నిప్రోచినవాడవీవయ్యా । మంచివాడవనెంచినేను పొంచినీపంచగాస్తిని కొంచము లోనరిబుచ్చకను నాకొంచబుద్ధులుద్రుంచుమవనిలో। మొంద॥ ౩॥ పక్షివాహన లక్ష్మీ పతి యికకక్షయేలను బిక్షుకునిపై। రక్షకాయని దీక్షజేసితి పక్షపాతము సేయకను నీ కుక్షినిడివీక్షించవేమయ్య । నాపక్షమున నీలక్ష్యముంచిటు రావదేమయ్య। లక్ష్మణుని తోడుగా రాక్షసులశిక్షించినావయ్యా।ఆపక్షిరాజుకు మోక్షమిచ్చినప్రభువునీవయ్య। అ క్షయాకటాక్ష తక్షణమోక్షముసగుమి శిక్షసేయక। యీక్షితిని రక్షణంబాయనరక్ష కుడవయలక్ష్మీనాయక॥ మొంద॥ ౪॥ పతితపావన సతతము నిను మతినినమ్మితి హి తవుమిరగ । ఇతరచింతలుమాన్పినను సద్గతినిబ్రోవుము అతిత్వరితముగ । పాతకుల లోపాతకుడనయ్యా । నాఘాతకీర్చను ఖ్యాతినీకేచెల్లునోయయ్యా । యీభూతలంబు నపాతకులబరిమార్చినావయ్యా । సీతమ్మకొరకై కోతిగుంపులుగూర్చినావయ్యా । రా తినాతిగజేసి ఖ్యాతిలాఖ్యాతినొందిన సీతవల్లభ । ప్రీతితోమతియందునడిచెద పాతకం బులుద్రుంచి గావుము॥ మొంద ॥ ౫॥ ధరణిలో శ్రీయద్దరామా గురుకటాక్షము చే తనేను । మరుగునూరితి అరమరేలను కరుణజూచియు వరములొసగుమి। కరినిబ్రోచిన దొరవునీవయ్యా । కూర్మంబువై గిరినెత్తి సురులనుగాచినావయ్యా । యీక్రూరకర్మ నిపూర్వకృతములు ద్రుంచవేమయ్యా। నాకోరకొన్నకకోరికలు నెరవేర్చ రావయ్యా। న రసురవరపురవారాదులు తరిచర్దైరి నీకరుణ స్థిరముగ। క్రూరకర్ముడ కుటిలుడనునీసుత రచనాతరమాన శ్రీహరి॥ మొంద॥ ౬॥ వాసిగరేచర్ల పేటనివాసుడగు శ్రీబోని అప్పల దాసునేలుము । కేశవా సకుదోసిలొగ్గుచు కాచియుంటిని । గాసి దీర్చను రావదేమ య్యా । నేజేసినాకరుదోషముల్ కడద్రోసిబ్రోవుమయా । దశదిశల్ బ్రోచి వాసికె క్కినవాడవీవయ్యా । నేజేసినా యీపాత్రములు హరించవేమయ్యా । దాన దోషవి నాశనాపై లేశమాత్రము లేదు నీకృప । ఆశతోనెరనమ్మియుంటిని ఆశ్రయమున విశ్రాం తిమొసగుమి॥ మొంద॥

క౦॥ వుదమీశుడవని నినునే । కదుపేదుకతోడదలతు గడియ గడియకున్ । మా ధునినమక్రపజూడుమి । పొడిమి గానీదుసేవ నిరతము దలతున్॥

యదుకులకాంభోజి రాగం- అట తాళము *—

౫౬॥ కీర్తన॥ గరుడావాహనవరంధామ। నన్నుకరుణించరా శ్రీరామా। న రులబ్రోచేదారవునీవని స్మరణజేసెదవరమువుకువ। కరుణుదీగ్గవరములొసగి స్థిరము గాపరతెరవుజూపుమా॥ గరు॥ ౧॥ పతితపావన సీతారమణా। యింతాపంతామం దైత్యహరణా। అంతమూతీసనట్టి నాకరుచింతలన్నియుద్యంచుటకు। బలవంతుడావీ వనుచు నేనతిభక్తితో బ్రతిమాలుచుంటిని॥ గరు॥ ౨॥ దాసపోషణదివ్యలాసా। నాదోష మెంచకుమా విశ్వేశా। దశరూప పశుపతివినుత నినునేనాశ్రయించితివసుధలోపల। విశదముగ పంచబాలురను దుర్దశలుబాపుమి శేషశయన॥ గరు॥ ౩॥ కరుణదయాశాం తస్వభావ। కరుణనిరుమాలెడ బాపుమీదేవ। పడిబడిన నాచెడుగుణంబులువుడమిలోక షజేసుటకు। నాయొడయుడానీను గడియగడియకు మడివెడమ కడువేడ్కతో హరి॥ గరు॥ ౪॥ పన్నాగశయనా శ్రీరామా। నావిన్నపమువినుమా శ్రీరామా। కన్నతండ్రిని విన్నపదములు సన్నుతించెద ఏన్నోవిధముల మిన్నకుండుట మేరగాదా పన్నగరక్షక సన్నుతాంగుడ॥ గరు॥ ౫॥ తాపసావరగుణాభిరామా। ఓఆపద్బాంధవ రఘురామా। శేపశేషముసేమ యిలతాపములుబడిసేనోపజాలను ప్రాపుగోరిన దావుజేర్పుము కోపము ను పాపహరణా॥ గరు॥ ౬॥ దీనజనాదరణసిరా। యీదీనునిమొర వినవేర। అ మదివముబనిబాని యడ్ల రామయాఖ్యుని కరుణచేయుము। వినుతిచేసినబోని అప్పలదా సునికరుణమందుబ్రోవుము॥ గరుడావాహన॥

—* శిష్యుడం బోని గురయ్యదాసు *—

కం॥ పావనమగు సీతాభామ। భావమునందలచి యెప్పుడు సేవయొనర్తుగా। దివి తానుత నమర్త్రోవను। భవదోషవినాశ దైవరాయలావే॥

—* మోహన రాగం- అట తాళం *—

౫౭॥ కీర్తన॥ దేవదేవరావే। దివ్యప్రభావ బ్రోవరావే॥ దేవ॥ ౧॥ భావజజ నక శ్రీపావనపదములు భావమందునిల్పి సేవజేసితి॥ దేవ॥ ౨॥ కర్తవేలనాపై రక్షణా యనిరు నాపై। లక్ష్మలక్ష్మణ సహితుడవై। యాపతిమాపాపంకెక్కి రక్షించవు॥ దేవ॥ ౩॥ దారిజాపరావే। కరివరదవేలరావే। దారిద్ర్యము పరిహారము జేయను।

శైవశిఖామణి దయతో గావను॥ దేవ॥ ౪॥ స్థిరముగాను ధరనూ। మద్గురువరుల కరుణవలనూ। పరమపురుషు నాధారవని నమ్మితి అరమరలాయకు నరహరి వేగమె॥ దేవ॥ ౫॥ గాసిదీర్చుమంటి। నీదాసుడ మబ్రోవుమంటి। వాసిగ రేచర్లపేటపురములో। కేశవబోని గురయ్య నేలుటకు॥ దేవదేవ రావే॥

కం॥ రామానమయము బ్రోవను। కామునిగన్నయ్య నీదు నామమహిమనే। సామజవరద భజించిన। యేమాయెను నీకు క్షేమ ఇనకులధీశా॥

—* యదుకుల కాంభోజి రాగం- అట తాళం *—

ప॥ కీర్తన॥ సమయమిదురా రాఘవేంద్రా। ఇదియే సమయము నన్ను బ్రోవ శ్రీరామచంద్రా॥ సమ॥ ౧॥ దాసులా బ్రోచిన కేశవా నను నే। నాశించి వేడితి మోసబుచ్చకురా॥ సమ॥ ౨॥ మందారగిరిధార నందకుమారా। ఇందిర రమణ నాయందు పరాకా॥ సమ॥ ౩॥ మరిమారీ నీవే నా తెరవామకొంటిని। మారుబల్కవదేర క్షీరాబ్ధిశయన॥ సమ॥ ౪॥ పతితులను నీవే నాగతియని నమ్మితి। పతితపావన సీతాపతి నన్నేలితిలో॥ సమ॥ ౫॥ పిన్నవాడనటంచు ఎన్నోవిధంబుల। విన్నవించిన చేకొనకున్నావదేరా॥ సమ॥ ౬॥ పాపభారము చేత ఓపజాలకనేను। ప్రాపుగోరితి వేగ కాపాడరాదా॥ సమ॥ ౭॥ ధరణిలోపల యడ్ల రామయాఖ్య గురువరుల కరుణచేత। స్మరియించినారా॥ సమ॥ ౮॥ వాసిమీరగ బోని గూరయ్య దాసుని। భాసురంబుగ బ్రోవ వాసిలొగ్గితిరా॥ సమయము॥

కం॥ దశవిధవేష సురార్చిత। పసివాడను నన్ను బ్రోవు పశుపతినుత శ్రీ। దశరథనందన వేగమె। వసుధలో దుర్భరముగ బాపు వందనమంటిన్॥

—* నాదనామక్రియ రాగము- ఆది తాళము *—

ప॥ కీర్తన॥ దశరథ రాఘవ వసుమతిపతి పోషకబంధ వేష శ్రీరామా। పసితనముచె జేసిన దుర్దశలను వసుధలో బాపవె రామా॥ దశ॥ ౧॥ రామరామ ఓ రామ జనక సుతానాథుడు నమ్మితి రామా। ఓకోదండపాంగ నా కామిత కార్యములు భూమిలో తీర్చవె రామా॥ దశ॥ ౨॥ పాపహరణ గోపాలస్వామి నీప్రాపుగోరితిని రామా। అభ్రకాయ

కను కాపాడుము ఈపాపినిబ్రోవను రామా। దశ॥ ౩॥ నీలవర్ణ రాధలోల నిన్ను చాలగనమ్మితి రామా। నన్నేలకున్న ఈలాగు జేయకు మేలుగాదు గుణధామ॥ దశ॥ ౪॥ మోదమలర నిను ప్రార్థనజేసితి బాధపెట్టకురామా। వాదిమేల నీపాదములనమ్మితి ఆదరించు శ్రీరామా॥ దశ॥ ౫॥ ధరణిలోన శ్రీయఱ్ఱ రామగురుని కరుణవరుదవు రామా। స్థిరముగనీపదస్మరణజేసితి। వరములొసగు శ్రీరామా॥ దశ॥ ౬॥ వాసిగానురేపల్లెపేట నివాస బ్రోవు శ్రీరామా। భాసురముగను బ్రోవు మావయ్య దాసునేలు శ్రీరామా॥ దశరథ రాఘవ॥

—* శిష్యుడు మామిడి అప్పలదాసు *—

కం॥ యెంతని వేడుదు దయరా। సింతైనను కరుగరాయపంతము జేరా। చింతలు నెడబాపవని। పంతముతో వేడుచుంటి పన్నగశయనా॥

—* మాయామాళవగౌళ రాగం- ఆది తాళం *—

౬౦॥ కీర్తన॥ పంతమేలరా శ్రీకాంతాజనకసుతాకాంత। పంతమేలజేసెంతవాడ నా చింతదీర్చి నీచెంతనుజేర్చుము॥ పంత॥ ౧॥ కోపమేలరా శ్రీగోపాలస్వామినాపై। కోపమేలగోపాలబాలా। ఆపదదీర్చుము పాపహరణా॥ పంత॥ ౨॥ పేదవాడరా నాబాధ మాన్పరా। పేదవాడ నాబాధమాన్పరా మోదమునన్ను పాలించరా॥ పంత॥ ౩॥ రక్షించవేమిరా శ్రీపక్షివాహనా। రక్షించవేమి నాపక్షివాహనా। శిక్షయేలనుపేక్షలేదను॥ పంత॥ ౪॥ ఆశించియుంటిని మోసముగాదయా। ఆశించియుంటిని మోసముగాదయ వాసుదేవ నీదాసదాసుడను॥ పంత॥ ౫॥ స్థిరముగనన్ను బ్రోవుమా శ్రీయఱ్ఱ రామయాఖ్యుని స్థిరముగనన్నుబ్రోవుమా శ్రీయఱ్ఱరామయాఖ్యునికరుణచేత నిన్ను గంటిని॥ పంత॥ ౬॥ వాసిగరేపల్లెపేట నివాసుడా। దాసుడు మామిడి అప్పలదాసుని। మోసగింపకాయుము వాసుదేవహరి॥ పంతమేలరా॥

౬౧॥ నారాయణ నీనామము। పారాయణజేయుచుంటి వినయము ధరలో। స్థిరముగ కనను దర్శిజేర్చును। దారమై రక్షించవయ్యా శరణార్థి॥

—* హిందుస్థానికాఫి రాగం- ఆది తాళం *—

౬౧॥ కీర్తన॥ నారాయణ నీనామము నిరతము కోరీ భజింపుచుంటినీ । శ్రీరామారామ కోరిభజింపుచుంటినీ॥ నారా॥ ౧॥ సారాములేని సంసారసాగరమున యేదారిగానకయుంటినీ । నాపైకృపజూచి దారిజూపక యుంటివీ॥ నారా॥ ౨॥ క్రూరాగుణంబులుజేరకుండగా బారదోలి రక్షించుచుంటినీ । శ్రీరామ బారదోలి రక్షించుచుంటినీ॥ నారా॥ ౩॥ తప్పులెన్నకనన్ను వప్పగా కృపజూడమాయప్పా వేవేగరాగాదే। వప్పులకుప్పా అప్పా వేవేగరాగాదే॥ నారా॥ ౪॥ పలుమారునిన్నునే బ్రతిమాలి వేడిన చుల్కనజేయాకుమీ । శ్రీరామరామ చుల్కనజేయాకుమీ॥ నారా॥ ౫॥ రూఢిగ యల్లరామస్వామీ । సద్గురుకరుణాచే నీనామసేవాగంటినీ । శ్రీరామ రామా । నీనామసేవాగంటినీ ॥ నారా ॥ ౬ ॥ ధరణిలో మామిడి । అప్పాలదాసుని । కరుణాజూచి బ్రోవుమి । శ్రీరామరామా । కరుణాజూచి బ్రోవుమీ ॥ నారా ॥ ౭ ॥

క॥ నారదప్రహ్లాదమునుల । కూరిమిలో బ్రోచినట్టి । ధీరతపని నే । సారెకు నీనామంబును । కోరితిదరిజేర్చరావె । ధరసుర పోషా ॥

—* యదుకుల కాంభోజి రాగము-అటతాళం *—

౬౨॥ కీర్తన ॥ కోరితి రమ్మిక శ్రీరామా । నానేరము లెన్నక । బ్రోవురఘురామా ॥ కోరి ॥ ౧॥ సాధులాలోచిన । అవివేకుడవాని । మోదాముతోనన్నే । ఆమాకొన్నారా ॥ కోరి ॥ ౨ ॥ సనకాసనందా మునీంద్రాది సేవితా । ఘనముగనన్ను దరిజేర్చరా ॥ కోరి ॥ ౩ ॥ ఎంతో వేడిన । కాసింతైనా దయరాదు । దంతీవరద నాతో । పంతామేలనురా ॥ కోరి ॥ ౪ ॥ స్థిరముగ నివేదా । గారవాన నన్నుంతి । ఆరమారక యామా । వరభక్తపాలా ॥ కోరి ॥ ౫ ॥ ధరను సద్గురుమూర్తి । యల్లరామయాఖ్య । కరుణాన్విత నిముగుకూలిని ॥ కోరి ॥ ౬ ॥ వసుధాలో మామిడి । అప్పాలదాసుని । విశదాముగనుబ్రోవు । దశవిధవేషా ॥ కోరితి ॥ ౭ ॥

—* శిష్యుడు, కంచుమర్తి యల్లయ్యదాసు *—

కం॥ అనుదినము గురుపాదము । లనువదలక వేడినంత నానాభయముల్ । పోనులిమి వైచి శ్రీహరి । ధ్యానముగనవచ్చు నిత్య ఆనందముగన్ ॥

—* మొమకల కాంభోజిరాగము ఆదితాళం. *—

౬౩ ॥ కీర్తన ॥ ఆనందముగా వినరయ్యా । మీ ఆత్మలో ముక్తి నిగనరయ్యా ॥ ఘనముగ సద్గురు పదములు మనమున । వినయముల పాదించరయా ॥ ఆనం ॥ ౧ ॥ కుటిలమనుజులతో గూడి మీరు । కుటుమాయలోబడి చెడుకేలనయా । పటుతరమగ శ్రీరాముని దలచుచు । కుటిలగుణంబులు విడునరయా ॥ ఆనం ॥ ౨ ॥ సాధుసజ్జనుల సహవాసముచే । సద్గతిమార్గము గనరయ్యా । వాదభేదములు మాని శ్రీహరిని మేదినిపై ధ్యానించరయా ॥ ఆనం ॥ ౩ ॥ ధారుణిలో శ్రీయల్లరామగురు । కరుణగోరిమనకేలనయా । స్థిరముగా వైకుంఠపురమునకు । తెరవుజూపు నిదిగనరయ్యా ॥ ఆనం ॥ ౪ ॥ వాసిగామకంచుమతిగ యల్లయ । దాసపోషకుని గనరయ్యా । నీచగుణంబుల విడచి శ్రీహరిని । ఆశతో మతినుతియించరయా ॥ ఆనందము ॥ ౫ ॥

కం॥ పెక్కువిధంబులనిను । నెమ్మక్కువతో వేడుచుంటి । మరువకసరసరథంగ్రక్కున నను కృపజూడుమ । మ్రొక్కితిమీచరణములకు అక్కరతోడన్ ॥

—* నాదనామ క్రియరాగము-అటతాళం. *—

౬౪॥ కీర్తన ॥ దక్కిన వాడవయ్యా । శ్రీరామయ్యా । నాదిక్కుజూడగ రావయ్యా । మక్కువతో నిను । చక్కని పదములు । మ్రొక్కి వేడెద రావయ్యా । శ్రీరామయ్యా ॥ దక్కి ॥ ౧ ॥ యెంతో నేవేడితినయ్యా । శ్రీరామయ్యా । నాచింతబాపగ రావయ్యా । పంతాలతో నిన్నే । అంతరంగానునా । నమ్మింటి రావయ్యా శ్రీ । దంతిరక్షక బ్రోవుము ॥ దక్కి ॥ ౨ ॥ కోరి వేడితినయ్యా । శ్రీరామయ్యా । దూరానాడకుమయ్యా । సారామైనట్టి నీదు । తారకనామము । కోరి భజింతునయ్యా । కోర్కెతీర్చవేగ ॥ దక్కి ॥ ౩ ॥ పలుకు రామయ్య శ్రీరామయ్యా । ఇలలోనన్నేలరావయ్యా । అలనాటిదీర్చ కేమి । కలిబాధ తారకనిగ్రహబలుపలుకూలునాతో । పల్కనికేభారామా ॥ దక్కి ॥ ౪ ॥ దరిజేర్చ రావేమయ్యా । శ్రీరామయ్యా । నామొరవిన కరుణరావయ్యా । ధరనూ యల్ల రామయాఖ్యగ కృపజేవేడితి । స్థిరముగ కంచుమాతిగ । యల్లయ్యదాసు నేను ॥ దక్కిని ॥ ౫ ॥

కం॥ సాధు జనావనత నిను నే । మోదముతో వేడుచుంటి । మోహనాకారా । నాదా నపుడదయజూడవు । లేదా రక్షించెకరుణ । మేదినినాధా ॥

౭౫॥ కీర్తన ॥ నాదా శ్రీరామా । నాపైదయలేదా రఘురామా । మోదా ముతో నన్ను । ఆదరించెదవని । పాదారవిందాము । ఆధారమనియుంటి ॥ నాదా ॥ ౧ ॥ కడితేరమ్మి । నాయెడ నేరము న్నావనుసుమ్మి । వేదూకలలర నీసేవజేసెద నేడు పోడిమిగానీదు । జాడ జూపగరాదా ॥ నాదా ॥ ౨ ॥ మాయాలోబడితి । రామ య్యా । నీమాయాగనవైతి । సహాయమెవ్వరు లేరింకేయుపాయముగాని భయములు బాపావే । నయమూతో యీవేళ ॥ నాదా ॥ ౩ ॥ బాలూడానంటి । నిన్నేచాలాబ్రతిమాలుకుంటి । కోపానజేయాక నేలుకోమంటిని । జాలమేలను నాపై । సీలవర్ణనీకు ॥ నాదా ॥ ౪ ॥ కోరితిరమ్మి । శ్రీయడ్లరామస్వామి కరుణసుమ్మి । కూరిమితో కంచుమర్తి యల్లయ దాసా । నేరమున్నక లేక । దారిజూపవె నీవు । నాదా శ్రీరామా ॥౫॥

—* శిష్యుడు, కంచుమర్తి నాగన్నదాసు. *—

కం॥ ధరలో సద్గురు కృపచే । మరువక నీనామస్మరణ । మదినిల్పితి । శ్రీహరి నను పరాకు జూడకు । స్థిరముగ రక్షించు రామ । శరణాగతజన ॥

—* శంకరాభరణ రాగము-ఆదితాళం. *—

౭౬ ॥ కీర్తన ॥ రామానను బ్రోవరా । యింతతామసమేలర । తాళగ జాలా శ్రీ రామా ॥ ౧ ॥ రామానన్నుబ్రోవ ప్రేమా లేదాయె తండ్రి । స్వామినీవాడనంటి । తామీతార్థములాసగు ॥ రామా ॥ ౨ ॥ ఎంతో వేడినా కాసింతైనదయరాదు । పంతాములను నాపై । పరమూదయాళో ॥ శ్రీరామ ॥ ౩ ॥ దిక్కులేక నిన్ను పెక్కువిధంబుల మ్రొక్కుచు వేడితి । గ్రక్కునబ్రోవరా ॥ రామా ॥ ౪ ॥ మాయాసంసారము లో వేరిసేయుంటి తండ్రి । మాయాదాటను నూపాయామేదో జూపు ॥ రామా ॥ ౫ ॥ కన్నాతండ్రివని నిన్నే నెరనమ్మితి । కన్నడజేయక । కరుణాజూడుము తండ్రి ॥ రామా ॥ ౬ ॥ ధరలో యడ్లరామగురువారు కరుణచే । మరువక నిన్ను నామదిని నుతింతును ॥ రామా ॥ ౭ ॥ బాసిగ నాసుదేవాయాని వసుధలో దాసిలోగ్గిన నాగన్నదాసుని బ్రోవరా ॥ రామా ॥ ౮ ॥

ప॥ ధర॥ ౬॥ వాసిగ రేపల్లెపేటలో వెలసిన శ్రీగోపాలుని బల్కవే మానస। దాసు
లైనకంటువార్తి నాగన్నను బాసిపు జెల్లకావే మానస॥ ధర॥ పేలో॥

క౦॥ మంగళహారతులనుచును। పొంగుచు సస్త్రీలు పగలు రంగుగ పాడరో। అంగజ జనకుడు మనలను। పొంటకుండు వేడ్కొనను పేరుకులారా॥

—— నాదనామక్రియ రాగం - ఆది తాళము ——

౬౯॥ మంగళహారతి॥ హారతియ్యరే సుదతులార। హరినారాయణ। గోవిందుడ తనూ। శ్రీకర నారి సంకీర్తనల। సురాసురుల గొలుసు వీరుడనుచు॥ హార॥ ౧॥ వస్త్రరు నుతశ్రావది ప్రభుడు। పరమ్ధారాహోరతులు గావించి పరమాతను। సంతసముతో నారదాదికులు సలలను। ఘనుడు నేరిన తనను॥ హార॥ ౨॥ మొలగాను ఇలలోన రేపల్లె బాలకృష్ణలో। బిలచనమాత్రమా। వెలగోలది సనమేలముగా సగన। బాలకృష్ణ మన పాలిపెట్లినపు॥ హార॥ ౩॥ పురమున హారతులు। కురియుచున్న। కలిమ రేడుసిదినాడు। నామములార। శ్రీరామ। పరువతి మునిసొంపడంచు స్వామి కి॥ హార॥ ౪॥ పద్మనాభుని కైవల్య। ఆపద్బాంధవుని భవనములు దుష్టులంచి రక్షించినవిన। పరమదయాళుని॥ హార॥ ౫॥ స్థిరముగా సుశ్రీయజ్ఞరామ దాస్యాని। సత్యజ్ఞానాదిరక్షకుడు। హరినారాయణుని। హృదయకమలమున। స్మరణచేయ వరములిచ్చు దాసుని॥ హార॥ ౬॥ వసుధలోనున్న శ్రీకాకినాడ। రేపల్లెకోట పురవాసుడైన హరి। దాసుని పెంటూ అప్పగిదాసుని। గాచి కాపాడి రక్షించిన స్వామికి హారతియ్యరే॥

సుజ్ఞాన చంద్రికయను యజ్ఞ రామదాసుగారి చరిత్రమందలి ద్వితీయభాగము

సంపూర్ణము

కం॥ సామజవరద నినుమది । ప్రేమతో నతిగుంభ్రచుంటి కోమలరూపా । నా మనవిను బ్రోవను । రామునిగన్నయ్యకరుణ జూడుమిదయతో ॥

—* ముఖారి రాగము-ఏకతాళం *—

౬౭॥ కీర్తన ॥ రామచంద్రదేవా । నను బ్రోవవేగ రావా । నాయనా ॥ రామ ॥ ౧ ॥ రామచంద్రయని ప్రేమతో పిలచితి । స్వామినన్ను బ్రోవకున్న నేమిరా ॥ రామ ॥ ౨ ॥ హరిహరి యని నిను । మరి మరి వేడిన । కరుణించరదేమ । కమలదళలోచన ॥ రామ ॥ ౩ ॥ పరమపురుషుడవు । తెరవుజూపకను । జరమున జేయుట । తగదుర నగధర ॥ రామ ॥ ౪ ॥ ధరణిలో । యజ్ఞరామ నామమ్ముని కరుణచేత । నిను మరువక దలచితి ॥ రామ ॥ ౫ ॥ బాలగోపాలపురము నివాసుడ । దాసుడ నా గన్నదాసుని బ్రోవర ॥ రామ ॥

కం॥ హరిని భజించవె మనస । పరసాధనములకు గురుని మరువక నిరతం । కోరగాని భ్రమలుడోసియు । స్థిరముగ యానందపదవి జెందగవచ్చున్ ॥

—* యదుకులకాంభోజి రాగం. అట తాళము *—

౬౮॥ కీర్తన॥ ధరణిలో నరజన్మమెత్తినందుకు నీవు । దానివల్ల ఫలముగనవే మానస । దానివల్ల నిత్యఫలమునకొరకై పరలోకసుఖము నీకు దొరకదే మానస ॥ ధర ॥ ౧ ॥ కండ్ర క్రోధ్యచేత కుండలవంటిది । కుండమాగదరిగేవె ఓ మానస । కోదండరక్షకుడు । పాలించినిన్ను । కోదండరాముడే కూడు ఓ మానస ॥ ధర ॥ ౨ ॥ పరకాంతల జూచి । కోర్కె కలిగించితే । పాపంబు అదిరాదా ఓ మానస । పాపంబుయనితెలిసి । మాయాలోబడి యుండక । పరము నీకు దొరకదే మానస ॥ ధర ॥ ౩ ॥ ముద్దులబంధువులు । యిల్లాలు యున్నారని । మురిసెది తిరుగాదే ఓ మానస । ఆయముని నాలుగురు వచ్చి । నిన్ను బట్టి ధరణిజేరు వెంటబడి రారే ఓ మానస ॥ ధర ॥ ౪ ॥ సత్యము గాదు యీ మాయా దేహము నమ్మి చెడిపోగాదే ఓ మానస । మంచిమార్గ సద్గురుని పాదాలు నమ్మితే । ముక్తి మార్గము దొరుకునే మానస ॥ ధర ॥ ౫ ॥ ధరణిలో సద్గురువు । యజ్ఞరామస్వామి కరుణ నీకు దొరకదే మానస । కరుణచేతనిత్య పరము పొందితే గోవిందనామమగా దొరకు సేయూర్తి

—* శ్రీగురుపరబ్రహ్మణేనమః *—

సుజ్ఞానచంద్రిక తృతీయభాగము.

గీ॥ కాయము స్థిరమని నమ్మియు । మాయను వెడబాయలేక । మగ్నంబగుచున్ । తోయజనేత్రుని దలచక । పోయిరి యమపురమునకు । మూఢులెల్లన్ ॥

—* నాదనామక్రియ రాగము ఆదితాళము *—

౭౦॥ తత్వము॥ స్థిరముగాదు యీమానవదేహము । పరమాత్మని స్మరియింపగదే । ధరలో నీయగమరలేకను । సద్గురుచరణము సేవింపగదే । మనసా నామొర వినవె । ఇదినిజముగనవె । శ్రీహరియనవె నిరతము॥ స్థిర॥ ౧॥ కోటి సుఖంబు లనుభవించి । యీదారువుపెరిగితె ఘనమటవె । మాసిపోను యీధరణిలోను । శ్రీరాముని మది విడబాయకువె॥ స్థిర॥ ౨॥ ధరణిలోను ధనధాన్యసంపదలు । గలిగిన రాముని మరువకువె । పరమభాగవతులైన మహాత్ములు । దాశరథి భజియించిరదే॥ స్థిర॥ ౩॥ వేడుకతో శ్రీరామకీర్తనలు పాడుచు ఆనందింపగదే । దండధరుడుమన కన్నుల బడితె । ఖండించెనికి వజ్రాయుధమే॥ స్థిర॥ ౪॥ గాలిని మొదిని కీలుదెలిసి । యాలమూడుగుణములను । గూల్చగదే । మేలను యెనుబదినాలుగు లక్షల । యోనులబుట్టుటకు లటువే॥ స్థిర॥ ౫॥ నారాయణ చతురాక్షరినిరతము । పారాయణయని పాడగదే । ధారుణిమించిన వేంకటార్య సద్గురునిపాదము మరువకువే॥ స్థిర॥ ౬॥ నష్టకులసాంగత్యముచే । వరసాధనమేదో చూడగదే । మేదినిపై శ్రీయడ్లరామదాసుని । వాక్యము వరసాధనమే॥ స్థిరముగాదు॥

గీ॥ కాయముకుచిలేని నియమంబులెంతయు । ఘటముకుచిలేని వడ్లిసముతేల । మనసునిల్పకున్న మంత్రపఠనేటికి । ధరనుయడ్లరామ దాసపోష॥

—* మాయామాళవగౌళ రాగము- ఆదితాళము *—

౭౧॥ తత్వము॥ ఈనరజన్మంబెత్తినందుకు । ఇహపరమును సాధించవలెరా । మానకసద్గురు నామము నిరతము । ధ్యానము జేసది యూనవలెరా॥ ఈన॥ ౧॥ వాదభేదములుమానియు సద్గురు । పాదములపై భ్రమజెందవలెరా । నాదబిందుకళ పాదుకొ

చేరెడుకన్నుల చూడవలెగా । జోడుగూడి యెడబాయక నిరతము । గాఢమైనరతిగూడవలెగా॥ ఈన॥ ౩॥ యెక్కువైన యెనిమిది గజముల । నాకకుక్క చేత గరిపించవలెగా । ముఖ్యముగాయీమూడుమేకలను । చిక్కనివృక్షము నెక్కవలెగా॥ ఈన॥ ౪॥ అన్నిమతంబుల చిన్నెలుదెలిసి । యెన్నికైన మతమెరుగవలెగా । చెన్నుమీరగను పున్నపువెన్నెల । కన్నులమధ్యను గానవలెగా॥ ఈన॥ ౫॥ ధరలో శ్రీమంతెన వేంకటు । సద్గురువను మర్మము నెరుగవలెగా । అరమరలేకను జననమరణముల । యెరుగనిసోహము మరువవలెగా॥ ఈన॥ ౬॥ జడముగడచి కుడియెడమలనడుమను । చెడుగుడిగుడియసి సుడువవలెగా । తడబడకను శ్రీయడ్లరామ దాసుడు । దృఢమున సుడిగదువవలెగా। ఈనరజన్మమెత్తినందుకు॥

గీ॥ నీవు జేసను మను నేను సీవనుచు । నిశ్చయించినవాడు నిజగురుండు । అట్టితత్వమెరిగి ఐక్యంబునొందుదు । ధరనుయడ్లరామ దాసపోష॥

—* శంకరాభరణ రాగము- ఆదితాళము *—

౭౨॥ తత్వము॥ యెందుకేసందేహము । మానాన । నీకేమికేసందేహము । యెందుకేసందేహ । మానందగూరుసిహదార బిందుధ్యానముద్ర । పొందుగాగనొందీనపిదప॥ యెందు॥ ౧॥ సిందువేహకళో । యాపుండరీకాక్షుని । అందానుజేరిసాదా । నందయోగమభ్యసించి॥ యెందు॥ ౨॥ ఘటపటాదూలయందూ । వటబీజమాత్రమైయున్న । పటుతరమాగబానిహాదసేవజేయుచును॥ యెందు॥ ౩॥ ధరలోమంతీనవేంక । టార్యాకరుణచే । పరమహంసయున్న । వదపగనుగొన్నకిడపట । యెందు॥ ౪॥ దాసియడ్లరామా । దాసమానసయుల్లాస। కేశవబోధపుమాలి । దోసిలొగ్గియున్నప్పుడు॥ యెందుకేసందేహము॥

గీ॥ తామరజలముచే దడియకుండినయట్లు । నట్లునెపరిపూర్ణ మమరియుండు । జ్ఞానవిజ్ఞానసుజ్ఞాను లట్లుందురు । ధరనుయడ్లరామ దాసపోష॥

—* మాయామాళవగౌళ రాగము- అటతాళము *—

౭౩॥ తత్వము॥ తెలసితేపరిపూర్ణభావము । అలనటెమియులేనిది । మూర్ఖులకలుషములు । ఖండింపనస్తురు । కారణంబైయున్న॥ తెలి॥ ౧॥ ధరలోకనవద్వారపుర । సహస్రారవీథినియున్నది । గురుకృపచే బుద్ధిమంతులు తెలిసితె విడియవని లేదన్నది॥ తెలి॥ ౨॥ యెందుజూచిన బిందుసృష్టికి । ముందుతానైయున్నది । యానందు దెలసిన మ

మాత్ములకు । యానందమొసగెదనన్నది॥ తెలి॥ ౩॥ వాదభేదములేనిది । యాధార
మైతానున్నది । వేదశాస్త్రపురాణగాథలు । మేలనిటుపైనన్నది॥ తెలి॥ ౪॥ క
క్రియలేనిది । తలవాకిలికిపైనున్న । నల్లకలువలపైకిముఖ్యము । నమభవించుమనున్న
ది॥ తెలి॥ ౫॥ ఎన్నశక్యము గానిది । అదియొరుకతావలమున్నది । తమ్ముతాదెలిసినవారైు
ను । తత్వములపైనున్నది॥ తెలి॥ ౬॥ సతతమును మంత్రిన వేంకట । నీతగురునిసన్మత
మిది । శృతులమీరైయతులకును । పరగతులుజూపుచున్నది॥ తెలి॥ ౭॥ ఆశలేమి
యులేనిది । సోఽహమనుచుమయున్నది । వాసిగనుశ్రీయడ్లరామ । దాసునకైయు
న్నది॥ తెలిసితేవరిపూర్ణ॥

గీ॥ కాయమందలి ప్రాణగతులు బొందకయుండి । సోహంబ్రహ్మమనుచు తెరవల
ము । కాయమందుండి యుగవసిరి బుద్ధులిట్లు । ధరనుయడ్లరామదాసపోష॥

—* నాదనామక్రియ రాగము- ఆటతాళము *—

౭౪॥ తత్వము॥ కనుగొంటినమ్మ । బ్రహ్మమును నాలో । కనుగొంటినమ్మ । కను
గొంటినమ్మ గురుకరుణాకటాక్షమున । దనుజాచుసద్భక్త । వరులుజూపెటివాని॥
కను॥ ౧॥ భయమొందుకమ్మ । మనపాలిదేవుని । వయగల్లినమ్మ । అయ్యోనిదర్శన ।
మయ్యెదెటులనిపేడ । చయ్యనతనలో । బ్రసన్నమయ్యెడివాని॥ కను॥ పద్మాసనమున ।
యాతవనకలుగలు । బంధించుకున్న । చిద్విలాసమున । యాశ్వంగారపురిజొచ్చి ।
గంగయమునలమధ్య । దొంగవానినిరాత్రి॥ కను॥ ౩॥ ఒన్నాగటమ్మా । నెపురుమున
లో । పున్నాటోయమ్మ । పన్నీమిరగభుఁలా । చిన్నచెప్పలయంచు । మిన్నేదిథంబు
నై । యున్నచిమూర్తిపుని॥ కను॥ ౪॥ అందున్నారమ్మ । మంచినవేంక । మార్యులెకా
మ్మ । సందేహములు । యీసాహస్రారవీధిని । యుంచుకొమ్మనిచిన్న । కీలగొట్టినవా
ని॥ కను॥ ౫॥ ఆశపాశముల । గురువరునిశృపచే । కోసిసేరోసి । వాసిమీరగయడ్ల ।
రామదాసుడనే । ఒకదీక్షచేగురుని । కృపాశమునదేశముని॥ కనుగొంటినమ్మ॥

గీ॥ వరముపరికెలిప బట్టబయలైయుండు । గుట్టుదెలిసినట్టి గురులకెల్ల । జలఘ
టంబులోన । చంద్రునిచందంబు । ధరనుయడ్లరామదాసపోష॥

—* మాయామాళవగౌళ రాగము- ఆటతాళము *—

౭౫॥ తత్వము॥ కాంతితిమిరముగానిది । ఘనమహాత్ములకు నెరువైనది । కాం
తనుగ బుధకవుల హృదయము । నెంతవేడుకయున్నది॥ కాంతి॥ ౧॥ చింతలేమియుతే

ది । యీజగమంత ప్రచురంబైనది । అంతటంతటనసేల తనుతన । ఆత్మలోపలయున్న
ది॥ శాంతి॥ ౨॥ నదులుక్షేత్రములెన్నిదిరిగిన । నదులకదికోరగానిది । కుదురుగ బ్రహ్మాం
డపురమున । కుండలాగ్రమునున్నది॥ శాంతి॥ ౩॥ చరాచరములుగానిది । అక్షరము
తానైయున్నది । పరమసద్గురుపాదతీర్థ । ప్రసాదమున వశమౌనది॥ శాంతి॥ ౪॥
మాటలకు గనబడనిది । తనమనసులో దృఢమైనది । వాటముగ గురు సూటిదెలిసితె।
పాటుకులభమౌనది॥ శాంతి॥ ౫॥ ఆడదిమగవాడుగాకను । యేడజూచినయున్నది।
రూఢిగగనుగొన్నవారికి। చూడచోద్యంబైనది। శాంతి॥ ౬॥ ముద్రలైదునుజూచుటకు
చిద్వ్యాపుతారకమైనది । నిద్రవలె మరుపైనయోగము । నిర్వికల్పసమాధి॥ శాంతి ॥౭
అరమరలుమరిలేనిది । హంసోహరూపకమైనది । యీధరనుమంతిని వెంకటప్పను । వ
లచివ్రాణమను అయినది॥ శాంతి॥ ౮॥ ఆటబూటకమైన కలియుగ । నాటకముగనుగొ
న్నది । సూటిగను శ్రీయడ్లరామ । దాసుకెరుకైయున్నది॥ శాంతితిమిరముగానిది।

గీ॥ కంటకింపైనట్టి కెంపుగుత్తులకుచాలు । పెంపుజేసెనలంక నికేల । పర
ముదెల్పుచున్న । పద్యముల్కోటిచాలు ధరనుయడ్లరామ దాసపోష॥

—* మోహన రాగము ఆటతాళము *—

౭౬॥ తత్వము॥ గనుగొనలేమి శ్రీయులారబ్రహ్మం । బనుదీనమునను । కనుగొ
నలేమి । యేఅనుమానమునులేక । వినయమేరగ । శ్రీసద్గురువరులనుగూడి॥ కను॥ ౧॥
కరువుదీరగను । గురువరునిమంత్రము। మరువకెప్పుడును। బిరబిరనుధరయందు । శా
యపురమునకు । నరుడెంచితోగులు । చరాచరములుగాని । యేకాక్షరముగని । ను
స్థిరమునొందిరి॥ గను॥ ౨॥ కల్లగాద్యినుడి । యుల్లమునకళుని । యునికిగనుగొనుడి ।
తల్లనైనిక జన్మమని । యీనల్లతామరపద్మములపై । పిల్లవానికిదెల్పి । యవ్వాలపల్లవాథ
రి । సైక్యమొందుట॥ గను॥ ౩॥ కరుకురావృకును । పెరచెడిమనసును । కొరతనేయవ
లెను । స్థిరతరంబుగనీకుసివే । కరణాపై బ్రహ్మాండమంతయు । గురుతుగసాధించికడప
ట । మరుపులేనటువంటిచిత్కళ॥ గను॥ ౪॥ యింతైనభువలే మంతినవేంకటార్య ము
ద్గురులు । చింతనీకికనేటికని । నావంతలన్నియు । బూన్చినద్గురు । మంతరముచేసీకు ।
నేవళించుతునని । నను శాంతపరచెను॥ గను॥ ౫॥ రూఢిగవినుడీ । బ్రహ్మముమీలో
బూనీగనుగొనుడి । వెడలియరమరులేనిగురులుల । నతిగియనుభవ । మైనతత్వము । ము
దమిలో శ్రీయడ్లరామ । దాసుడిది ప్రకటించెభువిలో॥ గను॥

గీ॥ బాధగురువుజేయు । బోధలన్నియుగాధ । మధ్యగురువువచ్చి । బుద్ధిచెప్పు సద్గురుండుగద్ది । దుర్గుణంబులుబాపు । ధరనుయడ్లరామ దాసపోష॥

—* మాయామాళవగౌళ రాగము- అటతాళము *—

౨౨॥ తత్వము॥ హరిహరిహరి । హరియనవె । సద్గురువరుమంత్రము మరువక వె । దశవిధనాదములనువినవె । పరదేశులతో వాదాడకువె॥ శ్రీహరి॥ ౧॥ మూడు మూళ్ళపాతునైన కోటలో । ముక్తికాంతస్నేహముగూడి । పేరుకలర తనవీణమీటుచును। పాడటిప చాక్షరివినవె॥ శ్రీహరి॥ ౨॥ తే చరిముదారిధ్యాసుడవై। హరిదాసదాసులకు దాసుడవై । నీచులస్నేహము । రోసిపరాత్పర । కాచిగ్రోళ్ళమని । యోచన చేయుచు॥ హరి॥ ౩॥ మారెడుబెత్తెడు శల్యముపత్యము । దూరెడిచిత్కళ నిల్వగను । ఆరుపుట్టలను చుట్టినపామును । మారకింపనేర్చిదగనువె । శ్రీహరి॥ ౪॥ షోడశభావమురూఢిరగా । ఈఏడుగవాక్షుల మేడలపై । యేకాక్షరి మంత్రోధ్యాసుడవై । యీలోకమంత తానేతానని॥ శ్రీహరి॥ ౫॥ యిరువైయొక । వెయ్యారువందలు । యిందుప్రమాణముశోధించి । ధరలోమంతిన వేంకటార్య । సద్గురువరు పాదములను వకుము॥ శ్రీహరి॥ ౬॥ నవ్వకుల పాంత్యముచే । పరతత్వమిదా । వరిశోధించి । శబ్దరహితమును । బోధించు శ్రీయడ్లరామదాసుని బోధయినను॥ హరిహరిహరిహరి॥

గీ॥ అన్నవస్త్రములేక । హీనజెందెడివాడు । పరభామలనుగోర భ్రష్టుడగును । భ్రమసిపట్టెడము । కేతకీకుసుమముల జనిపట్లు । ధరనుయడ్లరామ దాసపోష॥

—* పాదనామక్రియ రాగము- అటతాళము *—

౨౩॥ తత్వము॥ రామరఘుకులసోమ । నామొర ఆలకించవదేమిర । పామరుండను మిగులపాపిని । ద్రోహినైచెడిపోతిర । అత్మారాముడు॥ ౧॥ చాలగనిమామదుంత్రము । గోప్యముచుంటిమేమిర । అవిలెల్లను యాసెకియురిలో । కాలుజిక్కడిపోయెర॥ అత్మా॥ ౨॥ దేహగేహములుజాంధ్రమసి । మాయలోబడియుంటిర । సహాయమువ్వరులేరు । దీనికుపాయమెదోదెల్పర॥ అత్మా॥ ౩॥ క్ర్మారతనమును విడచినపుడే । లేరనిలెనమకుంటిర । ఆరుగురుశత్రువులు తలదొక । దారిజూపుచుండెర॥ అత్మా॥ ౪॥ మాయసుఖములు శాశ్వతంబని । వాడితినిగా న్నాకృర । రూఢిదెలియగ మాయలకోలు యొదెలాదుర॥ అత్మా॥ ౫॥ పంచేంద్రియంబులు । పంచలేకను । పంచలంప్రెయుంటిర । పంచితనముని నీటనే । సాధించనేర్చిరగింతర॥ అత్మా॥ ౬॥ పంచకోశ

ముక్తాదిభయమని । చింతనొందుచునుంటిర । యింతలో మంతిన వేంకట । పంతగురు కృపగల్గెర॥ అత్మా॥ ౩॥ వన్నెమీరగ గొమరగిరిలో । నున్న శ్రీజగదీశ్వర । యెన్నశక్యముగానిబ్రహ్మము । తిన్నగగనుగొంటిర॥ అత్మా॥ ౪॥ పెద్దతనమునువిడచియోగుల । బిడ్డనై యున్నానర । యడ్లరామదాసహృదయ । నివాసనినుగనుగొంటిర॥ అత్మారామ॥

గీ॥ చల్లలోనువెన్న వమరవచ్చినట్లు । కాయమందుపరము । నిమిడియుండె । చల్ల చరచినట్లు । ఉల్లంబుదరచితే । ధరనుయడ్లరామ దాసపోష॥

—* మాయామాళవిగౌళ రాగము- అటతాళము *—

౭౯॥ తత్వము॥ వ్యవసాయముజేసెవారము। యీఅవనిలో పలకాపువారము। నవద్వారపురము తీధివారము । నవనీతచోరుని భక్తవరులము॥ వ్యవ॥ ౧॥ అండపిండబ్రహ్మాండము । మేరుకొండగా పండించినారము । పుండరీకాక్షునినామము । యీపుడమిఅంతట జల్లినారము॥ వ్యవ॥ ౨॥ మిక్కిలి కష్టించినాము । చీకుగ్రక్కునపండించినారము । మక్కువతో కోసినారము । చక్కనికుప్పలు బెట్టినారము॥ వ్యవ॥ ౩॥ ఘనముగాపండించినారము । అనుదినముగాను మూకిదియొహారము । పవిబూనిఇటుకంటి ధనమాను । భక్తవరుల పాలుజేసినారము॥ వ్యవ॥ ౪॥ క్వారజనముల పొందుగోరము । పరదారధనమునుజూచి భ్రమయము॥ । పరులుయేమన్న యింటుపైనివెరువాము । యీధరలోనద్దునుబోధమువాము॥ వ్యవ॥ ౫॥ చింతలచేప్రొద్దుబుచ్చము । పరముశాంతిని మదినుంచేవారము । వంతలేకమంతిన వేంకటార్యుల । చెంతజేరినట్టివారము॥ వ్యవ॥ ౬॥ సూటిగనద్దుఅనికూటము । జిహ్వాపీఠంబుపై నిల్పేవారము । త్రికూటమునహంసోహభావము । యడ్లరామదాసుని మోక్షయోగము॥ వ్యవ॥

గీ॥ గుణహీనునకు పరమగోప్యంబుదెల్పిన । దెల్పినపుడు నోరుదెరచియుండు॥ కొల్పరిచెట్టుపై । కోతిమూర్ఖున్నట్టు । ధరనుయడ్లరామ దాసపోష॥

—* భూపాళ రాగము- అటతాళము *—

౮౦॥ తత్వము॥ మేలుకొలుపు॥ జీవుడా మేలుకొనవే । మేలుకొనవె వెర్రిజీవుడ । బాలునికిలలోనుబాల్యము । జాలములనుజేసెదవు । గురుకీలుదెలియగదే । జీవుడా మేలుకొనవే॥ ౧॥ తల్లియవరో తండ్రియవరో । తానుయవరో తెలియలేకను । వస్త్రమురతి యుండనేలను । యొల్లకాలమును॥ జీవ॥ ౨॥ రక్తమాంసపుతిత్తిలోపల । కామాదిరిగూర్పుంచెదలను । కత్తినూరుచు నుండెకాలుడు । మత్తుమరువగదే॥ జీవ॥ ౩॥

శిష్యవరములు మైనిచక్కని । తోళ్ళుగప్పిన వానిగాకనే । వేశ్యతో జపమాలద్రిప్పితే । మాలముబ్బునటే॥ జీవ॥ ౪॥ మనసనికొకమధ్యవర్తి । మాయలోబడద్రోయదలచెను। వినసహించదు యంతమాత్రము । యిద్ధపద్ధతిని॥ జీవ॥ ౫॥ క్రూరబుద్ధిదలంచివరముకు। దారిదెలియకనే జీవులు । నరకకూపమునందు జొరబడి । నదియాగానగదే॥ జీవ॥ ౬॥ వచ్చిపోయే వార్ని జూచి । మచ్ఛగుణములు విడచియీవ్వడు । నిశ్చయంబుగ । అచ్చ్యుతునినీమక్తినదుకొనవే॥ జీవ॥ ౭॥ ధరనుమంతిన వేంకటామ్యుల । దాసుసైశ్యవనొంది నందుకు । పరమపదవిని జెంది । ప్రకృతిని పరిహరించగదే॥ జీవ॥ ౮॥ వివరముగ వరబ్రహ్మభావము । యిలమరుమ్మలకలవిగాదు । యవనిలో శ్రీయద్దరామ । దాసహృదయమున॥ జీవమా మేలుకొనవే॥

సీ॥ విటులనైజగుణము లెటులమాన్పగవచ్చు । యేటివంకదీర్ప నెవరితరము । తన నమైనభార్య యిటువలెనటియించు । ధరనుయద్దరామ దాసపోష॥

—* నాదనామక్రియ రాగము- ఏకతాళము *—

ప॥ తత్వము॥ అనుమానమొందకేమనస । యీతనువునిత్యముగాదుహంస। విషయములరగ గురుని । మనమునను బూజించి । గనుగొనుము అనుదినము । పనిబాని బ్రహ్మము॥ అను॥ ౧॥ సందేహమొందకేమనస । బ్రహ్మపదవిగనుగొను పరమహంస । పొందుగ గురువరుని । మందిరంబున కేగి । యందుగురుపాదార । విందములకు నుమ్రొక్కి । ఆనందయోగమును । బొందిసేర్పటివలెను॥ అను॥ ౨॥ మేలుగానీలో నుమనస । యున్నమాలమునుగను పరమహంస । అలికిల్లలుజూచి । చాలభ్రమజెందెదవు । కాలకింకరులమచు । గేలిజేసిరిబుధులు । కీలుదెలసినపిదవ । చాలసుఖమున్నదట॥ అను॥ ౩॥ మాటలన్నియు వెఱ్ఱిమనస । పొట్టమాటికేనె పరమహంస । నేటనైననుపట్టి బూటకంబులుమాని । సూటిగతనదుమెగ । మాటమును కేటించి । వాటమైపట్టి త్రికూటమందునజేరి । పాటుబడితేమంచి । పరమార్థమున్నదట॥ అను॥ ౪॥ యిప్పుడేగనుగొనవె మనస । మందుతిప్పలున్నవి పరమహంస । చెప్పితినినావల్ల తప్పేమియులేదు । ఒప్పుగమంతిన । వేంకటప్పనుజేరి । ముప్పుదప్పించుమని చెప్పుకొనుమేమంచి॥ అను॥ ౫॥ మౌనబుచ్చకుమిమనస । యద్దరామదాసుని పరమహంస । భాసురంబుగ మిమా । మౌనగాండ్లను బాసి । ఖేచరీముద్ర । అభ్యాసమునదేశమున । జూచినవారు । పరదాసులై యుండిరట॥ అను॥

సీ॥ అజ్ఞానవృత్తిచే । కన్నుదిక్కులుగానదిరిగి । చిన్మయాకారుని జేరలేడు । సుజ్ఞాన సాధకుండు । జాగుమఱచెనలోనె । ధరనుయద్దరాము దాసపోవ॥

—* మాయామాళవగౌళ రాగము- ఆటతాళము *—

రా౭॥ తత్త్వము॥ చూచెదచక్కనిదిన్నది । కడమేడగదిలోనున్నది । మూడువరం గులదుంగలా । జలక్రీడలాడుచున్నది॥ చూడ॥ ౧॥ వేదశాస్త్రపురాణములకే । జాతిదేవతనన్నది । వాదభేదములేనిసాధుల । బోధజేయుచున్నది॥ చూడ॥ ౨॥ గురు ఉపదేశంత్రియుగన్నవారికి । వరములొసగెడునన్నది । తరముగానటువంటిపరముసు । చిరస్థాయిగానున్నది॥ చూడ॥ ౩॥ పాపపుణ్యములేనిది । కనుపాపలోపలనున్నది । రూపులోలోచూపులాచిరి । వ్యాపకంబైయున్నది॥ చూడ॥ ౪॥ నామరూపక్రియలు లేకను । నాసికాగ్రమునున్నది । పామరత్వముజేయువారికి । భూమిలోగనరానిది॥ చూడ॥ ౫॥ ధరనుమించిన వేంకటార్యుల కరుణచేనాచిన్నది । స్థిరతరంబుగయద్దరా ము । దాసుహృదయమునున్నది॥ చూడచక్కనిచిన్నది॥

సీ॥ గొప్పవారమటన్న గొప్పగాజెప్పుచు । గొప్పవారునట్లు జెప్పుకొనరు । నిపురుగప్పి నయట్టి । నిప్పువలెనుందురు । ధరనుయద్దరాము దాసపోవ॥

—* మాయామాళవగౌళ రాగము- ఆటతాళము *—

రా౮॥ తత్త్వము॥ ఆహాహాయీపనితనదశే । మాశ్చర్యమైయున్నది । లోకయాత్ర లుజూచుచుంటే । లోచకాంతైయున్నది॥ ఆహా॥ ౧॥ కులముగోత్రములేనిది । యిది కులవిధంబులయున్నది । ఫలముకోరనివారిసహా । పాదుజేసెదనన్నది॥ ఆహా॥ ౨॥ పదుచిదేవ మేదమందను । రూఢిగాగూర్చున్నది । మూడుకాల్వలుదాటితే । నాలోన గూడుచుదన్నది॥ ఆహా॥ ౩॥ మొగ్గుతగ్గులేనిది । మనసిగ్గులేకూర్చున్నది । నిగ్గుదెలియని వారికైతే । సిగ్గుపడచుచున్నది॥ ఆహా॥ ౪॥ అందపింతమూగానిది । బ్రహ్మాండము నిండియున్నది । కుండలిగ్రియుసంధుజూచే । నఖండరూపంబైనది॥ ఆహా॥ ౫॥ ధర నుమించిన వేంకటార్యుల । కరుణచేనాచిన్నది । పరమభక్తుడు రామదాసుని । సిర ముగైకూర్చున్నది॥ ఆహాహాయీపనిరా॥

సీ॥ బాల్యయౌవనము । కౌమారములుగడచి । వృద్ధాప్యములుకన । వ్యర్థులౌచు । దేహగేహములందు । మోహంబువీడక । ధరనుయద్దరాము దాసపోవ॥

—* మాయామాళవగౌళ రాగము - ఆటతాళము *—

ప॥ తత్వము॥ మానుషత్వము తెలుసుకోండోయి నరులార । మంచిగురుని హా
శ్రయించండి । యెన్నివిధములనైన, తిన్నగా మరిచేవి, గన్నవారలు ఘనిని । ధనుష్టత
యుండెగట॥ మాను॥ ౧॥ నీళ్ళు లేని బావిలోనోయి నరులార । వేళ్ళు లేని చెట్టు కొమ్మల చె ।
ట్టాన్ని సకోతి కడకొమ్మకైనెక్కి । మెల్లనిర్భుణైన్యెదు । ఫల్లాన సూటిలో కల్లగాకను
మూడుపిల్లలతో పెట్టి తల్లిపిల్లలు జగము తెల్లదిరుగుచుండె॥ మాను॥ ౨॥ మాయమ్మ
లమాయనుగిదరోయి నరులార । మొదలెక్కడో గానరాదు కుదురుగా పెట్టు । పుష్ప
సుమములు । వికసించె । పట్టు దంబుగ బాకి । సారమంది యుగ్రమై । భవ్యగాతుమైన
లు । యవ్వరంబున తెగనె॥ మాను॥ ౩॥ చెట్టు జూడ వృక్షభిత్తి చేతలోయి నరులార । గు
ట్టుగురునడిగి తెలియండి । పట్టిమాటలు గాపు । గట్టిగాచపరింప । చేట్టు తిట్టము లేదు ।
యట్లయిన గురునిచే । బట్టి నావారెల్ల । పట్టుగా బరస్పర్శ । పదిలమై యనుమానమెంచి॥
మాను॥ ౪॥ యీ వృక్షమున । నాకపండుగలదోయి నరులార । యిచ్చాల నసాధ్యమై
యుండు । హెచ్చుగామంతినా । వేంకటాచార్యులు । వృక్షంబుపైనెక్కి । రెండు
దిశములమధ్య । పండుతో జూడంగ । అందపరాండ । బ్రహ్మాండమున్నాదని॥
మాను॥ ౫॥ గురునిసత్కృప లేనివారోయి నరులార । పరమపదవిని జేరలేరు । ధరణి
లోపలయడ్ల । రామదాసుడుబాని । బుధులుకృపజేసిని । పదిలముగ పాడించె॥ మాను॥

గీ॥ కాశికేవెలయుచు । వేదశాస్త్రవమంతు । కొట్టిపరిశోధింప । పరుకువేరె ।
మనుజులలోమంచి । మహనీయులు రెవరు । ధరనుయడ్లరాము దాసపాట॥

—* నాదనామక్రియ రాగము - ఆటతాళము *—

ప॥ తత్వము॥ వనితరోయిటువంటి గురుభువ । మరచి చెనటులుండమనె । ప
లతివనుకృపజూడినద్ధురు । పరమతవాక్యము తెల్పనె॥ వని॥ ౧॥ వెలుపలనినాశరము పై
గురుకరము ప్రియముగ జేర్చనె । పరమపావనుడైన । హరిపదయుగళ్ళుటిని వరముచ్చెనె॥
వని॥ ౨॥ బాలిగాపరమాత్మ రూపముగనెనె । జోపిలాస్త్రాటజూపెనె । దాసుడనెమదిదోచి ।
సోమపరమేశ్వరున । కర్పించెనె॥ వని॥ ౩॥ ఘోరభవబంధమంటి ప్రకృతి । విచారముల
పాగొట్టెనె । సారసాధ్యుని మంత్రజపము । నిధానముని బోధించెను॥ వని॥ ౪॥ మా
యరంభమువేదమువిని । మర్మమురు ఆయుధమిచ్చెనె । జాయగమగోని మాయముండ ।
గాదని నమహాదానమనె॥ వని॥ ౫॥ ఒకరుగా భృకుమధ్య హాత్రిము । ఘనముగా జూపించెనె ।

నేరుచు మనస్సునదయ । మహాభాగ్యమున్ గనుపించెనే॥ మని॥ ౬॥ నిరతంబు బ్రహ్మానం-
దమందున । కుతిదలా గ్రహమందెనే । దాటిగా మంతీన వేంకట । శైవరాయని మరువనే॥
మని॥ ౭॥ రేపవళ్ళు భూలోకము కుంభక । చూచినంతయు చెప్పనే । వాసిగా శ్రీయక్షరా
మదాసుడై । కృపజూచెనే॥ వనితరో॥

గీ॥ తరుణిగాంచిమనము । మురియుచున్నట్టు । ధనము జూచి ఆశ । మసలిన
ట్టు । నరమానుడున శేతి స్థిరముగా రేటికో । ధరను యక్షరామదాసపోష॥

—* నాదనామక్రియ రాగము, ఆటతాళము *—

రా ౬॥ తత్వము॥ వినరమూఢా వేదాంత వేద్యుని గనరమంత । వినరమూఢ రాత్రి
తనమున । విప్రసీగుమతిరుగ నేలను । మాత్రయాకునబంధియుండిన । కర్మినిచ్చెలి గా
నవైతివి॥ వినర॥ ౧॥ అత్మలోపల అష్టసంఖ్యల । యన్వయము వివరించి దాటక । దా
హ్యమున నాల్గింటితోడను । లయము నొందుచునుండ నేటికి॥ వినర॥ ౨॥ నిక్కముగ నా
ట్యములవలె । నిర్వికల్పనిగాన తెలియను । మక్కువలరగమాటలో బడి । మగ్నమై చె
డిపోవనేలను॥ వినర॥ ౩॥ పమనాడ్గలక్షైచి । నెలకొన్నాలయము । నంగన్న గో
త్రగానకను భవించు ప్రేత్రము । తెన్నదిగిన భవ్యుడవదు॥ వినర॥ ౪॥ [illegible]
మించుగమతలు క్రిందుగ । మొలచియుండినవ పమలై । పటిమయుగ మధ్యమున వస్త్రము
మాత్మమార్గము చేగ్రహించుము॥ వినర॥ ౫॥ నాసికాగ్రమునందు దిరితెమ్ । నాగుదా
మును బట్టుచేర్చు । వాసిగను తీన వేంకట వరగురుని । కరుణారసంబిది॥ వినర॥
౬॥ ధరణిలో శ్రీయక్షరామదాసు చెప్పినమాట సత్యము । గురుమాటనెరిగియని వారలి
క నేమాటలాడిన । చేటుతప్పదు॥ వినరమూఢా వేదాంత వేద్యునిగనరమంత॥

గీ॥ ఇభతురంగములచై యిగరేదుసింహాంబు । భరిని చిక్కనరుని కలకియుగా । నె
లతిదప్పవారు లోకువయుటువలె । ధరను యక్షరామదాసపోష॥

—* మాయామాళవగౌళ రాగము, ఆదితాళము *—

రా ౭॥ తత్వము॥ రామనామమంత్రా । [illegible] । రామనా
మమంత్రము । రత్నమైనది । కామక్రోధములు । [illegible] । [illegible]
దితుస్మరణమని । ఆపోహ్యాతరుణ [illegible]॥ రామ॥ ౧॥ [illegible]
దిరియుగ । పంచభూతములు [illegible] । [illegible]

దిక్కైతులేసిపట్టిరి । సద్గురునామము చెబుకదీసుకొని । జెడేల్ జెడేల్ మని । యెడల్ గొట్టిరి॥ రామ॥ ౨॥ గురురాల్పైదరి బల్ కదం నడుచుచును । పాదముతో మూడేరులు దాటి । పురములవలె మేల్ ప్రణవమునై । అఖిలజగంబులు షికారు జేసిరి ॥ రామ॥ ౩॥ ఇరువదైదు రథపుష్పకమైనది । ఇష్మహితో గుణవికారములెరుగరు । వీరులు వటు తరధీరులు ఘనబుధ । కోటలు సుగంధికారు లెరుంగుదు॥ రామ॥ ౪॥ యీనరరథశీల్గవజడబంధము । వివరించగ పామరులకు తరము । అమృతమైన మంతిశ వేంకట ఆచార్యులు దెల్పిరి । వాయురథము॥ శ్రీరామ॥ ౫॥ వాయురథము సుజ్ఞాయమునను గొని । మాయప్రపంచము । స్నేహము విడచి । వేదుకమహాత్ముల । కూడి చెలంగిన । యడ్లరామదాసుని హృదివాక్యము॥ రామనామమంత్రం॥

సీ॥ దృశ్యమెల్లను ఘనవి । నశ్యమగుచుపోతే । విశ్వమునకెందున్ను । దయుండుకొ ట్లు । తనువునిల్పతమును । తరముగాదెవ్వరికి । ధరమయడ్లరామదాసపోషక॥

—* మోహన రాగము, ఆట తాళము

ప॥ తత్వము॥ నీవెరుగవటరా బ్రహ్మకందు। నీవెరుగవటరా॥ యెరుగవటర సు తునిపుత్రుడ । ధరణిలోపల గురునిమంత్రం । మరువకను స్మరియించువారికి । దరికి జే ర్చిన పరమచిత్కళ॥ నీవెరు॥ ౧॥ అగ్నినీరుమన్నువాయువు । అందమై నానకము బన్న క । యోగిజనహృదయమున । శ్రీహరి బాగుగ మూర్తిమన్న నంగి॥ నీవెరు॥ ౨॥ మరు వు తెలువు । వలుకులోపల । నిరుపమానమైన యొరుకను । తరచి తెలియు: స్థిరత రంబుగ తత్వరూపమై నయోగము॥ నీవె॥ ౩॥ పిండాంగా బ్రహ్మాండమున । యోరుండ లాగ్రమునందు వెలిగే । కుండువెన్నెలై టమండే । దండగుమెళ్లుం అండజేరుట ॥ నీ వె॥ ౪॥ రెండవింగళ వివరమెరిగి । యాడుచుండేతికోటిశామును । చూడుమనిగు రిబెట్టి పామును । వేడుకతో యాడించెనేర్పరి॥ నీవె॥ ౫॥ వేదశాస్త్రములన్ని బాధలు రొందుజూచిన పండితుల । పొందుగ సద్గురుసన్నిధి నీపొందికందుకు। పరమతత్వము॥ నీవె॥ ౬॥ వాసిగ శ్రీకాకినాడ నివాసుడైన యడ్లరామదాసు హృదయమునందు యా పరమేశ్వరుని పూజింపుచుండెను॥ నీవెరుగవటర॥

సీ॥ అన్నపంజరములో । నమరారామదాసా । పలుకవయ్యానీవు చిలుకవలెను । చిలు కవలెనుబల్కు । చింతను బాపుమి । ధరమయడ్లరామదాసపోషక॥

—* నాదనామక్రియ రాగము, అట తాళము *—

ప॥ తత్వము॥ దీనిభావము తెలియవలెనన్న । నీలోనుబ్రహ్మము । పూనికను గానవలెను వినుమన్న॥ దీనిభావము తెలియుమన్నను । మానితోజ్వలు గురునిపదములు మానసంబున నిల్పి వేడ । నిభావముగబోధించునంతయు॥ దీని॥ ౧॥ ధారుణీతలమందు। నవద్వారవరపురమందు। నెలకొన్నారు మేడల। చివరగదిలోచేరియుండిన । నాగుబాముస । నేరుపునతాబట్టవలెనన్న । నాగస్వరంబున । సారిసారెకునూదవలెనన్న । చిరాగ్రినలేచి । తేరిచూచుచునాదునోరన్న । దర్పంబువిడచి । కేరినట్లూచు । ముద్దులిడునన్న । మరమీరినవారిసెల్లను । పారకరచును వినుమువానిని । గోరివట్టెదరు వారుగురువులు । చేరిమంత్రంబెరుగవలయును॥ దీని॥ ౨॥ నీరులేనితటాకమందున । వేరులేనిచెట్టుమొలచెను । పేరులేనిపక్షినిలచి । కారుకూతలు కూయుచుండగ । నోరులేనిచిదాలమెక్కెను । వృక్షాగ్రమందున । చేరిపాంచుచు జూచుచుండేను । అపక్షిచేష్టలు । వారకనుగని । నవ్వుచుండేను । అంతటపక్షి । కేరుకేరుననరుచపోగేను । మీరిపటురోషమునశకము । క్రూరబుద్ధిదలంచికని । పాకారణముగ । భ్రమింగివానివికారరూపం । బణదిపోయెను॥ దీని॥ ౩॥ చెట్టుమీదమగలవు రెండు । పుట్టలందున రెండుపాములు । మిట్టిమిట్టిపడుచుమండగ । పట్టుకొనగవాటిమీదను । దిట్టమైనరెండు గ్రుడ్లన్న । అందునొకటి । పిట్టచక్కనిగుడ్రిదుమడుసన్న । ఆగ్రుడ్డులోపల । ఋట్టినొకచెలి చోద్యముగనన్న । ఆనాటికదుపున । బుట్టినొకమర్కటముగనుమన్న । అట్టిమర్కటమస్తకంబున। బుట్టినొకపెనుభూతమంతన। నట్టివెలుగుచునున్నజ్యోతిని। పట్టుకొననేర్పరుగవలయును॥ దీని॥ ౪॥ రెక్కముక్కులేనికాకి । దిక్కులెల్లనుదిరిగిరాగను । ప్రక్కనుండినక్కపిల్ల । గ్రక్కునమదిగ్రమింగుచుండగ । దిక్కులేకను నవలపోగేను । చటుకుననోటినొక్క । గ్రటుకున । భ్రమింగిపోయెను । అంతటకోతి గొక్కరో । కోయనికూసేను । మరియొక్కవింత చక్కగావినుమింతు భువిలోన ముక్కువాతొ ఒక్కదోమ। నిక్కగజముల నెనమిదింటిని । స్రక్కగాని । దిగమ్రింగి । చనితాసెక్కడ । చెయిచిక్కకుండెను॥ దీని॥ ౫॥ నన్నెకిక్కన తోటలోపల । నన్నెదిద్దరు పూలుగోయగ । సెన్నెదిరుకులవాడుచూచి । నన్నునెగలుచేసిపిలువగ । పాన్నదాటుకుపోయినిలచిరి । అంతటవాడు నన్నుతెరగ్రిగ జేయబూచిరి । మన్రోయనగ । నన్నువారంవారుజేరిరి । మురుకనుబూచి । కొన్నమగదని నతులగూడిరి । వరికించిమూడగ । నన్నుగాదుకని సాదరించిరి । కొన్నిదినములు గడచినంతట । నన్నుతంత్రి

ని - పెండ్లియాడి । అన్నభావము జేసి । ఆదివరకున్న రూపము । విడచిపోయెను॥ దీని॥ ౬॥
కల్లగాదిది వినుము జెప్పెద । తొల్లి జరిగిన యంత సంగతి । యెల్ల సమయములందు జెప్పుటకు ।
నొల్లగాదిక వాక్యము మనుజుడా । తల్లిదండ్రియు లేక బుట్టెను । బుట్టిన వెనుక । తల్లిదం
డ్రులుగలిగియుండెను । తనవారు తనకు । పెండ్లి లేకను సముబుట్టెను । కులమొంది
రాయని । యెల్లవారికింక స్త్రీపురుషులు దిచేను । కర్మకాండములు లేకను । కడవనొక్కటి బట్టి
గట్టిగ । యెల్లవాల్లకీవాని విభ్ర । తెలుపువారలు । తోడిపోయెను॥ దీని॥ ౭॥ గురుక
టాక్షము లేనివారికి । మరుగుపదములు । తెలియవెందున । నరమరలు లేనట్టి గురువుల ।
వడిగియనుభవ । మైన వాక్యము । వివరముగ దెల్పెదను వినుమన్న । యీ భావమును మదె
ది । తరచి తరచి గ్రహించవలెనన్న । యీ ప్రకృతి గుణములు । మరచి సద్గురు చేరవలెన
న్న । గురిని లిపి సత్యము । నిరతిముగను తాబల్కవలెనన్న । సరసముగ యీ తత్వము
మగని । పరమహంసలు సంతసిల్లగ । ధరను మంతిని వేంకటార్యులు । స్థిరముగా రచి
యించె తత్వము॥ దీని భావము తెలియవలెనన్న॥

గీ॥ క్ష్మారవరున నెంత । మేలు జేసినగాని । కీడు దెచ్చువాడు । రూఢిగాను । ఘను
లు పాలుద్రావి । పరగ విషమిచ్చినట్లు । ధరను యడ్లరామదాసు పోవ॥

—* నాదనామక్రియ రాగము - ఆటతాళము *—

౯౦॥ తత్వము॥ మాయామోహము వినుమన్నా యేల । యీమాయదాసులతోడ మగల
గానేల । కామవస్త్రము గట్టనేల । ఆత్మారామ మనసాని నేల॥ మాయ॥
౧॥ తనగర్భియములాజెక్క । ఆహారోపసంతకులాను । నేల । దేవ భా
షలతో పకేల । పరరూపదాలను పాడి । దూరగానేల॥ మాయ॥ ౨॥ ఉరభామలను
గోరనేల । అల్లపరధనములకై । ధ్రీనువడానేల । బోరతనము జూపనేల । నెప్పుత
రముగాని నరుల । దండింపనేల॥ మాయ॥ ౩॥ బూటకంబులు నమ్మనేల । పొట్టకూటి
కైపరకూడు । గుడువగానేల । నీటిబుగ్గని నమ్మనేల । బొమ్మలాటలవంటివి । నేయుమా
టలింకేల॥ మాయ॥ ౪॥ మాట లేదు నిజములోనా । ముక్తిదెల్పినపాటగాలేదా
మూడు దెయ్యంబనగ లేదా నల్లకాటి కేగినవాక । లేటపడరాదా॥ మాయ॥ ౫॥ ఆలుబిడ్డ
లు వెంటరారు । చెయ్యి కాలాడువరకు । నీకగానని పోను । కాలుచెయ్యుడిగిన రారు
అంత్యకాలమందు నటితో । కడతేరబోరు॥ మాయ॥ ౬॥ రామదులకు వ్యందరా దా ।
లోనకలుషేంద్రియములాడు । గట్టిగా రాద । తులు వతనము విడురా । సద్గురులవా

దములు। సన్మతిశాయిరా హా॥ మాయ॥ ౭॥ ఆరుమూడునుదెలుసుకోర। మూడారుమూ
డులాను। సమరియున్నదిర। కారణామదియెనమ్మయుర। మూర్ఖాకారముపై ప్ర
కృతి। కోధారమైనవిరా॥ మాయ॥ ౮॥ అష్టకములమందున్నదిర। పరమనిష్టచేతనుదృ
ష్టి। నిల్పికనుగొనర। సృష్టికావైబరగుకనర। చాలకష్టమైందితెగాని। కనరాదు
సొపేరా॥ మాయ॥ ౯॥ గురుపాదములుబట్టుకొనర। సద్గురుబోధలనుబట్టి। గురుతుగన్గొ
నర। గురిలోనగురువున్నాడనర। అల్లగురువావిసునవెల్గు। గూడియుండునరా॥ మా
య॥ ౧౦॥ పరమార్థముసుప్రకాశంపుమున। కల్లగురువులాజేరి। సిగురిబోగొట్టకుర।
ధరనుషజ్జనుడౌనివిరో। ఉల్లకరుణ వేంకటరత్నకవి జేసమనరా॥ మాయతనవును॥

గీ॥ కనుకపశువుచేయు। క్రియలచేమనుజునకు। క్షీరములునొసగును। కోంకలర।
ఉత్తమపురుషుల। తత్త్వమెట్లురయును। ధరవయన్దరాసు దాసపోష॥

—* పాదనామక్రియ రాగము - ఆటతాళము *—

రాగ॥ తత్త్వము॥ మాయామూర్ఖ [illegible] యున్నది। చూడమనసు తింపగునట్టిచిన్న
ది। ఆహా మాయమోటలుగాను మదిచెంచిచూడగ। పసనాస్త్రిబద్ధ్రోయుచున్నది॥
మాయ॥ ౧॥ చూడకక్కనుగా [illegible] ఆరుమెడలపైగూర్చున్నది। అయ్యారుమె
డలుదాటి। యూహలతానుజూచితే। సిద్ధుజోక్రైపరగుచున్నది॥ మాయ॥ ౨॥ సార
మెరిగినదానవన్నది। సంసారములోబాదన్నది। వహ్వా। సారరహిత। సంసారసా
ధులతోడ। సరసమాడుచు నవ్వుచున్నది॥ మాయ॥ ౩॥ ఆరుమూడునుదాటియున్నది:
చాలిగారటులతో వెలుగుచున్నది। ఆయారుమూడునుదాటి। ఆవ్వలాజూచితె। అంత
తానై వెలుగుచున్నది॥ మాయ॥ ౪॥ సరసిజకరమొక్కటున్నది। అందుసరసిజమును
గనుగొన్నది। తెల్లసరసిజమందున। సారమంతయుగొల్లి। పరమహంసై జూచుచు
న్నది॥ మాయ॥ ౫॥ పరిదుపిన్నలలోన ఉన్నది। తానెందుపేరుకనాదుచున్నది। ఆ
పట। అందుపిండ బ్రహ్మ [illegible] దూరమైపోవుచున్నది॥ మాయ॥ ౬॥
మాటిమాటికి [illegible] చున్నది। [illegible] యున్నది। [illegible] తోటి।
[illegible] మూలమంత్రముగ
[illegible] న్నది। ఆమూడుమూర్తుల జూడుచున్నది। మూలమంత్రంబందు। మూడుమూ
ర్తులెల్ల। మూలాధారునిగూడియున్నది॥ మాయ॥ ౮॥ గురుపాదములుపట్టుచున్నది।
తెలిసికమూలముదెలియుచున్నది। గురుమూలమునుదెలిసి। గురిగన్గొజూచిన। గురిలో
నగురువునేనన్నది॥ మాయ॥ ౯॥ గురురూపమున వెల్గుచున్నది। వహ్వా। గురువూరాగు

ధన్యావేనన్నది । కరుణామంతిన । వేంకటరత్నదాస । వ్యక్తమలయుంచిన సూర్యున్న
ది॥ మాయపురం॥

గీ॥ ప్రాణహానికంటె పాపమింకెయ్యది । గానప్రాణహాని జేయరాదు । జీవకో
టియెల్ల । శివునిస్వరూపము । ధరనుభద్రరామ దాసపోష॥

—* నాదనామక్రియ రాగము- ఆటతాళము *—

కీ॥ ౨॥ తత్త్వము॥ దీనిభావముదెలియర । ఆనందమదిని జెందర । దీనర్థమెఱుఁగు
నపరమపదముని । అమలినమగు గానామృతము॥ దీని॥ ౧॥ రెక్కలుమొక్కలేనివాని । ది
క్కులన్నియుదిరిగెర । ధిక్కరించి లోకదోమదాని క్రమ్ముకను దిగమ్రింగెర॥ దీని॥
౨॥ చావులేనిదివరవమున్నది । నీళ్ళుయుదిశోధించర । దేవుదేయీపాదుఘటముకు ।
జీవుడామెను జూడర॥ దీని॥ ౩॥ కొండమీదను రెండుపాములు । బెండుగనాతించర ।
కుండలాగ్నిమునందుమండెదు । దంతిగురుదయకోరర॥ దీని॥ ౪॥ నాదభేదముమూనర ।
ఆధారచక్రముమీదర । సాధుసద్గురుబోధవిని । వేధానివైమూర్త్యుందర॥ దీని॥ ౫॥
కాకిటముగనమ్మర । యీలోకమంతయుమాయర । జోకతోడాకాశమదనై ।
లోకమూనుపాలించర॥ దీని॥ ౬॥ వాటిగమంతివవేంకట । దేశమునబ్రాజించర । భా
స్కరంబుగభద్రరాము । దాసుడిది యోచించెర॥ దీనిభావముదెలియర॥

గీ॥ తలచినకార్యంబు । తక్షణంబునజేయు । కారకాదుభూపతి । కాదుమునైన ।
భక్తవలుపమున్న । ముక్తికిపోవుట । ధరనుభద్రరామ దాసపోష॥

—* మోహన రాగము- ఆటతాళము *—

కీ॥ ౩॥ తత్త్వము॥ యెందుకీఇహపాపముగోరదవు। ఓపెద్రిమనసా॥ యెందుకీఇ
హపాపముగోరదవు । యెందుకీఇహపాపముగోరక । ముందువచ్చెటి చేటుగానక । నీ
టిపైవెలకొన్నబుద్బుద । శాశ్వతంబనితలచ నేటికి॥ యెందు॥ ౧॥ ఆలిబిడ్డలుయనిరి
యుతిలో । కాలుమెపెటిదికిఁదెలియక । మేలుకోడిలోననివె । కాలచక్రము తిరిగిపో
యెను॥ యెందు॥ ౨॥ రామగుణములుగట్టకను । పరభామలనుగని భ్రాంతినొంది । రా
మనామము । మరచిభువిలో । పామరత్వమునొందుచుంటివి॥ యెందు॥ ౩॥ దుర్మార్గ
వృత్తినిమెలగుచును । సన్మార్గమేదో దెలియనేరక । సర్వకాలంబైనచిత్తమునభంగ్యం ।
మురుగుదెలియని । మాటలాడెదు॥ యెందు॥ ౪॥ నాదభేదముచేర । నీవపరాధములు ।
వైపెట్టుకొనుచును । సాధుసజ్జనబోధదెలియక । బాధలొబడిబాధనొందెదు॥ యెం

చ॥ ౫॥ దానిగామంతినవేంకట । పరగురునికరుణారసంబున ఆశాపాశములన్నిరోసి। కేశవునిమతిజేసిపొగడుము॥ యెందు॥ ౬॥ క్రూరబుద్ధినిభక్తవరులను । వేరుశాయకు యెంతమాత్రము । ధరణిలో శ్రీయడ్లరామ । దాసుమాటకు । మీరకడచెదు॥ యెందు॥

గీ॥ శృతిస్మృతేతిహాస । సూత్రంబుదెలిసియు । మతభేదములయందు । మర్మమెరిగి । సమ్మతులకుమనస్వాతిసేవకదా । ధరనుయడ్లరామ దాసపోష॥

—* మాయామాళవిగౌళ రాగము- ఆదితాళము *—

రా॥తత్వం॥ చెదరిపోకనిలుమ।మనస । హృదయకమలమునను। ముదమునసద్గురు। పదములువదలక । కుదురుగనియుండు । గదముచుపదపడి। చెద॥ ౧॥ చర్మనాటకమును । గనిగురుధర్మముపదవకుము। మర్మమెరిగి సత్కర్మవ్పచును । నిర్మలమున । నీనిజమువడెలియుచు॥ చెద॥ ౨॥ మూడువేదుకలను । గూడెడివాతో చెదుమదృఢము । నేడునీకుమేలోదుశేడు । యిదిచూడుమునిమనిపు । గూడినవేడుక॥ చెద॥ ౪॥ జాతిభేదములనూజేయుచు । నూతినిబడబోకు । పాతకములు విపరీతముచేయకు । ఖ్యాతిగతత్వాతీతశ్రుఫునివై॥ చెద॥ ౫॥ బంధముక్తియనెడి । భ్రమలనుపొందవలదుమనమి । ముందునీవుయెందుండివస్తివో । అందునసీవానందమైయుండుమి॥ చెద॥ ౬॥ పరిపరివిధములను । నీనిజగురుతుడెలియవలెను। ధరలో శ్రీమంతిన వేంకటగురు । వర్యులు నీవును । ఒకటేయనుకొని॥ చెద॥ ౭॥ అఖిలరూపములను । నీవెఅయినతేజమనియు । ప్రకటముగ శ్రీయడ్లరామ । దాసుడురచియించెను । లోకవిచారణ॥ చెదరి॥

గీ॥ యేకాక్షరినిగూర్చి । యేద్కతోజపియించు । లోకమునయట్టి । వివేకులెల్ల । రాకపోకలులేని । రహస్యంబుగాంతురు । ధరనుయడ్లరామ దాసపోష॥

—* మాయామాళవిగౌళ రాగము- అటతాళము *—

రా॥ తత్వము॥ ఓంఓంఓంఓంఓంయనుమా । ఓంకారప్రణవనాదమువినుము। అహంబ్రహ్మస్మిఅనెడిశృతిని । నీఆత్మనుఐక్యము । జేసుకొనుటకై॥ ఓంఓం॥ ౧॥ పుట్టుటగిట్టుటలేదుసుమీ । పరిపూర్ణాకారాగమిది విడువకుమీ । గుట్టుదెలసియీవట్టి భ్రాంతిలో । పట్టుబడక । యీబట్టబయలుగని॥ ఓంఓం॥ ౨॥ యెక్కువతక్కువయనుప్రకృతిలో । చిక్కుబడక ముఖ్యముగనుము । నిక్కముగ మట్కమలంబులపై । యెక్కిబ్రహ్మము । చక్కగగాంచియు॥ ఓంఓం॥ ౩॥ తనువుజూచుకొని భ్రమయకుమా । తనలోగుణుసెరుగుట ఘనముసుమీ । వినయముతో కమపాపలపోవల । అను

స్వరూపమును । బెనగిఘనముగను॥ ఓంఓం॥ ౪॥ సతులుసుతులు బాంధవులుమనకు । పరగతులుజూపగలేరుసుమీ । మతినినమ్మకుని । హితవుగనమ్మితె । వెతలుదీర్చి రక్షించుసుమీ॥ ఓంఓం॥ ౫॥ ఈవనములుయను పాశబంధములు । గోసివిషయములు । రోయుసుమా । భాసురముగ శ్రీమంతినవేంకట । దేశికులనుగని । ఆశ్రితుండవై॥ ఓంఓం॥ ౬॥ నర్వమునీవైనావుసుమీ । యాత్మరూపమెరుగుటె । ముక్తిసుమీ । నిర్మలమున శ్రీయడ్లరామదాసుడు । బోధించిన । ధర్మమువిడువక॥ ఓంఓంఓంఓంఓం॥

గీ॥ అక్షరంబులురెండు । మక్షిలోబరియించి । దృశ్యములలోపల । దృశ్యాగాంచి । తత్స్వరూపమనుచు । దలతురమనస్కులు । ధరనుయడ్లరామ దాసపోష॥

—* అసావేరి రాగము- ఆదితాళము *—

౧౬॥ తత్వము॥ సోహం సోహం సోహం యనుచును । సుఖముసొందవలెరా। దేహము గేహము మీదనుమోహము । ద్రుంచివేయవలెరా॥ సోహం॥ ౧॥ త్రిగుణములనియెడి । పగవాళ్ళనుగని । తెగవేయగవలెరా । వగవకఅరిషడ్వర్గబాంధవుల । తగలబెట్టవలెరా॥ సోహం॥ ౨॥ కోరికలనియెడి । నరకకూపమున । జారకయుండవలెరా । తర్కములాడక । తామసగుణమును । గోరికచంపవలెరా॥ సోహం॥ ౩॥ స్థిరతరముగ। నీలోపలహాతలాల। కొరతసేయవలెర । కరతలమైన షట్చక్రవలిలతో । కలసియుండవలెరా॥ సోహం॥ ౪॥ ఈషణత్రయమును । విడచియుగురుని । ఉపాసనజేయుమురా । వాసిగామనసహస్రమందు । జగధీశునిగనవలెరా॥ సోహం॥ ౫॥ మేలుగమంతిన । వేంకటార్యగురు । కీలుదెలియవలెరా । పాలభాగమున । వాలలాడుగురు। లీలజూడవలెరా॥ సోహం॥ ౬॥ మతిమంతుడవై । ద్వితీయాక్షరమును । స్తుతియించగవలెరా । అతులితముగ శ్రీయడ్ల । రామదాసుడు । యనుభవమిదిరా॥ సోహంసోహం॥

గీ॥ చతురాక్షరిమంత్రి । ధ్యానంబుసేయుచు । హితశత్రులార్గురిని । హతముచేసి పతితునల్పవాడు । అతనిపోబ్రోవంటు । ధరనుయడ్లరామ దాసపోష॥

—* నాదనామక్రియ రాగము- ఆదితాళము *—

౧౭॥ తత్వము॥ నారాయణ । నారాయణ । యనుచును । నమ్మిస్మరించుడిజనులార । అరమరలేకను పరమాత్ముడుమిము । దరజేర్చునుసజ్జనులార॥ నారా॥ ౧॥ కామక్రోధలోభమోహములు । కాల్చివేయుడిజనులార । నిమముతోగురుధ్యానము । ద

లచియు । పామరమణచుడి నరులార॥ నారా॥ ౨॥ పాపపుణ్యయుగము నెడి । భ్రాంతి
లో । బడిచెడిపోకుడి నరులార । చూపుసిలపి । యాపాపలలోపల । దీపముగనుడీ జను
లార॥ నారా॥ ౩॥ మోసగాండ్ల । నెడబాసి దేశికుని । యోచన చేయుడి నరులార ।
చేసిన ఘోరపాపకర్మ మెడ । బాసిపోను సజ్జనులార॥ నారా॥ ౪॥ నామరూపక్రియ తే
నిదానికై । లక్ష్యముంచుడీ నరులార । క్షేమమీర పెనుబైలు జేరుటకు । ప్రయత్నించుడీ
సజ్జనులార॥ నారా॥ ౫॥ భాసురముగ । మంతిన వేంకటగురు । రహస్యము సతతము । న
రులార । ఆశతో మది నతియుంచిన మోక్షము । గాంచి సుఖింతురు । నరులార॥ నా
రా॥ ౬॥ ముఖపద్మములపై । సఖియను గూడి । సుఖము నుబొందియు । నరులార । ప్ర
కటితముగ శ్రీయడ్ల । రామదాసుడు రచియించెను జనులార॥ నారాయణ।

గీ॥ పంచాక్షరిమంత్రమును । స్మరించియు । యీప్రపంచ భవ పాశములు ద్రుం
చివైచి యెంచి పరమిదియని వహించు వాడె యోగి । ధరను యడ్లరామ దాసపోష॥

—* నాదనామక్రియ రాగం. ఆట తాళం *—

ప॥ తత్వము॥ నమశ్శివాయ । యనుచును బ్రహ్మ । నందము నొందుచు నుం
డవలెరా । అవశ్యముగ సద్గురు । చరణములకు । నమోస్తు తేయని । నుడువవలెరా॥
నమ॥ ౧॥ పొంకమలర గురు । పాదపంకజము । శంకలేక సేవించవలెరా । సాంఖ్యతా
రకమనస్క యోగములు । సద్గురు కృపచే నెరుగవలెరా॥ నమ॥ ౨॥ పంచేంద్రియము
లు । పంచప్రకృతిని । జయించి బ్రహ్మము గాంచవలెరా । అంచితముగ షోడశ భావ
ముచే । అచలము తానై యుండవలెరా॥ నమ॥ ౩॥ లోపల వెలుపల । చూపుల రూపు
ల । వ్యాపకమై తానుండవలెరా । యూపురేపు యను । మాయను దిక్కని । దీపము తా
నై దీరవలెరా॥ నమ॥ ౪॥ అండపిండ బ్రహ్మాండ స్థానమున । కుండలాగ్రమున నుండవలెరా
దండిగా మభూమండలమంతయు । నిండి అఖండమై యుండవలెరా॥ నమ॥ ౫॥ ఇలలో
శ్రీమంతిన వేంకట । గురువులవల । నీఫలము ందవలెరా । పలుమారులు యోనులలో బు
ట్టని । స్థలమునందు । తా నిలువవలెరా॥ నమ॥ ౬॥ కోటి విద్యలు కూటికే । యిదిబూ
టకమని । నోటను చాటవలెరా । సాటిలేని శ్రీయడ్లరామ । దాసుని మాటలు । చెవి నా
టవలెరా॥ నమశ్శివా॥

గీ॥ కలగా మొదరటంచు । కలియుగములో బాధ । నిరుపదలియ లేదు । స్థిరతర

ముగ | దరచిమాదజాడ | దాసిపోకతఱయుగు | ధరమయడ్లరామ దాసపోష॥

—* నాదనామక్రియ రాగము- అటతాళము *—

౯౯॥ తత్వము॥ దీనిభావము దెలియవలెనయ్యా | నరులారమీరు | దేహవాసనవిడువగదరయ్యా॥ దీనిభావము దెలియలేకను | దేహవాసనవిడువజాలక | గాఢమోగము దాల్చిపుడమిని | మూఢులైచెడిపోవనేల॥ దీని॥ ౧॥ పురుషులేనాకపురుషు | మబ్బులేనాకవానగురిసెను | వానగురిసినకారణముచే | సోమసూర్యులు సాముజేసిరి॥ దీని॥ ౨॥ ధారుణీతలమందు నవద్వార | నగరపురమందుయిద్దరు | వీరవర్యులుగూడి | ఆకసవీధులకునపుడెగసిపోయిరి॥ దీ | ౩॥ అధరారేయిని లేచిఖేచరి | ముద్రయోగముజేయువేళలా | రుద్రరామాభద్రుల | రూపనామక్రియలులేవు॥ దీని॥ ౪॥ మూడుగెలచిమూడువిడచి | మూడుమాదారింటనిలచి ఏహాకిటికిలో చూడమీద | చుక్కచూడగతానుతానై॥ దీని॥ ౫॥ యింతరహస్యము తెలుసజేసిన | హితగురువుమంత్రిన వేంకట | యతియుమర్మము దెలియకున్న | మతిలేకచెడిపోయినారుగొందరు॥ దీని॥ ౬॥ వాసిగక్రియడ్లరామదాసుమన | హేకాంతభావము | వింతదెలసిన మహాత్ములకు | వంతోషముపరిపూర్ణయోగము॥ దీని॥

గీ॥ ద్విదళకమలమందు | దివ్యమౌ పాశగాంచి | ముదముతోడమనసు | ముదుర పరచి | రాదువలేని బ్రహ్మ | పదవినొందుటముక్తి | ధరమయడ్లరామ దాసపోష॥

—* మాయామాళవిగౌళ రాగము- అటతాళము *—

౧౦౦॥ తత్వము॥ ఆనందమానందము | సద్గురుసేవ | ఆనందమానందము | ఆనందమానంద | మాయెసద్గురుసేవ | మౌనులైకోర్చున్న | మహనీయులకుబ్రహ్మ॥ ఆనంద॥ ౧॥ మనసుమనసును జెనసి | కమపాపములుగలసి | వినయములరగ గురుని | చెనగిగనుగొనువారి॥ ఆనంద॥ ౨॥ గురుకృపపొంది | దుర్గుణములన్నియురోసి | గురుభావమెరిగిన పరమభాగవతూల॥ ఆనంద॥ ౩॥ గురువుదెల్పినయాపంచాక్షరిస్మరియించి | ధరలోయాధారమున | మరుగుదెలసినవారి॥ ఆనంద॥ ౪॥ వాదభేదము మాని | సాధుబోధయునెరిగి | స్వాధిష్టభావము | సాధించువారికి॥ ఆనంద॥ ౫॥ ఫణిరాజునైమన్న | గుణవంతుకృపచే యామణిపూరకమునైన | ఋణమునిల్పినవారి॥ ఆనంద॥ ౬॥ వనిబోనిమానవులు | ఘనమైయున్నటువంటి | అనాహతమునజేరి |

ఘనతనొందినవారి॥ కానంద॥ ౩॥ ఆశలన్నియుగురుని । పాశముచె బెగవేసి । విశుద్ధమునజేరి । వివశులైనవారి॥ కానంద॥ ౮॥ హంసతానగూడి । అజ్ఞేయమునజేరి । సంసారిలోమన్న నరహూలకెల్లను॥ ఆనంద॥ ౯॥ ధరలోమంటినవేంక । టార్యాల । కృపనొంది । ప్రణవమాకర్ణించె । సర్వజ్ఞులకెల్ల ॥ ఆనంద॥ ౧౦॥ విద్యా రారమ్మని దొడ్డబోధయుదెల్పి । యడ్లరామదాసు । నేలీనగురుస్వామి॥ ఆనందమానందము॥

గీ॥ సకలశాస్త్రంబులెల్లను । చదువజనువ । తర్కాదాదెలియనేరడుయెన్నడైన। గురునిజేరినయట్టి । గురుగుదెలియగవచ్చు । ధరనుయడ్లరామ దాసపోష॥

—* మోహన రాగము- అటతాళము *—

౧౦౧॥ తత్వము॥ యెన్నిశాస్త్రములైనెసమువుచ । గురువరులుజూపిన । పున్నచెన్నిటిబయలుగనువడున॥ కొన్నిదీక్షలచేతతనలో । మన్నచిద్రూపమునుజూచి । ఆపన్నరక్షకమైనిమంత్రము । జపనజేయుచునున్నయోగుల॥ కెన్ని॥ ౧॥ అవనిలోశివ రాజయోగులు । ఆధారేయునిమొల్కొని । తనహృదయలింగము । శుద్ధపరచితెరువుగాంచిన పరమపురుషుల॥ కెన్ని॥ ౨॥ యిలమూడుగుణములు । విడచితనలో । ఈడపింగళజాడగని । కడకుడమైనెలకొన్నఎరుకల । చేడిసోహముగన్నవారల॥ కెన్ని॥ ౩॥ సాంఖ్యతారకమనస్కయోగము । చెప్పగలగురుదానిజేరి । కరుణదీరగగురుకటాక్షము । లనుభవించెడిపరమపురుషుల॥ కెన్ని॥ ౪॥ పూర్వజన్మసాఫల్యమున । యీపుడమిలోనరజన్మమై । శ్రీహరినిప్రార్థించెటిభక్తుల । నాశ్రయించిన । శిష్యగణముల॥ కెన్ని॥ ౫॥ పంచవర్ణాలగుక్రమున । సాధించగలబలవంతులై । శాంత్రచేఅరింటిని । ఒకటిచేసినయోగపురుషుల॥ కెన్ని॥ ౬॥ అందముగధరయందుదాసుల। బొందుగోరుచుయడ్లరాము । దాసుడెల్పితత్వమున । కన్వయముజేసిన । అచలమూర్తుల॥ కెన్నిశాస్త్రము॥

గీ॥ అమ్యాలకరుణచే । అష్టపదములద్యంచి । శ్రేష్ఠమైనపదవి । జెందగోరి । కష్టపడెదువాడు । గాంచునుబ్రహ్మంబు । ధరనుయడ్లరామ దాసపోష॥

—* సావకాపుక్రియ రాగము- అటతాళము *—

౧౦౨॥ తత్వము॥ దీనిభావముదెలియర : దుర్గుణములనెడబాయర । దీనర్ధమేపరమాత్మయని । నీలత్మలోనెరిగుండర॥ దీని॥ ౧॥ నాదభేదముమాపర । మన

ము ప్రనది పొరుగూరుర । యీపక్షి దెల్పిన మాటలన్నియు । తక్షణము రూపించరర॥ దీని॥ ౨॥ ప్రాకటముగ నమ్మర । యీలోకమంతయు మాయర । రాకపోకలు లేని చోటను । రాజువై యుండరర॥ దీని॥ ౩॥ మాయమాటలు మానర । యిది మట్టిబొమ్మని దెలియర । దేవుడే యీపాడు ఘటముకు । జీవుడాయెను జూడర॥ దీని॥ ౪॥ అడవిపందులు మూడు తనలో । ఆటలాడుచు జూడర । కాసియున్న కాకిపిల్ల । గటుకుమనిది గమ్రింగెర॥ దీని॥ మదపుటేనుగులామె జోడు । పొదలచాటున జేరర । యీగుట్టు దెలిసిన గుడ్లగూబ । గటుకుమనిది గ్రమింగెర॥ దీని॥ ౬॥ తొమ్మిది కాలువలు చెరువులో । దున్నలైదు పరుండెర । చెరువు ఒడ్డున మున్నకొంగ । చేపలనిది గ్రమింగెర॥ దీని॥ ౭॥ కొండ కలువలు గొందు గూడి । మొండి కొత్తదు జూడర । గండుచీమ కటాచ్చి కొంటిని । కరదిత్తిన్న గ్రదిప్పర॥ దీని॥ ౮॥ కన్నులకు గనబడదుర । సద్గుణము సాహసు రాలుర । మేరుశిఖరము చాటునుండి । కేరుచున్నది జూడర॥ దీని॥ ౯॥ దీని సూటి గ్రహించుటకు దుష్టులకు గోచరము వదుర । బుద్ధిమంతులు సిద్ధులకు । దీనధర్మమునగ నెంతర॥ దీని॥ ౧౦॥ ధరణిలో శ్రీకాకినాడ పురమున కాపురముర । గుప్తమాట దెలసిన । యడ్లరామదాసు పాట గ్రహించర॥ దీనిభావము॥

గీ॥ నవద్వారపురములో । నాత్మ గనలేక । తిరిగితిరిగి చెడుదు । పుడమిలోన । జడమతుల కాపూరి జాడ తెలియగ రాదు । ధరను యడ్లరామదాసపోష॥

—* నాదనామక్రియ రాగము- ఆదితాళము *—

౧౦౩॥ తత్త్వము॥ యీపూరికి దారిదే గదా । గురురాయలు దెల్పిరి వరేశ దా । దారికి ఎదురై మాకు నక్కములు । దాటుచు మిక్కిలి యరిగె గదా । మొక్కవైన యే కాదరి తక్కల । కెదురుకోని మదము జెగదా॥ యీపూ॥ ౧॥ పూరుకు దిగు భుజం దుఃఖితులు । పూదమపూజను గదచె గదా । పూదగ పూదగ పూరు గదలి । యది పున్న స్థలము కెదురుతుంది గదా॥ యీపూ॥ తొమ్మిది వీధుల పూరు గద । దీనిలో నకొంచరెదు గారుగదా । పొందుగ గురుకృప నొందిన వారికి । పూరు ధ్రింతి మరిలేదు గదా॥ యీపూ॥ ౩॥ పూరుకు వెలపల ఆరు సింహములు । జోడుగ లసి జత గూడె గదా । పూరులున్న వస్త్రాదు లైదు గురు । పట్టివంచక మాలె సెగదా॥ యీపూ॥ ౪॥ పూరుకు మధ్యను పున్న శంకరుడు । గారడి చేయుచునుండె గదా । సారమైన గురు కారణమైతె । గారడి తన కవలింగదా॥ యీపూ॥ ౫॥ గురుకృప చేతికి దొరికె గదా । మగుణములు ధన్యంబాయె గదా । యీ

ధరలోయడ్లరామదాసునకు । దైవసహాయమొకటాయెగదా॥ యీశ్వరికి॥

గీ॥ గురుసన్నిధిని జేరి । గుణములన్నియురోసి । పరమునందుమనసు । పదిలపరచి । స్థిరముగాభక్తులు । తరియించుమార్గమిది । ధరనుయడ్లరామ దాసపోష॥

—* హిందుస్తానికాఫి- అటతాళము *—

౧౦౪॥ తత్వము॥ యిలనుసద్గురుసేవజేసితె । ఫలములేమిటిగురువర । యీధరనుసద్గురు । కృపనుపరముకు । దారిదొరుకును । శిష్యుడ॥ ఇల॥ ౧॥ పంచభూతములేస్థలంబున । సంచరించునుగురువర । పంచభూతములైదుగూడి । ప్రపంచమాయెను । శిష్యుడ॥ యిల॥ ౨॥ మూడుకాల్వలుదాటమంటి । రదేమిటోసద్గురువర । ఆశలేయు: పాశములు । తెగగోసివేయర శిష్యుడ॥ యిల॥ ౩। తిరుగజపమాలద్రేశ్యను । త్రి[illegible] ను । గురువర । ముందుతనసద్గురుడుదెల్పిన । మూలమంత్రము శిష్యుడ॥ యిల॥ ౪॥ ముక్కుచెవులునోరుకన్నులు । మూసుకొలను । గురువర । అదేషణ్ముఖిముద్రయోగుల । సాధనమురా । శిష్యుడ॥ ౫॥ నలువిధంబులవాదభేదము । లాభమేమిటి గురువర । వేదశాస్త్రపురాణగాథలు । వెర్రిబోధలు । శిష్యుడ॥ యిల॥ ౬॥ గురుశిష్యుల । పరమరహస్యము । దొరుకునెట్లది గురువర । యీధరనుయడ్లరామదాసుని । యడిగితెలియర శిష్యుడ॥ యిలను॥

గీ॥ శిష్టులనిందించు । బుద్ధిహీనులకెల్ల । సద్గురులుదెల్పిన । సుఖములేమి । ముక్తులకెటువలె । మోక్షంబుదొరకును । ధరనుయడ్లరామ దాసపోష॥

—* మోహన రాగము- అటతాళము *—

౧౦౫॥ తత్వము॥ కుదురుపడుటకు సాధ్యము । యిలమూఢులకుమది । కుదురుపడుటకుసాధ్యము॥ కుదురుపడుటకు సాధ్యము । గురుపదములను । హృదయమునదలచక । పెద్దలపరగవిధముదెలియని । మదరమూటలవెధవలకుమది॥ కుదు॥ ౧॥ సిద్ధముగయిదినమ్మము । మొద్దులకునెల్ల । సుబుద్ధిగలుగ । నిబద్ధము । ఒద్దికాతోపిన్నపెద్దల । హస్తనిలుపకరస్తుజేయుచు । కొద్దిపనులకు సిద్ధపడుచును । పొద్దుగడిపె । ఎద్దులకుమది॥ కుదు॥ ౨॥ ఎన్నివిధములుదెల్పిన । కొన్నాళ్ళకైనను । చిన్నబుద్ధులుమానన । తన్నుదెలియక కొన్నిక్రియలను । పన్నుగాగల్పించుకొనుచును । కన్నులాగ్రమునందున్న । బ్రహ్మన్నునెరుగని । దున్నలకుమది॥ కుదు॥ ౩॥ ఎక్కడెక్కడదిరిగిన । ఇటుమం

టివారికి । ముక్తిమార్గమొందక్కునా । చక్కగానద్భక్తవరులు । నిక్కముగబోధింపు చుండగ । పెక్కుజాక్కులచేతసాధుల । వెక్కిరించేటక్కులకుమది॥ కుదు॥ ౪॥ మాదుయేదులుగడచునా । రాత్రిగతజలో । మన్నప్రోతమునూడుచునా । గూఢమైనటు వంటిరహస్యము । రాత్రిగాతాదెలియకను । పరచేడెలనుగని । గూడుమంతెతి । మూఢులుష్టగాడ్దైలకుమది॥ కుదు॥ ౫॥ నిందలాడుటమానునా । మాఖులకుబ్రహ్మ। నందమేదోదెలసున్నా । పొందుగామంతిన వేంకటానందగురు । పాదారవిందము। ముందుగాభజియించరమ। బల్చింపులాదెవంపులకుమది॥ కుదు॥ ౬॥ దాసులనుమాపిందినా । దోషముజులనవెడ । దాసినిముపదుగామన । దాసిగాశ్రీయక్షరామ । దాసు చెప్పనబోధవినకమ। నీచవృత్తినిదిరుగు । కామ క్రోధ లోభ మోహమనులకు॥ కుదు॥

గీ॥ వేదలరమేంద్రప్రీతిలేనివారు । భూతలంబునబుట్టినేమిఫలము । పొట్టలోమతట్టు । జననమైయున్నట్టు । ధరనుయక్షరామ దాసపోషు.

—* నాదనామక్రియ రాగము- ఆటతాళము *—

౧౯౬॥ తత్వము॥ హరిహరీ యాథరనుగుణవతి । ఆదరించిలోజాదర । తెరచిలోపేగురునిజేరి । పరమునొందినదావది॥ హరి॥ ౧॥ అర్తమానముభూడజేసి । ప్రస్తుతించినవాదది । మత్తురాలైఅర్తమాయల । మాటవినవిదిగాదిది॥ హరి॥ ౨॥ దుదురుగాతనభర్తమాటకు । యెదురుచెప్పనివాదదీ । పెదురుదుంతయుమేకపురుషుని । గదుముచున్నది । గాదిది॥ హరి॥ ౩॥ ధనముగలిగనతనగుణంబులు । నమలుజేసినదాదదీ । ధనముజాచియుపొంగి । తనదుగుణముమానదు । గాదిది॥ హరి॥ ౪॥ సరతమునుపద్గోష్ఠిగోరరకై । వెదకుచుండినవాదది । భర్తగృహమున । లేనిపొలము । పరుగులిడినదిగాదిది॥ హరి॥ ౫॥ కామక్రోధము లోభమోహము । కట్టిమేసినవాదది । ప్రేమతోవిటకాండ్రగూడను । కామసించెను । గాదిది॥ హరి॥ ౬॥ నిక్కముగపుట్టమలముగాకై । దృక్కునిలిపినవాదది । పెక్కుమాటలునేర్చితనలో । ముఖ్యమురుగదుగాదిది॥ హరి॥ ౭॥ జన్మపావనజేసికొనుటకు । ధ్యానముంచినవాదదీ । తన్మయంబునుబొందనేరక। తమువుమరువదుగాదిది॥ హరి॥ ౮॥ రాజయోగముచేతజన్మము । రద్దుపరచినవాదది। నిజముదెలియక । కుజనురాలై । ప్రజ్వలించునుగాదిదీ॥ హరి॥ ౯॥ యింతసద్గుణమభ్యసించిన । శాంతరూపుడినాదది । సంతసంబున । యక్షరామదాసుడిదిమాచించెర। హరి॥

గీ॥ అజ్ఞానమను తిమిరమును గొట్టివేయును । సుజ్ఞానమను । దివ్యసూక్ష్మము గను । ప్రజ్ఞావద్రైనట్టి । ప్రభుశ్రుతుగనవరచు । ధరమయడ్డరామ దాసపోష॥

—* యదుకులకాంభోజి రాగము- ఏకతాళము *—

౧౦౭॥ తత్వము॥ రామనామమంత్ర । రత్నములుదొరికెను । నాపాపురత్నము దాపెరామయ్య । భజనద్వారకెను॥ రామ॥ ౧। దుష్టజనులకలవిగాని । ధనముదొరికెను । అష్టాక్షరిమంత్రార్థసార । మందగల్గెను॥ శ్రీరా॥ ౨॥ గాలివంటివేటకుక్క గొలుసుదొరికెను । మేలుగలత్రికూటవీధి వేటలాడెను॥ రామ॥ ౩॥ యెరుపుతెలుపునలుపులలోరాము । పలుకదొరికెను । ఆచిలుకను । గూడుటకుసద్గురు । పైగదొరికెను। రామ॥ ౪॥ విరివిగాయీ పంచతెరలు మరుగుదొరికెను । విరుగుతరుగులేని రామయ్య స్మరణదొరికెను॥ రామ॥ ౫॥ ఘట్టిగాపద్మాసనమున । పట్టుదొరికెను । బట్టబయలైయున్న బ్రహ్మ గుట్టుదొరికెను॥ శ్రీరామ॥ ౬॥ కర్మేంద్రియములు । వరికెపూర । కత్తిదొరికెను । జ్ఞానేంద్రియములు । నేడుమూకుతోడుగల్గెను॥ శ్రీరామ॥ ౭॥ వృక్షనిలచియుక్కుతుదను । చుక్కదొరికెను । చక్కగతనయాత్మవంటి । చాయదొరికెను॥ శ్రీరామ॥ ౮॥ యిలనుమంతినవేంకటార్యగురువు । దొరికెను । యిలమూడుయోగములను । నేడౌషధము దొరికెను । శ్రీరామ॥ ౯॥ చదువుకంటెమూలమైన । పదవిదొరికెను । యీధరమయడ్లరామదాసు । కరువుదీరెను॥ శ్రీరామనామ॥

గీ॥ తన్నుతానిందించి । తత్వజ్ఞుడైయుండె । అట్టివానిజూచి । యవనిజనులు । కొట్టితిట్టినసేమి । కొదవలేదాతనికి । ధరమయడ్లరామ దాసపోష॥

—* నాదనామక్రియ రాగము- ఆదితాళము *—

౧౦౮॥ తత్వము॥ యెవరేమంటే భయమేమున్నది । యెరిగిన శ్రీహరిదాసులను॥ యెరిగినశ్రీహరిదాసులను । విధమెరిగిన భగవద్భక్తులను॥ యెవ॥ ౧॥ వాదభేదములు రెండునుమాని । గురుబోధభుజించినవారలను । సాధుసజ్జనులబోధదెలుసుకొని । మాధవునెరిగెటిమహాత్ములను॥ యెవ॥ ౨॥ రాకపోకలావారినిజూచి । రహస్యములెరిగిన వారలను । వదలకతనగురు । వరమంత్రము చే । కుదురుగనుండే హృదయులను॥ యెవ॥ ౩॥ లింగపురంబున । దొంగలుబట్టి । సంగతులెరిగినవారలను । రంగాయనియాగంగయమునలో । సంగముచేయుండే సరసులను॥ యెవ॥ ౪॥ కాసిగయడ్ల । రామ దాసు కృతిసేవింపఠించినవారలను । దాసహృదయ । సర్వేశునితో । పరిహాసములాడేవార

లవు॥ యెవరేమంటే॥

కం॥ చయ్యననద్గురుకృపచే। నాయాత్మనుగాంచిముక్తి। నొందెదుకోరకుౘ।
కాయములోపలనుండెడి। మాయకులనుగెల్చుటకు। సహాయంబిదియే॥

——— ఆత్మరామాయణము. శారదపాటమోస్తరు పాడవలెను ———

౧౦౯॥ దలతు॥ శ్రీసద్గురువులను మదినిగొలతు। పార్వతీనందనుని। ప్రస్తుతింతు। సరస్వతిని నిరతము నుతియింతు। బుధకవులనందరను। ప్రార్థింతు। సకలసజ్జనులనెల్ల గీర్తింతు। యోగముని శ్రేష్ఠులను। బూజింతు। త్రిమూర్తులను। క్రమముగదలంతు। తల్లిదండ్రులకు నమస్కరింతు। ఆత్మరామాయణంబు గవియింతు। యక్షరామదాసుండనైనలతు॥ గురుచరణా। శ్రితభరణా॥ ౧॥ వుండూ॥ మాన్యమనెడి యాకాశమునయుండు। మోక్షమను అయోధ్యానగరముండు। పరబ్రహ్మమనియెడి। దశరథుండు। సత్యమైనట్టి ఈశ్వరూపుండు। బట్టబయలు బాలింపుచుండు। తనకుముగ్గురు సతులమరియుండు। జ్ఞానశక్తి కౌసల్యయైయుండు। ఇచ్ఛాశక్తి సుమిత్రగానుండు। క్రియాశక్తి కైకయైయుండు। యీడిభార్యాత్రయంబమరియుండు। దశరథునికెట్టి మహినిండియుండు॥ గు॥ శ్రి॥ ౨॥ అట్టె॥ దశరథునకి సంకల్పంబుబుట్టె। యాగముచేయ మదినిదలపెట్టె। క్రతువుపూర్ణముగుట గనిపెట్టె। తపంబనెడి పరమాన్నంబుబట్టె। భార్యలకునివ్వమోదంబుబుట్టె। వారికోర్కె సఫలంబయ్యెనట్టె। ఆత్మయను రామచంద్రుండుబుట్టె। వైరాగ్యమను లక్ష్మణుడు బుట్టె। లక్ష్యమనెడు భరతుండు తాబుట్టె। చిత్తమనెడు శత్రుఘ్నుండు బుట్టె॥ గురు॥ శ్రిత॥ ౩॥ జనియె॥ దశరథుడు పుత్రులను గనుంగొనియె। కౌసల్యరాముని నెత్తుకొనియె। వారిబుద్ధి రూపములు గనుగొనియె। దశరథుడు భార్యలతో నిట్టులనియె। నేమనందు శుభభాగ్యమనుకొనియె। శ్రవణమను వసిష్ఠుని గలుసుకొనియె। వీరలకువిద్య దెలుపవలెననియె। యామునిశ్రేష్ఠుడది మంచిదనియె। సకల ధర్మబోధలు నిచ్చుటయ్యె। అన్నియును క్రమముగ దెలుసుకొనియె॥ గురు॥ శ్రిత॥ ౪॥ మొ-చి॥ రామచంద్రుండుతా సాహసించి। శ్రవణమను వసిష్టునిబురస్కరించి। వైరాగ్యమను సౌమిత్రిగాంచి। అవ్యక్తమను బాల్యమువహించి। విషయజ్ఞానమును తామరచి। అజ్ఞానమునకు జీవనటువెనచి। అట్టిజీవుడేతానని భ్రమించి। జెహంవ్రియప్రపంచంబుగాంచి। అందుమిగుల యనురాగంబునుంచి। ఆనందమునుబొంద యత్నించి॥ గురు॥ శ్రిత॥ ౫॥ కో॥ మనసమను గాధి నందనుడుకో।

రామచంద్రునుం గొంపోవరోరి । అయోధ్యనగరము జేరెనోరి । దశరధుడు గాంచి
మన్నించెనోరి । అమ్మునివరుండిట్లనియెనోరి । రామచంద్రునిమ్మంగోరెనోరి । దశరధు
డు రామలక్ష్మణులనోరి । మౌనితో విశ్వమని బల్కెనోరి । రామలక్ష్మణులు హై
నమైరోరి । మౌనితోగూడి జనుచుండిరోరి॥ గురు॥ శ్రీత॥ ౬॥ అట్టె॥ రామచెంద్రు
కు మదివేట్కబుట్టె । మౌనితోగూడిజనుచుండెనట్టె । పాపమనెడి నగములుదాటి
నట్టె । జ్ఞానమనువిల్లు తాఎక్కుబెట్టె । ఆవరణమనూ తాటకినిగొట్టె । విశ్వామిత్రు
నకు ప్రీతిబుట్టె । ఇచ్ఛావికారములువచ్చెనట్టె । వానిగొట్టుమని మౌనిజూపెట్టె ।
నంతరామలక్ష్మణులు గనిపెట్టె । సుబాహుమారీచులనుగొట్టె॥ గురు॥ శ్రీత॥ ౭॥
జూచి॥ రామచంద్రుడప్పుడు కృపజేసి । దురాచారమను రాతినటుచూచి । అడ్డమొ
చ్చెనని కోపంబుజేసి । కాలితో దన్న నదియునెడబాసి । సదాచారమను యహల్యగు
టజూచి । ఇదిమౌనివతియనుచు మన్నించి । ఏకాంతమను మిధిలపురిజూచి । వేడ్క
తో పురమునను బ్రవేశించి । శాంతమను జనకమహారాజుజూచి । సీతాముఖ్యగను మ
ర్యాదజేసి॥ గురు॥ శ్రీత॥ ౮॥ అనియె॥ జనకుడా విశ్వామిత్రునుంగనయె । నాదుపిన్న
పంబొకటి వినుమనియె । అసూయయను ధనస్సున్నదనియె । దాని విరువసాధ్యంబు
గాదనియె । విరచినను ఫలమొకటున్నదనియె । యామునివరుండావల్కెనియె । రా
మలక్ష్మణులగాంచి ఇట్లనియె । అహాయమువు విల్విరువమనియె ; రామచంద్రుడావిల్లు
నైకొనియె । సారించగా తునకలైపోయె॥ గురు॥ శ్రీత॥ ౯॥ మ్రోసె॥ దేవదుందుభులు
గానంబుజేసె । మిధిలేశుండు గౌరవముజేసె । ఆనందమను జానకినిజూపె । రామ
చంద్రుడుగని సంతసించె । శ్రీవణమను వశిష్టుకు తెలియజేసె । వారితలిదండ్రులకు
జాబువ్రాసె । వారువేగిరంబునను వచ్చెను । ఆనందమను జానకినిజూచె । శుభలగ్న
ముకొకటి నిర్ణయించె । జనకజను రామునకు పెండ్లిజేసె॥ గురు॥ శ్రీత॥ ౧౦॥ అం
దె॥ రామచంద్రుడప్పుడు ప్రీతినొందె । ఆనందమను జానకినిపొందె । జనకమహాఋ
షీశ్వరుని శలవందె । వారుపైనముగుటకు ప్రయత్నమొందె । ఏకాంతమను మిధి
లపురమందె । విడచివెడలగా నామార్గమందె । మదమను పరశురాముడు కోపమొం
దె । నిలువుమని రామచంద్రునకుమందె । నిలచియెదిరించ దిశలుభయముంచె । నన్ను
గెలువమని విల్లప్పుడందె॥ గురు॥ శ్రీత॥ ౧౧॥ అట్టె॥ రామచెంద్రునకు కోపంబుబు
ట్టె । యుద్ధమునుజేయ మదినిదలచెట్టె । జ్ఞానమను విల్లుతాఎక్కుబెట్టె । వాసనార్వ
ములనను బుద్ధిబుట్టె । రామచంద్రుండువిల్లుజేబట్టె । వానిలాభ్యులన్నియును రాబట్టె

పరశురాము నచ్చట గాసిపెట్టి । మునులకెల్ల సంతోషంబుబుట్టి । తానిసణది రా
ఘుడు వెడలెనట్టి । మోక్షమను యయోధ్యకు జనియెనట్టి॥ గురు॥ శ్రీర॥ ౧౨॥ అనె
ను॥ రామచంద్రుండు తన్నుతాగనెను । జీవుండనేగాను అనకొనెను । జీవాత్మరహి
తము జేసుకొనను । వారితల్లిదండ్రుల గనుంగొనెను । పట్టాభిషేకము జేయుమనె
ను । అంతటను వారుసమ్మతించెనను । క్రియాశక్తియను కైకపనెను । దానిచపలత్వము
ను వికల్పమును । మోక్షమును యయోధ్యానగరమునను । బ్రహ్మమును దశరథునివిడచిజ
నెను॥ గురు॥ శ్రీర॥ ౧౩॥ మేలు॥ రాముడు వాల్మీకాయనస్త్రాలు । అన దముడు
లక్ష్మణులు । విభునివెంటనడచెను జ్ఞానురాలు । వైరాగ్యమను లక్ష్మణునిమేలు । చేయ
మనివెడలె రామభూపాలు । చలచిత్తమను సరయునదిదాటుమేలు । ఏక బుద్ధియను గు
హుని బ్రతిమాలు । నదియుదాటించినను గాంచెమేలు । తపస్సను చిత్రకూటమునఁ బ్రా
లు । అందునివసించిరనెను చిత్రాంగి॥ గురు॥ శ్రీర॥ ౧౪॥ చేరి॥ మనస్సనెడి కాకా
సురుడు రారి । ఆనందమను జానకిని రారి । మోసపుచ్చుటకు మదినిదాగోరి । బాధిం
పజానకి నిద్దురారి । రామచంద్రుండు నదిగాంచెనారి । దీనిద్వంచవలెనని దలచెనా
రి । సత్యమను బ్రహ్మాస్త్రంబు రారి । కాకాసురునిపై విడచెనారి । మూడులోకముల
ను తిరిగెనారి । తిరిగి రామునకు శరణంబనియె బల్కెనారి । దానినేత్రము ఖం
డించెనారి॥ గురు॥ శ్రీర॥ ౧౫॥ చేసి॥ రామచంద్రుండు వేద్యులోగూడి । వీరత్వము
ను నగస్త్యసంగూడి । ధైర్యమను నస్త్రమిమ్మనుచువేడి । తనకరుణచే నదియునమ్మూ
డి । యుండగా రాముడతనివిడనాడి । శుచియను పంచశాలలో చిత్తాగూడి । యుం
డగా కామమనుశూర్పణఖ మాయలాడి । నన్నుగూడుమని రామునటువేడి । వేడగా
రామలక్ష్మణునిగూడి । దానిముక్కుచెవులను తెగగానే॥ గురు॥ శ్రీర॥ ౧౬॥ విని
ము॥ ఆగామియను ఖరుడువచ్చెనను । సంచితమయను దూషణుడు గలుసుకొనెను ।
ప్రారబ్ధమను త్రిశిరుడెట్లనెను । మన్మాగెల్వ సీతరవముగాదనెను । రామునవుడు యు
ద్ధమును రమ్మనెను । రామచంద్రుండు బాణసనముగొనెను । దీక్షయనుబాణెల్ల ఎక్కుపె
ట్టినను । అష్టదిక్కులును వణకసాగినను । ఘోరయుద్ధమును జేసిరప్పుడును । ఖర
దూషణాదుల గొట్టెనెను॥ గురు॥ శ్రీర॥ ౧౭॥ జాబె॥ రాజసమయను రావణుడుక
క్షజేసె । ఇచ్ఛయనుమారీచునకు ప్రోత్సాహముజెసె । మారీచుండు రాఘవునిజూచె ।
పీసి మోసపుచ్చెదిపేషమేసె । ఆనందమును జానకినిచూపె । జనకసుతదీనిగొట్టుమనలేచె ॥
రామచంద్రుండు సీతనెడబాసె । రాజసముయనెడి రావణుడు లేచె । ఆనందమును జా

నకినిజూచె దానిఁగొనిపోయిరావణుఁడుదాఁచె॥ గురు॥ శ్రిత॥ ౧౮॥ ఆయె॥ రాముఁడా లేడివెనువెంటబోయె । దానిఁగొట్టుటకుకష్టతరమాయె । రామచంద్రుండుకోపాగ్నుఁడాయె। సూక్ష్మమునుధనస్సుచేఁగొట్టుటాయె । తిరిగిరామచంద్రుడువచ్చుటాయె । జనకసుతతనకుగానరాదాయె । రామచంద్రునకుకడుదుఃఖమాయె । లక్ష్మణునిఁగూడివెదుకమునసాయె । నిక్షేపమునుకానలకుబోయె। సీతనెచ్చటైననుగానరాయె॥ గురు॥ శ్రిత॥ ౧౯॥ ఝంపె॥ వివేకముతుపకీనటుగాంచి । విమలత్వమునుసద్గతినిజేర్చి । చింతయనుకబంధునితామగాంచి । దీనియందవరాదనిసంహరించి । సంతోషమనుశబరినటుగాంచి । దాంతేఫలముతాసంగ్రహించి । నిదిధ్యాసయనుపవనజునిగాంచి । సత్యనితోమికులస్నేహంబుజేసి । నిర్భయమనుసుగ్రీవుతోచెలిమిజేసి । భయమనువాలినపుడుపొడగాంచి । వానినొక్కకోలనుసంహరించి॥ గురు॥ శ్రిత॥ ౨౦॥ అట॥ రామచంద్రునకు సంతోషంబుబుట్టె । నిర్భయమను సుగ్రీవునపుడు గనిపెట్టె । అతనివిరువకను రాముచేబట్టె । సీతవృత్తాంతమంత దలపెట్టె । వాయుజని వెళ్ళమని దెల్పినట్టె । వెళ్ళివత్తునని పైతంబుగట్టె । రామచంద్రునకు మదివేడ్కఁబుట్టె । ఆంజనేయుడప్పుడు ధుమికెనట్టె । మోహమనుసాగరమడ్డుబెట్టె । సులువుతోవార్ధిదాఁటెనట్టె॥ గురు॥ శ్రిత॥ ౨౧॥ జూచె॥ ఆంజనేయుండుసాహసముజేసె । వార్ధిలంఘించితాకూకవేసె । లోభమనులంకిణివానిజూచె । వానిపైదానికండ్లెర్రజేసె । రాకురాకుమనివాయుజునిదాసె । హనుమంతుడచ్చటదాన్నిద్రుంచె । దుఃఖమనులంకలోబ్రవేశించె । దుర్భావనలనుయనురక్కసులగూల్చె । అంతంతయనువెతకిమోచించె । ఆనందమనుజానకినిగాంచె॥ గురు॥ శ్రిత॥ ౨౨॥ ఆయె॥ హనుమంతునకునంతోషమాయె । జానకినిగాంచి తామఇట్లనియె । రామవార్త సీతకుదెల్పుటాయె । వెళ్ళివత్తుననిశలవుగైకొనియె । సంకల్పమనుఅశోకవనమునకుజనియె । వనమంతయుతాఁజెరిచిపోయె। అజ్ఞానమనుజంబుమాలినిజూచుటాయె । దానినచ్చటనుతెగటార్చుటాయె । సంశయమనుఅక్షయుండెదురుగానియె । వానిక్షణములోవధ్యంచుటాయె॥ గురు॥ శ్రిత॥ ౨౩॥ ఉండు॥ విపరీతమనుఇంద్రజిత్తుండు । హనుమంతుపైదండెత్తుచుండు । వానిరాకగాంచెనువాయుజుండు । మిగుల దుముచునువిదలించుచుండు । భీమమనుపాశమువిడచెననుచుండు । దానిచేకట్టుబడెపవనజుండు । తెలివిచేద్రుంచితానుజనుచుండు । రాజనమనుదశకంఠునదలించుచుండు । మానమనుఅగ్నిగావించుచుండు ।

ఃఖములలంకతాగాల్చె మెండు॥ గు॥ త్రిశ॥ ౨౮॥ ఓరి॥ విధిధ్యానమనుహనుమంతు
డౌ । దుఃఖములకన్నకనుంచెనోరి। మోహమను సాగరము దాటెనోరి । అద్భుతమ
మచెంద్రునటు జేసె । సీతవృత్తాంతము జెప్పెనోరి । రాజసమును రావణుని ద్వంచ
కెరి । వైరాగ్యము లక్ష్మణుని జేసె । మోహమను సాగరము గాంచెనోరి । సత్వలక్ష
ణముగట్టెపెనోరి॥ గు॥ త్రిశ॥ ౨౯॥ జనెను॥ రామచంద్రుదప్పుడు వేగమునను । వై
రాగ్యములక్ష్మణుని గూడుకొనెను । నిశ్చయమను సుగ్రీవుని హితమును । సద్గుణము
ల వానరులతోను । కూడినదున గామధ్యమార్గమున । సత్వమను విభీషణుని గనను
పెను । రామచంద్రు నకు వందనంబిడెను । నతని చేబట్టి ఆదరించెను । లంక మర్మము
లదెల్పుమండెనెను । దుఃఖములలంకలో వేసెను॥ గురు॥ త్రిశ॥ ౨౭॥ జూచె॥
సంగీతము ఇంద్రజిత్తుండు లేచె । రామలక్ష్మణుల రాకకాజూచె । సందేహము
ను నాగపాశమును నవరించె । రామలక్ష్మణులపైని వేసె । వారి సందుకు కాగట్టివేసె।
రామచెంద్రుండు భేరి వేలెచె । సద్విచారము గ్రద్దనటు జూచె । దానిచే పాశములను తె
గవేసె । రామచెంద్రుండు మదికతు జేసె। కామసంబను కుంభకర్ణుని సంహరించె॥ గు
రు॥ త్రిశ॥ ౨౮॥ అట్టె॥ రాజసముయను రావణుడు కెరచినట్టె। భ్రమయనెడి బాణము
ను చేబట్టె । యుద్ధసన్నిధుడై వచ్చినట్టె। లోకమంత గడగడ వణకెనట్టె । సత్వమను
విభీషణుని గనిపట్టె । అతని ద్వంచవలెనని బుద్ధిపుట్టె । భ్రమయనెడి శక్తిని ఎక్కు
పెట్టె । విభీషణునిపై విడదిపట్టె । లక్ష్మణునిచాటు తాజొచ్చినట్టె । శక్తి లక్ష్మణు
ని మూర్ఛిల్లగొట్టె॥ గు॥ త్రిశ॥ ౨౯॥ ఆయె॥ వైరాగ్యమను సౌమిత్రి మూర్ఛగతుదా
యె । అద్భుతమ రాముడతని గనుగొనినాయె । గోలుగోలుమని దుఃఖాగ్నులాయె । విధి
ధ్యానమను పవనజుని గనినాయె । నిష్ఠయనెడు సంజీవిదెమ్మనినాయె । కపీంద్రుడప్పుడు కలతు
గొనినాయె । నిష్ఠయను సంజీవిగిరిదరికి బోయె । కరము చే పర్వతము బట్టుకొనినాయె । వే
గ రామసన్నిధికి తాజనినాయె । లక్ష్మణుడు మూర్ఛతాదెల్చుకొనినాయె॥ గురు॥ త్రిశ॥
౨౯॥ తెంచె॥ వైరాగ్యము సౌమిత్రి కోపించె । విపరీతమను ఇంద్రజిత్తుని సంహరిం
చె । సంచితమాయను మూలబలము నటుత్రుంచె । సాధనంబనెడి బాణముతో గూ
ర్చె । అద్భుతము రాఘవుని ప్రోత్సాహపరచె । రామచెంద్రుడప్పుడు సాహసించె ।
జ్ఞానమను అస్త్రమును ప్రయోగించె। ఇంద్రియంబులను పదితలలుత్రుంచె॥ గు॥ త్రిశ॥
౩౦॥ దనెను॥ ఆనందమను రాజ్యమునకనెను । రామచెంద్రుండు పేరుకలరగను ।

జనకజనుగూడుకొని వెగజానెను । మోక్షమను యయోధ్యాపురమునకును । వేదగ్రా
లో పురములోపలికి జనెను । జీవభ్రాంతి విడచించుకొనుటకును । ఐక్యమనెడి పట్టా
ము గట్టుకొనెను । దశరథుండనెడి పరబ్రహ్మమునకు । విశదముగ తనకు తనువహిం
చెను । విశ్వమంతయును తానుతానయెను॥ గురు॥ త్రిశ॥ ౩౧॥ ఎంచి॥ మంతిన వేం
కటార్యులమగాంచి । యాగురుపాదములను సేవించి । రామాయణమును యాలకిం
చి । దీనితాత్పర్య మార్గమునూహించి అంతరార్థమును కథమరచియుంచి । ఇదియొపర
మపదమని నేదలంచి । ఇదియె గురుమంత్రమనుచు భావించి । యడ్లవంశమందున ను
ద్భవించి । సకలతత్వార్థములు న గ్రహించి । రామదాసుడీ మార్గమునగాంచి॥ గురు
చరణాశ్రిత భరణా॥ ౩౨॥

శ్రీమదాంజనేయదండకము నిత్యంబును త్రికాలములయందు పారాయణచేయు మానవులకు భూత ప్రేతపిశాచ బాలగ్రహ శాకిని ఢాకిని భేతాళాది గ్రహంబులుదొలగిపోయి సర్వశ్రేయస్సాధకంబును, మోక్షప్రదంబును సర్వత్ర జయప్రదంబునగలుగును.

శ్రీ ఆంజనేయ దండకం

౧౨౮ శ్రీమన్మహావంద వజ్రాంజనేయ సుమేరూపకాయ మహాబాలబాహ్వగ

సంజాత వాతూల సత్పూతవైరి ప్రకాండస్ఫుర ద్బాహుదండ భవత్పంచ వక్త్రంబులు
న్నీదె హేమప్రభాజాల పింగాక్షియుగ్మంబులున్నీదె కాలాంతక కోదండదండా భ
వద్బాహుప్రకాండంబులున్నీదె శేషాహి దీర్ఘోరువాలాంతయున్నీవిశాలోరు వక్షస్థలం
బు న్భవద్వజ్ర సంకాశదేహంబు నిర్దుర్భరగ్రావనిర్భేద దక్షాశనిస్వాన గంభీరధీగాట్ట
హాసంబు చిత్తంబులందోచె సేనిశ్చహాఘోర రక్షస్సమూహంబులున్ శాకినీఢాకినీ
నీ భూతంబులున్ ప్రేతభేతాళ మారీగణాగ్రిమ బాలగ్రహంబుల్ బయల్ద్రొక్కి
పీడల్ మహాబ్రహ్మరక్షఃకదంబంబులున్ కామినీమోహినీ కిన్నరీవారముల్ మార్గ
ముల్దప్పగా జేయునామంట దెయ్యంబులున్ యంత్రము ల్మంత్రముల్ మారుతారుల్
క్షణంబైన నేమాత్రమున్బాధలం బెట్టగా నోపునే యాంజనేయా మహాదేవ వీరోత్త
మా లక్ష్మణప్రాణ సంరక్షణ ప్రొల్లసత్కీర్తి ముక్తాస్రగుత్తుంగ నాకాంత శ్రీరామ
నామా జయశ్రీనిధాన మహేంద్రాది బృందారకానీకమున్బట్టి నాకంబుబల్మారు దా
గొల్లలన్బట్టుచున్ దేవతాధామలన్బట్టుచు న్మౌనులన్బట్టుచున్ యజ్ఞముల్మాయగా జే
యుచున్ సన్మునిశ్రేణులన్బట్టి హింసించుచున్ లోకవిద్రావణుండైన యారావణున్
రాక్షసాధీశ్వరున్ గొల్వగా నేక దిక్పాలకుల్ బ్రహ్మలోగూడగా నేగి నారాయణా
దాసమైనట్టివారాశిపాంతన్ మొరల్బెట్టి భక్తాఘురక్షాపటిష్ఠుండు శ్రీనాయకుండా ది
దేవుండు ప్రత్యక్షమై రాక్షసద్రోహ రక్షాసద్రోహ రక్షావిలాసార్థమై భానువంశంబు
నం రామరాముండనై పుట్టెదన్ మీయంశలన్బుట్టి భల్లూకశాఖామృగానీక
ముల్ సత్యసంపన్నముల్భూమిపై బుట్టగాజేయుడం చానతీయంగ సంతోషమున్బొం
ది వారట్లగావింపగా కోసలాధీశుడైనట్టియయ్యాదిరిన్ బుత్రుడై పుట్టి సౌమిత్రిజన్మంబు
ధన్యంబుగాగాచి జానకిన్బెండ్లియై బాహువీర్యంబున భార్గవుండైన రామునిన్వాడం
కాదగాజేసి యుర్వీరగా సత్యసంధాను సంధామునీశున్ గదుష్కావ్యులుండైన తాతా
జ్ఞ చేదమ్ముడుం జెల్లియున్ జోడరామానిమై కానకేతెంచు శ్రీరామభార్యన్ దలో
కించి రాకాసి తోబుట్టు చెప్పంగ మారీచ పిచాక మాయాబలాక్రాంతభర్తున్ జగ
న్మాతసీతంముని భక్ష్యవంచించియారావణుండెత్తి కొంపోగిరన్ సీతకై కానవంబుల్గిరు
ల్వాగులున్ వాళులున్ రోయుచున్ దమ్ముడున్ దాశరాముండు రాగా నిజభ్రా
తృబాహాబలన్యక్కరిక్కామయాసాతుండు సుగ్రీవుడారాముని గూర్చి స్నేహస్థనై
నిన్ను వేగంబ బంపన్ పటుబ్రహ్మచర్యాకృతిన్ బోయి యారాము సుగ్రీవులన్ గూర్చి

యుష్టంబులఁ గూర్చవే ఓం వీరహనుమంత నీవు సీతామహాదేవి సేవింపగాబోవు (త్రో
వఁ మహాల్లోల కల్లోలమౌ వారిరాశిఁ ఘనధ్యానసంక్షీర [illegible] యోజనా
నేక [illegible] రూపివై [illegible] దేహంబు [illegible] దేవాసురాసీకము

[illegible]

న్మహాభీమ దంష్ట్రాకరాళ అంజనీగర్భ పాథోధిచంద్ర హూం వం భూతరిక్షాత్మజా భూతభేతాళకా నుచ్చాటయోచ్చాట జయజయజయ సుగ్రీవమంత్రీ అంగదాది ప్రసిద్ధోరుశాఖా మృగాటోపమూలా ఐం యం నమఃనమఃస్థూల మేరున్నతాంగ సర్వదేవాత్మకంబైన నీయంగముం జిత్తమందెల్లడన్ నిల్పిపూజించువారల్ సమస్తారిబాధానివృత్తిన్ సుఖంబుందుటన్ బంచె శ్రీఆంజనేయా నీముఖంబందు వహ్నిత్రయంబుల్ బలాకన్నులన ద్వాదశాదిత్యులన్ వీనులన్ దిక్కులన్ చిత్తమందిందుబ్రహ్మల్ భళివక్షదేశంబునన్ రుద్రులన్ బాహులం దష్టదిక్పాలకుల్ గర్భమందెల్ల నేడుసముద్రంబుల్ పూర్వులం బర్వతంబుల్ మహాజానుజంఘల్ ధ్రువుంబుల్ వదాదేవతల్ దేవసర్వాంగముల్గా విజృంభించియున్నారు నీకైనమాహాత్మ్యమున్ జూపగానోపు నాగేంద్రుడో నాయుపుత్ర దయాంభోనిధీ నీకుభక్తుం డనైయున్న నన్నెల్లడం గాంచి రక్షింపవే క్షితినాకింతగ్రొన్నం జోరంరాకయుండంగ బాలింపవే భద్రమూర్తీ జలంబందు మిట్టన్ వనంబుందునన్ గిరిప్రాతసంచార మందార్తి పాగ్రంకయుండంగ నస్రాగ మాపంత గ్రహనన్మదీయాంగ మందంటకుండంగ రక్షింపుమా క్షీలం సర్వస్త్రీగణాగణక్రూరహింసాదులన్ రుకుర్వుటంబెల్ల చోనీనామమంత్రంబు చిత్తంబునన్బూని యున్నాడ విద్యావిశుద్ధిన్ మనస్సిద్ధి నాకిచ్చుచున్ బ్రోవవే నవ్యతిస్ఫార పాదోధి దాటింపవే నావనైయుండవే దార్ఢ్యమంత్రార్థవృత్తుల్ గనంజేయవే మాయవేమారు నామానసంబంతటిం బోకాదు గావింపకుండంగ దన్నిశ్చయార్థంబు గాన్పింపమించవే శ్రీరామమంత్రానువృత్తిం జగన్మంగళాపానమూర్తీ చిదోంకారరూపా ప్రవర్తీ నమో రామదూత నమస్తే నమస్తే నమస్తేనమః.

గీ. కాయమంతయును । యుయ్యాల మంచముజేసి । మాయయనెడి కొడుగ్గేహము నను । నయమాత్మయను బాలునికి జోలపాడెద । ధరనుయద్దరామ దాసపోష॥

—* కళ్యాణరాగము- జంపెతాళము *—

జోలపాట.

౧౧౧॥ జోజోపరమాత్మ । జోజోతత్వమసి । జోజోపరబ్రహ్మ । జోజోగదే । పంచభూతిశయనది । మంచంబుపైని శయనించకేలాయు । కొంచెయుంగదే అంచితముగను ఈప్రపంచంబుమరచి। నీవక్షరంబును నొందిన స్థిరముగ॥ జోజో॥ ౧॥ తొట్టికిమాలైయదు । తత్వములు బుడిపైచి । కట్టగాఅల్లిన చట్రంబైన । అట్టెపవళించి అహంబ్రహ్మాస్మియనుచును । బట్టబైలైయుండు రట్టుకాయకనమ్మ॥ జోజో॥ ౨॥ కరచరణములు నాల్గుకొక్కు నమర్చినతొట్లో । పరమహంస స్వరూపమును దాల్చి । నిర్వికల్పంబయును । నిద్రగల్పించుకొని భద్రముగ ప్రజ్ఞానబ్రహ్మముగుచు॥ జోజో॥ ౩॥ మనోబుద్ధిచిత్త అహంకారములునాల్గు పెనకముందరను గుండీలుగూర్చి ఒనరైనతొట్టిలో । చిన్మయుడనిన్నుంచి । అనుదినము నూచెదను । తన్మయంబునబొంది॥ జోజో॥

౪॥ ఈడపింగళలయందు । జోడుతాళ్ళనుబట్టి । రూఢిగబయలనెడు । దూలములకు ; నేదుముడివైచి నేకీడుకతో సోహమని । పాడెదనుపరబ్రహ్మ । పవళించవే॥ జోజో॥ ౫॥ ఎరుపు తెలుపు నలుపు । బరగియుండిన దుప్పటలు పరుప్రపరచితిని । గురుతరము గ నిరుపమానస నిరంజనబ్రహ్మమూర్తివై । నరుడె చిపరుపుపై శయనించవే॥ జోజో॥ ౬॥ మోదమలరగను । ముగ్గురు దాదులమెదెంచి । వేదవేద్యుడ నిద్రబోదువనుచు। నాదబిందూకళలు భేదించిపాడిరి । సదానందమూర్తివని । మోదమునను॥ జోజో॥ ౭॥ ఇంక మంతిన వేంకటాచార్య కృపజూచి । శంక లేకనునిద్ర । జెందుండవే । పొంకమలరగయడ్ల । రామ దాసాఖ్యుని । జంకు వెడలించి । పీఅంకమున జేర్చుకుని॥ జోజో॥

గీ॥ పట్టుమలములపైని । వేడ్కతో నిలిపిల్లు । కపటనాటకసూత్ర ఘనునిజూచి। మంగళంబులనిచ్చు । మనుజులరక్షించు । ధరనుయడ్లరామ దాసపోష॥

౧౧౭॥ మంగళహారతి॥ హారతిదుగో మంగళ । హారతిదుగో । దేవాదిదేవున । కారతిదుగో । మంగళహారతిదుగో॥ హారతిదుగా ధారచక్రము । మీదనాల్గు దళంబులందున । మేలుగా చతురాక్షరంబుల । బాలగణపతి కారువందలు॥ హార॥ ౧॥ ఇష్టముగ స్వాధిష్టచక్రము । నందునారు దళంబులం । జెంపొందనేడు షడక్షరం । బందున్న । బ్రహ్మకు నారువేలు॥ హార॥ ౨॥ దండిగామణిపూరకంబున । దశదళంబులు తేజరిల్లగ । విశదముగ పదియక్షరంబుల । విష్ణుమూర్తికి । ఆరువేలు॥ హార॥ ౩॥ ఘనతర ముగ అనాహతంబున । దనరుచును పన్నెండుదళములు । నిండుగా ద్వాదశాక్షరంబుల । నుండురుద్రున కారువేలు॥ హార॥ ౪॥ శుద్ధముగ విశుద్ధచక్రము । నందు షోడశ । దళములందున । పద్ధతిగపదియారుఅక్షర । ప్రాణజీవునకొక్కవెయ్యి॥ హార॥ ౫॥ చూడగను యాజ్ఞేయమందున । వేడుకలరగ రెండుదళములు । పండువెన్నెల ద్వితీయాక్షరి । పరిపూర్ణఆత్మకు ఒక్కవెయ్యి॥ హార॥ ౬॥ ఈఆరు ఆలయముల కు । పైనసహస్రార ఆలయమందు । నెలకొన ఓంకారమగు। మంతిన వేంకటయార్యుల కు । ఒకవెయ్యిమంగళ॥ హార॥ ౭॥ వాసిగా శ్రీయడ్లరామా । దాసుహృదయ నివాసులగు। జగదీశునకు యిరువైనొక । వెయ్యారువందల । శ్వాసలైక్యానుభవజ్ఞానమ్ము మంగళ॥ హారతిదుగో॥

గీ॥ రామదాసుడుయిందు । రచియించుధర్మముల్ । భూమిలోజనులు సంపూర్ణముగను । విని చదివి వ్రాసిన । హింసలుదొలగించు । ధరనుయడ్లరామ దాసపోష॥

గద్య॥ ఇది శ్రీత్రిమూర్త్యాత్మక ప్రసాదలబ్ధ శ్రీమంతిన వేంకటాచార్యవర్యచర
ణారవింద మరందబిందు సందోహపాన పరవశ శ్రీనాగులగోత్రవంశపయః
పారావార స జనిత రాకాసుధాకర అచ్చయాన్వయమహాలక్ష్మీగర్భ
జనిత సకలసజ్జనవిధేయ శ్రీయడ్లరామదాసాన్వయప్రణీతంబైన
సుజ్ఞానచంద్రికయను హరినామకీర్తనలు తత్వములు
పద్యములు సర్వంబును సంపూర్ణము.

భాగవతోత్తములకొక విజ్ఞాపనము.

(౧) శ్రీయస్నేహితులారా! సర్వాంతర్యామియైన పరబ్రహ్మమిదియని గుర్తెరుంగుటకొక దృష్టాంతంబు జెప్పెద, ఒక మొలకను దెచ్చి దానిని నాటిన దాని చుట్టు ఉపయోగములేని కసవు మొలచి దానిని వృద్ధిపొందకుండునట్లు చేయును. తర్వాత నా కసవును తీసివేసిన యెడల నా వృక్షము వృద్ధియై పుష్పఫలప్రదాయియై యుండును. అటులనే మానవులకు తాపత్రయాదికంబులావరించియుండి తమ్ము దా దెలిసికొననేరనీయవు కాబట్టి మీ వృద్ధికోరెడు గురువు వద్దజేరి కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్య, సత్వ రజస్తమో గుణాది దుర్విషయంబులనెడు కసవు దూరపెరికినటులైన పరబ్రహ్మము మీయందే ప్రజ్వలించిన సంగతి గోచరంబగును.

(౨) పరబ్రహ్మము, సమస్తవ్యాపి, సర్వము తెలిసినవాడు, సర్వశక్తుడు, స్వయంభువు, పరిపూర్ణుడు, నీతిమంతుడు, సత్యసంధుడు, సచ్చిదానందమూర్తి, సృష్టిస్థితిలయ కారణభూతుడు, ఆదిమధ్యాంత రహితుడు, పిపీలికాది బ్రహ్మపర్యంతము తాను లేనిచోటులేదని యెంచి తమకిష్టమైన మంత్రమును ఆసక్తముగా తెలిసికొని నిత్యం త్రికాలములయందు పారాయణచేయుచు సత్యసంధాయుతులై సర్వభూత దయాళుత్వమును వర్తించు మహనీయులు తామే పరబ్రహ్మమని తెలిసినవారు.

శ్రీగురుదేవతార్పణమస్తు.

కాకినాడ:—శ్రీసుజనరంజని ముద్రాక్షరశాల, 1898

ఈగ్రంథమును ముద్రింపించుటకు ముఖ్యమైన శ్రీరేపించి మాకు సహాయమొనర్చి
పరమ భాగవతోత్తముల నామములు యిందుదాహరించుచున్నారము.

౧ మైలవరపు వెంకయ్యా టీచర్
౨ గురుజు సుబ్బరాజు
౩ సూరాబత్తుల వెంకట్రాయులు
౪ మేకులమున్న వెంకట్రాయుడు
౫ బత్రే అప్పలస్వామి
౬ దామోధర లక్ష్మయ్యా
౭ శేఖా వీరాస్వామి
౮ పుడత్తు వెంకటరత్నం
౯ చోక్కపల్లి బ్రహ్మయ్యా
౧౦ నక్కా గుర్రయ్యా
౧౧ చిత్తజల్లు నరసింహం
౧౨ ఇంజరపు అప్పన్న
౧౩ పాండే సూర్యభాను
౧౪ అరసవిల్లి అబ్బాయి
౧౫ పెంటపాటి అయ్యప్ప
౧౬ కాకరాయల వీరన్న
౧౭ వాడకట్టు అన్నపరాజు
౧౮ దేవరాజు నరసింహాలు
౧౯ నామాల సన్యాసిరావు
౨౦ బొర్రా లింగయ్యా
౨౧ బెండికి వెంకన్న
౨౨ మీసాల సన్యాసి
౨౩ బచ్చు సీతారామయ్యా
౨౪ పూరాడ మాతయ్యా
౨౫ గొత్తూరి రంగయ్యా
౨౬ మల్లిబోలు సుబ్బయ్యా
౨౭ చిముకుర్తి తాతయ్యా
౨౮ గోపాలపురము భద్రయ్యా
౨౯ నాగులకొండ నరసింహం

౩౧ తుంపాల కన్నయ్యా
౩౨ నారపరెడ్డి సీతారామస్వామి
౩౩ అండాల రంగయ్యా
౩౪ సుంకర పాపయ్యా
౩౫ బోశెట్టి వెంకటస్వామి
౩౬ వాడపల్లి వయిడయ్యా
౩౭ డోలి వెంకన్న
౩౮ పిళ్ళ బాలయ్య
౩౯ కోరాడ రామయ్య
౪౦ పాట్నూరి అప్పన్న
౪౧ సిడగం అప్పలస్వామి
౪౨ కంది రామస్వామి
౪౩ బొక్కా వద్దయ్యా
౪౪ మైలపల్లి రామస్వామి
౪౫ మైలపల్లి క్రిష్టమ్మ
౪౬ రాకోతు పెద అప్పలస్వామి
౪౭ దానర కోటయ్యా
౪౮ వనమాడి తాతయ్యా
౪౯ బాడ రామస్వామి
౫౦ పిరాది పోతన్న
౫౧ మొరుపల్లి సత్తియ్యా
౫౨ గరికిన రాజయ్యా
౫౩ మళ్లా తాతయ్యా
౫౪ తుత్రి సివరామసింగు
౫౫ ఖాదర్ ఖాం
౫౬ విత్తనాల వీరాస్వామి
౫౭ గంగుల చక్రియ్యా
౫౮ పోతుల సన్యాసి
౫౯ సబినివీసు లక్ష్మీనరసమ్మ
౬౧ [illegible]

౬౧ వీరా వెంకమ్మ
౬౨ వేశా వల్లమ్మ
౬౩ పెంటపాటి చిన్నమ్మ
౬౪ నరుకుల శేషమ్మ
౬౫ సన్నిధి వెంకమ్మ
౬౬ గారపాటి నరసమ్మ
౬౭ గుత్తుల సత్తెమ్మ
౬౮ కొండ్రేగుల సీతమ్మ
౬౯ చిత్త్రాల రామలక్ష్మమ్మ
౭౦ కురుపూడి లక్ష్మమ్మ
౭౧ చిత్త్రాల లక్ష్మమ్మ
౭౨ కురుపూడి వెంకమ్మ
౭౩ కురుపూడి పోలమ్మ
౭౪ సీలం జానకమ్మ
౭౫ రావిపాటి వెంకటస్వామి
౭౬ అల్లంపల్లి సీతయ్య
౭౭ కురుపూడి వెంకటస్వామి
౭౮ కురుపూడి నారాయణస్వామి
౭౯ కురుపూడి గంగిశెట్టి
౮౦ కురుపూడి సూరన్న
౮౧ మట్టపర్తి పల్లయ్య
౮౨ సీలం నారాయణస్వామి
౮౩ యిర్ర కన్నయ్య
౮౪ సబ్బితి భైరవస్వామి
౮౫ బుదుతు సేరెళ్ళ
౮౬ జక్కుల రెడ్డి
౮౭ రెడ్డం స్వామి
౮౮ కోరాడ నరసిములు
౮౯ బోర రాజయ్య
౯౦ నాయుడు గురన్న
౯౧ గున్నాబత్తుల భీమలింగం
౯౨ అయినాడ స్వామి
౯౩ పెనుపోతుల జోగిరాజు
౯౪ దుంపాలూరి యెరకయ్య
౯౫ పిల్లి సత్తెయ్య
౯౬ పొట్టపల్లి రాతయ్య

ప్రకటన.

☞ ఈపుస్తకము వలయువారలు కాకినాడలో శ్రీసుజనరంజనీ ముద్రాక్షరశాలాధికారులకు గాని, కాకినాడ శాఖానగరమగు రామకృష్ణారావుపేటలో నున్న యెడ్ల రామదాసుగారికి గాని వ్రాసి తెప్పించుకొనవచ్చును.

దీని వెల రు ౦ ౫ ౦ లు పోష్టేజి కొనువారే భరింపవలయును.

క్రీస్తుశకాబ్దము 1898 నవంబరు నెల.

10652